# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి సారస్వత మాస పత్రిక

# Telugu Jyothi

*A Literary Magazine*
*from The Telugu Fine Arts Society, Inc.*


DASARA SUBHAKANKSHALU



పాఠకులకు దసరా శుభాకాంక్షలు

Bulk Rate
US Postage
Paid
Permit # 55
Somerset, NJ

Address Correction Requested

OCTOBER 1996

# ABSON IMPORTS, INC.

1628 Oak Tree Road, Suite #4
Edison, NJ 08820 (opp. Burger King)
**Tel: (908) 205-1515; Fax: (908) 205-1516**

email: absil@aol.com

**Open on October 5 & 6th, 1996, 11 AM - 7 PM**
On other days by appointment only

నాణ్యత కలిగి అపురూప నైపుణ్యతతో తీర్చిదిద్దిన
మా షోరూమును సందర్శించండి
మీ సలహాలు మాకు అత్యంత ప్రీతికరం

We carry Freshwater Pearls, Coral, Goldstone, Jade & Semi-Precious Beads, Readymade Semi-Precious Stone Necklaces ... and much, much more! You are invited to come and visit our new showroom and

## TAKE ADVANTAGE OF OUR GOOD QUALITY & PRICES

*On Other Days By Appointment Only*



**From The President ...**

Dear Members/Guests:

Good news! TFAS is on the World Wide Web! You can access TFAS home page with the URL address http://shell.idt.net/~jonnada1. We plan to keep this home page current every month with the latest information. In this month's home page, you will see information about Kuchipudi Dance competitions, and on Telugu Jyothi Special issue.

As for Deepavali program, it will be held on November 23, 1996 at New Brunsweick High School, New Jersey. Please note the date change and mark your calendars for November 23. We will be conducting Kuchipudi Dance Competitions during this program. Please spread the word and encourage our youngsters to participate.

Some exciting news about one of our youngsters in New Jersey ! This youngster is Master Ganesh Ramanarayanan. He participated in our first TRIMURTI DAY celebrations, when he was four years old. He continued to participate every year in our TRIMURTI DAY celebrations. On September 28, 1996, Ganesh gave a thrilling performance on Mridangam at his Arangatrem . He is the first student to graduate as a Mridangam artist in U.S.A. On that day, Sri Pollepalli Sankara Rao garu gave to Master Ganesh the HELP Award in recognition of his community services. Needless to say, Master Ganesh is an excellent role model to his generation and TFAS feels proud that it has played a role in his musical development.

Friends! News from India. This year's Raja Lakshmi Award recipient for 1996 is none other than Dr. Abid Hussain, the eminent administrator/diplomat. We remember him more recently as Indian Ambassador to U.S.A. We are inviting him to come here next year. This year's other awardees of Sri Raja Lakshmi Foundation are Dr. Malati Chendur (Sri Raja Lakshmi Literary Award), Sri Dendukoori Agnihotra Somayaji (Lakshmi Raja Vaidika Purasharam) and Sri Pappu Hanumantha Rao ((Raja Lakshmi "Recognize the Teacher Award"). Press releases of these award announcements can be seen elsewhere in this issue.

Preparations for special issue of Telugu Jyothi with the theme "HOW TO SURVIVE IN THE YEAR 2001 ?" are progressing well. Information about this project can be obtained from the TFAS home page cited above; and also from September 1996 issue. Again, we appeal to our members to take active interest in this project. We owe it to ourselves and our next generation to make this project a success.

Rama K. Jonnada, President-TFAS

## సురభూమి

సురభూమీ – భరతావని శోభాయుత ఆమనీ
సుందర నందన లతాంత బృందారక జననీ //సుర//

గిరి కోనలు సరిహద్దుల పరిరక్షణ వలయములై
వరుణాలయ కెరటములే చరణ ప్రక్షాళకులై
పరుగులతో–నురగలతో–పొరలి పొంగు ఝరులెన్నో
సిరులు కురిసి, వరములిచ్చు సేద్యపు జలధారలతో //సుర//

పలు మతముల పల్లవముల పసిడి పూల రెమ్మలతో
పరవశించి పలుభాషలు పలుకు కోకిలమ్మలతో
భారతీయతా ఫలముల పంచు మంచి కొమ్మలతో
పాదపముల కోటి కోటి పంచవర్ణ శుకములతో //సుర//

–మాడుగుల భాస్కరశర్మ
***Warangal, AP***

## హేళన చేస్తారు ప్రభూ

చల్లని వెన్నెల కిరణాలు, ప్రసరింప చేసే
చందమామలో, నువ్వు కనిపించావంటే
పిచ్చిపిల్ల మాటలా, నవ్వుతూ, హేళన చేస్తారు ప్రభూ!

సర్వ ప్రపంచానికి, వెలుగులు చిమ్మే
సూర్యునిలో, నిన్ను చూచానంటే,
పిచ్చి పిల్లమాటలా, నవ్వుతూ, హేళన చేస్తారు ప్రభూ!

చెట్ల ఆకులలో, పూవులలో, కాయలలో
చల్లని నీడల అందాలలో నువ్వు తొంగి చూస్తున్నావంటే
పిచ్చి పిల్లమాటలా, నవ్వుతూ, హేళన చేస్తారు ప్రభూ!

ఏదేశం వెళ్ళినా, ఎక్కడ తిరిగినా, అక్కడంతా కూడా
ఏకొంచెం మార్పు లేకుండా నువ్వు కనిపించావంటే
పిచ్చిపిల్లమాటలా, నవ్వుతూ, హేళన చేస్తారు ప్రభూ!

– పి. రాజ్యలక్ష్మీ రంగారావు
Jamaica Estates, NY

# తెలుగు జ్యోతి

************************************

సంపుటి:13 అక్టోబరు 1996 సంచిక:10

************************************

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)

**450 Westend Ave. # 60, North Plainfield, NJ 07060**

తెలుగు కళా సమితి



**Board of Trustees 1996 & 1997**

*President*
Dr. Rama K. Jonnada
77 Hillcrest Av.
Morristown, NJ 07960
P: (201) 267-1764
F: (201) 455-0874
**email: jonnada1 @mail.idt.net**

*Secretary*
Mr. Raghav Ponnaluri
450 West End Av. # 60
No. Plainfield, NJ 07060
P: (908) 754-2063

*Treasurer*
Mr. Seshu Tatikola
P : (908) 238-1681
F: (908) 613-8842

**Committees**

*Special Programs*
Dr. D. Srinivasa Rao
P: 914-838-0840
e-mail: dsr@vnet.ibm.com

*Telugu Jyothi Publshing*
Mr. Diwakar Peri
(908) 346-1794

**Editor, Telugu Jyothi**
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
P: (908)-463-0876
F: (908)-463-1221
e.mail:raghu@webspan.net

**Associate Editor**
Dr. Murty Bhavaraju
1061 Vail Road
Parsippany, NJ 07054
P: (201) 334-4586
F: (201) 334-9086
**email: murtypbhavaraju @worldnet.att.net**


## మామాట

సెప్టెంబరు 7న జరిగిన శతావధానం (పేజి 19) ఎంతో మందికి తెలుగు భాష మీద ఉన్న ఆసక్తిని నూరుపాళ్ళు పెంచి ఉండాలి. అందుకనే కాబోలు సెప్టెంబరు 28న జరిగిన 'సారస్వత సమూహం'లో పాల్గొన్న సభ్యుల సంఖ్య పెరిగింది, వారి ఉత్సాహం అందరికీ ఆనందం కలిగించింది (పేజి 5). ఈ సభ్యులు వారి రచనలను 'సారస్వత సమూహం' సమావేశంలో చదివి, తరువాత మన తెలుగు జ్యోతికి పంపుతున్నారు. సారస్వతం ఒక ముఖ్య అభ్యుదయం అయి, మన సభ్యుల రచనలను ప్రోత్సహించాలనుకునే తెలుగు కళా సమితికి ఈ 'సారస్వత సమూహం' చక్కటి తోడు. అప్పుడప్పుడు, అంతో యింతో కలం పట్టి వ్రాసిన వారికి ఇది చక్కటి అవకాశం. వస్తారుగా వచ్చే సమావేశానికి!

ఈమాటుకూడా బయట ఊళ్ళ నుంచి వచ్చిన కధలు, గేయాలు ఎన్నో ఉన్నాయి తెలుగు జ్యోతిలో మీరు చదివి ఆనందించడానికి.

సారస్వతంతోపాటు సాంస్కృతిక కా ర్యక్రమాలు కూడా తెలుగు కళా సమితికి ముఖ్యం. రెండవ కూచిపూడి నాట్య ప్రదర్శనలు (పోటీలు), దీపావళి కార్యక్రమంతోపాటు నవంబరు 23న జరుగుతున్నాయి. పిల్లల పాటలు, నాట్య ప్రదర్శనలు, పెద్దల నాటకం, విందు భోజనం దీపావళి కార్యక్రమంలో మామూలే. వీటితో పాటు హాలు బయట కాఫీ త్రాగుతూ, చక్కగా కబుర్లు చెప్పుకోడం కొంతమందికి ఇంకా బాగుంటుందని, అది ఆంధ్రుల జన్మహక్కు అని వేరే చెప్పాలా!

అన్ని రచనలు తెలుగులోనే ఉన్నాయి, కొన్ని ఇంగ్లీషు రచనలు కూడా ఉంటే బాగుంటుందని తెలుగు అంత బాగా చదవ లేని వాళ్ళు కొంత మంది అడుగుతున్నారు. మీ పిల్లలను ఇంగ్లీషులో వ్రాసిన రచనలను తెలుగు జ్యోతికి పంపేలా ప్రోత్సహించండి.

రఘునాథ్, నేనూ కూడా ఊళ్ళో లేక పోవడం వలన ఈ సారి తెలుగు జ్యోతి చాలా ఆలస్యమయింది.

మూ॥ భా॥

## విషయసూచిక


| | |
|---|---|
| From the President | 3 |
| సురభూమి... మాడుగుల భాస్కర శర్మ | 3 |
| హేళన చేస్తారు ప్రభూ... పి.వి.రాజ్యలక్ష్మి రంగారావు | 3 |
| మా మాట... | 4 |
| సారస్వత సమూహం... కలశపూడి శ్రీనివాసరావు | 5 |
| TFAS Deepavali Program-Kuchipudi competetion | 7 |
| మెఱపులు... వేమూరి వేంకటరామనాథం | 9 |
| Rajalakshmi Awards | 11 |
| పాలించుమా దేవదేవి... ఎన్. రాజ్యలక్ష్మి | 13 |
| టేక్ ఇట్ ఈజీ... దూపాటి శేషుకుమారాచార్యులు | 14 |
| అమెరికా జీవితం... విస్సావజ్ఝల ప్రభాకర్ | 17 |
| అపూర్వానుభవం...జి.వి.ఆర్.కె. శర్మ | 19 |
| పాపం నరసింహం... బేతనపల్లి బోస్ | 21 |
| కాలమ్ దాటని కథ... శశి | 23 |
| సుప్రసన్న మాట... శేషం సుప్రసన్నాచార్యులు | 23 |
| Matrimonials... | 25 |
| వధువు కావలెను... ఒగేటి ఇందిరా దేవి | 25 |
| రోజులు మారాయి... రాధిక నోరి | 26 |
| ఆవాహన(సీరియల్)... ముదిగొండ శివప్రసాద్ | 28 |
| దేశభక్తి గీతం... శేషం సుప్రసన్నాచార్యులు | 30 |
| సోషల్ సెక్యూరిటీ–సీక్రెడ్ కా... రాధికా శాస్త్రి | 31 |
| స్వరనిధికి స్వర్ణ కిరీటం... దూసి ధర్మారావు | 33 |
| సత్యవాణి... శంకరమంచి శ్యాం ప్రసాద్ | 34 |
| కార్మిక ప్రతిజ్ఞ... దూపాటి | 34 |
| WTF Convention | 37 |
| Application Form | 38 |



EDITORIAL COMMITEE: Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mr. Rama K. Chalikonda, Dr. K.V. R. Chary, Mr. Venkaiah Dama, Ms. Bharati Bhavaraju, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K. V. Rao, Dr. K. Srinivasa Rao, Dr. P. Venugopala Rao, Mr. Laxminarayana Tangirala.


++++++++++++++++++++++++++++++++++++++++


ADVERTISEMENT DONATIONS:
Inside full page: $300, Half Page:$175, Quarter Page: $100 per year. For cover ads please calll the editor. Our year starts in January and we usually prorate the ads thru December.


*************************************************


The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or The Telugu Fine Arts Society.


==========================================


We acknowledge with thanks Mr. Thotakura Raghu, Editor and the Management of Andhra Jyothi weekly and Mr. K.V. Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines.........TFAS & TJ Committees.


==========================================

# సారస్వత సమూహం : వివరాలు-విశేషాలు

-కలశపూడి శ్రీనివాసరావు, N.Y.

తెలుగు సాహిత్యం కొన్ని వందల సంవత్సరాల, కొన్ని వేలమంది జీవితాల నిష్కళంకమైన సాధన ఫలితం. తెలుగు వారుగా పుట్టిన ప్రతివారికి సహజంగా వచ్చే వారసత్వం అది. అటువంటి ఈ తెలుగు సాహిత్యాన్ని అనుభవించి, ఆనందించి, ఆదరించ వలసిన భాద్యత మనందరిది. ఈ భాద్యత నిర్వహణలో మనం ఏం చేస్తున్నాం, అన్న ప్రశ్నకు జవాబు ఈ' సారస్వత సమూహం'. శ్రీవేమూర వేంకట రామనాధంగారి సూచన మేరకు వారు పెట్టిన పేరుతో (సారస్వత సమూహం) మే 26, 1996 తారీఖునాడు మొట్టమొదటిసారిగా, ' మనం అంతా తెలుగులం' అని 'మనం' అన్న భావానికి భాద్యతాయుతమైన అర్థాన్ని అందరికి ఆచరణ రూపంలో( తరచుగా తమ యింట తెలుగు సాహిత్య కార్యక్రమాలు నిర్వహిస్తూ తెలుగు వారందరిని ఆహ్వానిస్తూ) చూపించే శ్రీమతి రంజన, శ్రీ చిట్టి రామకృష్ణ మూర్తి గారింట్లో శ్రీ బాపు గారి సమక్షంలో జరిగింది.

ఈ సమావేశ స్వరూపం వివరించే భాద్యత శ్రీ రామనాధంగారు, నిర్వర్తించే భాద్యత నేను తీసుకొన్నాం. సాహితి దృష్ట్యా విలువ ఉన్న ఏ ప్రక్రియలోనైనా తెలుగులో ఒ పది-పదిహేను నిముషాలలో పూర్తి అయ్యేటట్లు, నేను వ్రాసిన, నాకు నచ్చిన, కథ కవిత పద్యం వ్యాసం చణుకు ం చదవడం, చదవబడ్డ అంశాలను చర్చించడం, వ్రాసినవారి రచనల విలువలు పెంపొందే రీతిలో సహృద్భావంతో సూచనలివ్వడం ఈ సమూహం ముఖ్యోద్దేశాలని శ్రీ రామనాధం గారు విరించారు.

మొదటి సమావేశంలో సారస్వతాంశాలు:

శ్రీ రామనాధం పద్యాలు- విరిసరులు, కాదంబిని, శ్రీమతి కలశపూడి వసుంధర కథ-సుడో సింగ్రోమ్, శ్రీ బేతనపల్లి బోస్ కథ-సియస్టా, ఫియిస్టా, శ్రీ విస్సావఝ్ఝల ప్రభాకర్ ఉపన్యాసం-సత్యం, అసత్య,. శ్రీ కిడాంబి రఘునాథ్, శ్రీ చెరుకుపల్లి నెహ్రూ, శ్రీ గడ్డం దశరథరామి రెడ్డి న్యూయార్కులో తెలుగు గ్రంథాలయం అన్న విషయంపై తమతమ అభిప్రాయాలను తెలిపారు.

సారస్వత సమూహం రెండవ సమావేశం శ్రీమతి లక్ష్మి, పరిణం శ్రీనివాసరావు గారి ఇంట్లో జూలై 28, 1996 నాడు జరిగింది.సాహితీ అంశాలు: శ్రీ బేతనపల్లి బోస్ కథ-దురాలోచన, దూరాలోచన, శ్రీ ప్రభాకర్ ఉపవ్యాసం-కర్త, కర్మ, శ్రీమతి పొన్నలూరి పార్వతి కవిత-ప్రణవనాదం, శ్రీ కిడాంబి రఘునాథ్ స్వీయభావకవితలు, శ్రీ రామనాధం పద్యాలు-కాదంబిని, శ్రీమతి వసుంధర కథ-పిల్లపికాసో, శ్రీ పరిణం శ్రీనివాసరావు కవిత-ప్రటీగుడ్.

వ్రాస్తున్న వాళ్ళని చక్కగా వ్రాయడానికి, వ్రాయడం వచ్చిన వాళ్ళని వ్రాయమని ప్రోత్సహించడానికి, సాహిత్య అభిలాష ఉన్నవాళ్ళకి చక్కని సాహిత్యాన్ని అందింపజేసి, ఆనంద పరచడానికి ఈ సారస్వత సమూహం సమావేశాలు తోడ్పడగలవని శ్రీ రామనాధం గారు అందరికి మరోసారి గుర్తు చేసారు. గద్యం పద్యం కంటే తక్కువ కాదని, కేవలం చంధస్సు సరిపోతే పద్యం మాత్రమే అవుతుందని, మనస్సు రంజింప జేసే విలువ ఉంటేకాని కవిత్వం కాలేదని కూడా చెప్పారు. శ్రీ కిడాంబి రఘునాథ్ ' తెలుగువాడను-తెలుగు వాడను' వంటి చురకలాంటి చణుకులు, తమ కవితలో, తెలుగు మాట్లాడని తెలుగవారికి అంటించారు.

సారస్వత సమూహం మూడవ సమావేశం శ్రీమతి జనని, శ్రీ కృష్ణ కొచ్చెర్లకోట గారింట్లో సెప్టెంబరు 28, 1996 నాడు జరిగింది. శ్రీమతి కలశపూడి వసుంధర కథ-' పృచ్ఛకాభిమన్యులు 'పైఎల్వురు స్పందించారు. ఇది మొత్తం' కల' అంటే బావుంటుందని కొందరంటే కాని అలాంటి ప్రమేయం లేకుండా ఉన్నదున్నట్లే కథగా బావుంటుందని చాలామంది సూచించారు. శ్రీ శాంతి కుమార్ మిని కవితలు భావంలో నిండుగా ఉన్నాయి, ఇంకా విరివిగా వ్రాయమని అందరూ ప్రోత్సహించారు. శ్రీమతి జనని కృష్ణ గారి గల్పిక 'మార్జాల సంపర్కం' అందరికి అనుభవంలో ఉన్న విషయమైనా, భాష, భావం జోడు గుర్రాల్లా పరిగొట్టిన తీరు ఈమె అనుభవం ఉన్న రచయిత్రి అని అనిపించింది. శ్రీ రామనాధం గారి 'సారమతిన్' వ్యాసం కవిత్వ లక్షణాలని నన్నయ తన మొదటి పద్యంలో ఎలా చెప్పాడో వివరించారు. ఈ వ్యాసంలో విపులీకరించిన విషయాలు కథలు, కవితలు, పద్యాలు వ్రాస్తున్న వారందరూ తెలుసుకోవలసిందే. శ్రీ ప్రభాకర్ గారు గీత పద్యాలలో ఆకురాలు కాలంలో రాలీ, రాలక రాలుతున్న ఆకుల ఆంతర్యాన్ని ఆధ్యాత్మిక చింతనతో విశ్లేషించి వాటి రంగులను అక్షరాలలోకి అనువదించారు.

శ్రీ కాశీనాధుని మహేశ్వర ప్రసాద్ ఆంధ్ర సాహిత్యంపై తమ అభిప్రాయలను తెలియబరుస్తూ ఈ శతాబ్దంలో వచ్చిన గొప్ప తెలుగు సాహిత్యం ఏదనే బలమైన ప్రశ్నలు సూటిగా వేసారు. వారు చేసిన కొన్ని ప్రతిపాదనలపై భిన్నాభిప్రాయాల్ని పలువురు సభ్యులు శ్రీయుతులు ఒరుగంటి వేణుగోపాల కృష్ణ, జవ్వాకి రమణ, కన్నెగంటి రామారావు, వడపర్తి కుమార్ తెలిపారు. సోదాహరణంగా సమర్థిస్తూ కాని, ఖండిస్తూకాని చక్కనైన వ్యాసాలను రాబోయే సారస్వత సమూహాలలో అందజేయమని సభ్యులను కోరాను. శ్రీ ఒరుగంటి కృష్ణగారు లయును అనుసరిస్తూ కందాలు వ్రాయవచ్చు అన్న విషయం సోదాహరణంగా వివరించారు. మరిన్ని శ్రీశ్రీ పద్యాలు, పోతన భాగవతంలోని చమత్కారాలను అందించారు. శ్రీమతి కొటికలపూడి మహాలక్ష్మిగారు భాగవతం నుండి కొన్ని చక్కనైన పద్యాలు వినిపించారు. నేను 'శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలు' అన్న శీర్షిక క్రింద ఓ కథ చదివి వినిపించాను.

మూడవ సమావేశం చిక్కగా, చక్కగా సాగింది. ఇక్కడ ఉన్న తెలుగువారికి ఇటువంటి సమావేశాల అవసరం ఎంతో ఉంది అని అందరికి తోచినట్లనిపిస్తున్నది.

సరళమైన భాషలో వేడిగా, వాడిగా నాలుగురోజులు ఉండి నవ్వించే కథలు, అయ్యో ఇంతేనా అనిపించే కవితలు, పద్యాలు, వ్యాసాలు, చణుకులు, సాహితీ ప్రియులు చెప్పుకొనే కబుర్లు నిజమైన విందులు. ఈ సారస్వత సమూహం, సమావేశం కు సాహిత్యాభిమానులందరూ ఆహ్వానితులే!

సారస్వత సమూహం నాలుగవ సమావేశం శ్రీ కృష్ణ వేమూరిగారి ఇంట్లో నవంబరు 2, 1996 నాడు మధ్యాహ్నం 4:30 నుండి 6:30 గంటల వరకు జరుగుతుంది. వివరాలకు కృష్ణ వేమూరి 908-249-8468, శాంతి కుమార్ 908-389-3008, కలశపూడి శ్రీనివాసరావు 718-347-9070.

**TFAS Home Page URL address:**

**http://shell.idt.net/~jonnada1**



మీ యింటిపై ఋణాలను తగ్గించవలెనన్నా , మీ వసతిసౌకర్యాలను ఉచితంగా చర్చించదలచుకున్నా

శ్రీ ఎర్రమిల్లి సత్యనారాయణమూర్తిగారిని సంప్రదించండి

*కొత్త నివాసాన్ని కొనదలచుకున్నా, ప్రస్తుత నివాసపు ఋణాలను పొదుపుచేయదలచుకున్నా ఎన్నో ప్రణాళికలనివ్వగలము.*




***Interest savings are based on a 30 year, $100,000 loan with an interest rate of 8.875% and a total payment of $1,100.***

**U.S. MORTGAGE LENDERS**
INCORPORATED

---

**BUYING OR SELLING A HOME ?**
BEFORE YOU PICK UP THE PAPER PICK UP THE PHONE CALL AND ASK FOR

**MURTHY YERRAMILLI**
YOUR COMMUNITY REALTORS AT

**WEICHERT REALTORS ®**

908-297-0200 908-821-7309
908-405-8863 (PAGE 24 HOURS)

**For your residential, commercial and business needs.**

We also offer free market analysis, free pre-qualification and free school reports.

I am a notary public too.

---

# Home Owners



**$ave $50,000 to $100,000**

ON YOUR EXISTING HOME LOAN

*Without* **REFINANCING !!!**

FREE INFORMATION AND A FREE COMPUTER MORTGAGE ANALYSIS

CALL: 908-297-0200 908-821-7309
908-405-8863 (PAGE 24 HOURS)

TELUGU FINE ARTS SOCIETY

PROUDLY ANNOUNCES THE

# Second Annual Kuchipudi Dance Competition

## and THE DEEPAVALI PROGRAM

## on November 23, 1996, 10:00 AM - 6:00 PM

## at New Brunswick High School

**Telugu Fine Arts Society invites applications for entry into the Second Annual Kuchipudi Dance Competitions from eligible candidates.**

- The candidates should not have given rangapravesam in Kuchipudi.
- The candidate may use any dance item in the Kuchipudi repertoire, but must limit the item to no longer than **8 (eight) minutes.**
- The composition of each candidate's piece must contain both **Abhinaya** and **Jathi.**
- The competition shall be open only to candidates between 10 and 18 yrs of age.
- All items shall be sung in Telugu and/or Kannada and/or Sanskrit.

**The following are the general rules and regulations:**

- The applicant's entry form must be completed honestly in its entirety.
- By signing the form, the applicant agress that judges' decisions are final.
- During the competition, only the participant's name shall be announced. The recognitions, however, will include the Guru's name as well.
- Students and family members of judges may not participate.

Awards:

- First Prize: Gold Medal from Vemuri Chandravati Ramanadham Trust.
- Second Prize: Silver Medal from Sri Satyam Srikonda.
- Third Prize: Silver Medal from Sri Jonnada Ramakrishna.

**Entrance Fee:** $ 25 per entrant, payable by check to TFAS.

**Entrance Deadline:** **November 2, 1996**

**Information:** Rama K. Jonnada (201-267-1764), Seshu Tatikola (908-238-1681), D. Sreenivasa Rao (914-838-0840).

---

## Entry Form

Mail to: Dr. Rama Jonnada, 77 Hillcrest Ave., Morristown, NJ, 07960. (Fax: 201-455-0874)

Participant: ______________________________ Age: __________

Address: ______________________________________________

Telephone/Fax: ________________________ Guru's Tel: __________

Guru's Name/Dance School: ______________________________

Item to be performed: __________________________________

Signature of applicant (date): ___________________________


When you journey home, discover the India you've never seen.
India beckons you home with the promise of reunions and remembered places. It is a chance to visit the scenes of stories passed down through the generations. And trace the steps of your forefathers through the ancient monuments and temples of your heritage.
India takes you on an adventure through history and tradition, culture and custom. A journey that reaches from the heights of the Himalayas to the beaches of Goa. From modern Bombay to the sands of Rajasthan. A journey from past to present that enriches your future.
Srinagar
Delhi
Agra
Jaipur
Khajuraho
Varanasi
Ahmedabad
Kanha National Park
Nagpur
Orissa
Calcutta
Bhubaneswar
Puri
Bombay
Panaji
Goa
Bangalore
Madras
Mysore
Cochin
Trivandrum
india
Experience the adventure
☐ Yes! Please send me information on the India I've never seen before.
Name
Address
City
State
Zip
Mail to: Government of India Tourist Office
30 Rockefeller Plaza, 15 North Mezzanine
Dept. MH, New York, NY 10112
Or call: New York 212-586-4901
Los Angeles 213-380-8855

# మెఱపులు : విశ్వదాభిరామ వినురవేమ

వేమూరి వేంకట రామనాథం, Piscataway, NJ

ఈ సంక్షిప్త విమర్శ శ్రీ శైలజా పబ్లికేషన్సు వారి 1993 నాటి వేమన శతకము ప్రచురణ చదివి వ్రాస్తున్నాను. ఈ మాట ప్రారంభంలోనే ఎందుకు మనవి చేస్తున్నానంటే, వేమన ఎన్నో పద్యాలు వ్రాశాడు, అవన్నీ యీ ప్రచురణలో లేవని తోస్తుంది. ఉదాహరణకు, నాకు చిరపరిచితమైన "ఉప్పు కప్పురంబు నొక్క పోలిక నుండు" అన్నపద్యం ఇందులోలేదు. అయితే వేమన రచనలోని శయ్యను, ధారను, శ్రేయోధ్యేయాన్ని, కవితారీతిని, నిరూపించటానికి ఇందలి వంద పద్యాలుచాలు. ఆ నమ్మకంతో ముందుకు సాగుతున్నాను.

మఱొక ఉపోద్ఘాతప్రాయమైన మాట. ఇంతకుముందు నేను వ్రాసిన సుమతీశతకం వ్యాసంలో చెప్పబడిన విషయాలు ఎన్నో ఈ వేమన శతక వ్యాసానికి కూడ వర్తిస్తాయి. అందుచేత చాలచోట్ల క్లుప్తంగా వ్రాస్తాను.

ఇలా సాదృశ్యం అచ్చంగా గల అంశం వేమన శతకంలో బహుళంగా పొంగులాడే నీతిపథ గోష్ఠి. నీతికి మానవుని బ్రదుకులోగల–ఉండదగిన–స్థానం గూర్చి, నైతిక ప్రవర్తనను ఎలా వర్ణించవచ్చునో, తెలియవచ్చునో అన్న విషయం గూర్చి, ఎన్నో పద్యాలు ఉన్నాయి. "కులము కన్న నెంచ గుణము ప్రధానమ్ము" అని స్పష్టముచేసి, పెండ్లాము గుణము "పేదవేళ" ను, బంటుతనము "భయమువేళ" ను, బంధువుల గుణము "ఆపదగల వేళ" ను, తెలియగలదని వ్యాఖ్య చేస్తాడు. "మొప్పెతోడ మైత్రి మొదలె రోత" అని నిర్ధారిస్తాడు.

ఈ గుణ విషయికమయిన పద్యాలలో నీచుడు, అల్పుడు, హీనుడు అనదగిన వ్యక్తిపై వేమనకు గల అసహనము, సజ్జనుడు, ఉత్తముడు, ప్రాజ్ఞుడు అయినవానిపై గల గౌరవభావము తేటతెల్లమవుతుంది. నేచూచిన ప్రతిలోని వంద పద్యాలలో సుమారు ముప్పది యీ ప్రకరణానికే చెందుతాయి. అల్పుడు "ఆడంబరముగా" పల్కునని, "కుత్సితుండు చేరి గుణవంతుని జెఱచు" నని, "హీనగుణము వాని నిలుసేర" నీయ రాదని, "హీనుడెన్ని విద్యలు నేర్చినా" హీనజనుడెగాని" "ఘనుడు కాడ"ని, "అల్పజాతి మొప్పె యధికుల" నెఱుగడని, వాడు "ఎలుకతోలు" "కొయ్యబొమ్మ" వలె ఎన్నటికి తెలుపుకాడు, పలుకడు, అనగా "ఖలుని గుణము మాన్ప ఘనులెవ్వరును లేరు" అని, "ఒగు ఒగె గాక యుచితజ్ఞుడెట్లౌను" అని, "కుటిల మానవులకు" గుణమేల–అనగా సద్గుణమేల–కలుగురా అని, ఈ విధముగా అల్పుని ఎన్నోరీతుల, ఎన్నోమాటలలో, ఎన్నో ఉపమానములతో గర్హిస్తాడు. అంతేకాదు, నీతిహీనునొద్ద నిర్భాగ్యులుండుట తగదని, అది కోతికి పట్టముగట్టి కొండముచ్చులు కొలిచినట్లు ఉండునని, వర్ణిస్తాడు.

ఇక సజ్జనుడిని గుఱించి కొన్ని అభినందన పద్యాలున్నాయి. లోన పరిమళంగల మృగమదంలాంటి వారు గురువులు (గొప్పవారు) అని, లోన చుఱుకుగల మిఱెముగింజె వంటిది "సజ్జనులగు వారి సార"మని, "నేరనన్న వాడె నేర్పరి...ఉత్తమయోగి" అని, ప్రాజ్ఞుడు ఈ క్రింది శుభగుణములు గలవాడని వ్యక్తీకరిస్తాడు.

"పరనారీ సోదరుడై
పరధనముల కాసపడక పరహితచారై
పరులలిగిన తానలుగక
పరులెన్నగ బ్రదుకువాడు ప్రాజ్ఞుడు వేమా."

వేమన గీత పద్యములలో ఆశ్చర్యం కలిగించే కందమిది. ఈ ఆశ్చర్యం మరింత పెరుగుతుంది, సుమతీ శతకంలో సరిగా ఇలాటి భావంగల కందమే ఒకటి ఉండటం గమనిస్తే.

ఈ అంశం ముగించేముందు, నీతికి సజ్జనత్వానికి గల ప్రాధాన్యం వేమన దృష్టిలో, ఆ దృష్టి ప్రసరించిన అనుభవైకవేద్యమయిన పద్యగుచ్ఛంలో, ఎంత స్పష్టంగా ఉన్నదో మనం గుఱుతించవలసియుంటుంది. అలాగే నీచుడు "సర్వత్ర వర్జయేత్" అన్నసూత్రంకూడ ప్రపంచీకరించబడింది.

వేమన పద్యములు చాలవాటిలో "రాశి కన్న వాసి మేలు" అన్న సూక్తి స్ఫుటంగా ధ్వనిస్తుంది. "గంగిగోవు పాలు గంటెడైనను చాలు" "కడివెడైనను నేమి ఖరముపాలు" అంటాడు. "చదువు పద్య మరయ జాలదా యొకటైన" అన్న పాదం తప్పక పేర్కొనవలసిన ముత్యాలలో ఒకటి. పద్యమనిపించుకొనే వ్రాత ఒక్క పద్యానికి పరిమితమైనా చాలు, ఎంతో బహుళంగా ఉండనక్కఱలేదు అని ఇక్కడ స్ఫురిస్తుంది. అనగా, మనము వెదుకవలసినది కవితాగుణం కాని, రచనా పరిమాణం కాదు. నేను నా "కాదంబిని" పంచశతిలో అన్నట్లు "ఛందోబద్ధముగా పది, కందమ్ములు వ్రాయుటెంతగా సులభమ్మో, అందముగా చందముగా, కందమొకటి వ్రాయుటంత కఠినము రామా." ఆ తరువాతి పద్యాలలో అందచందములు గల కందమెలా ఉంటుందో నా కల్పనలో సూచించాను.

వేమన శతకంలోని వస్తువులో ఒక ముఖ్యవిభాగం ప్రకృతి సత్యములు, లౌకిక వాస్తవికతలు సూచించటం. "తన బలిమి" కి కాక "స్థాన బలిమి" కి ఎంత ప్రాముఖ్యం ఉన్నదో తెలియచేస్తాడు. (ఉద్యోగ పదవులలో ఉన్నవారికీ వాక్యం ఎంతగా వర్తిస్తుందో.) కలిమిని గూర్చిన నిష్ఠురదృష్టి ఎన్నో పద్యాలలో వివరిస్తాడు. (పదవి, కలిమి, రెంటి కలయికను గుఱించినవెన్ని సినిమాలు మనం చూడటంలేదు, వాటి దుష్ఫలితాలు కళ్ళకు కట్టినట్లుగా.) పసిడి "కల్లువాని బానిస కొడుకులు" గా కొందఱను పేర్కొని, అందులో "విద్యచేత విఱ్ఱవీగువాడు" కూడ ఒకనిగా చేర్చుతాడు. అనగా విద్య ఉన్నదే చాలదు, గర్విష్ఠియైన విద్యావంతుడు కూడ కలిమికి బానిస అవుతాడని స్ఫురింపచేశాడు. ఇదికూడ ఈనాటి పరిస్థితులలో ఎంత సాధారణ సత్యమో నేను వ్రాయనక్కఱలేదు. గజపతి గ్రద్దవంటివాడని, భోగభాగ్యముల తీరు, కలలగాంచు లక్ష్మివంటిదని, "విత్తము గలవాని వీపు పుండైనను వసుధలోన జాల వార్తనెక్కు" నని, కలిమిని గుఱించిన నీరస వాక్యాలెన్నో ఉన్నాయి. అప్పులేని వాని ఆధిక్యం, సాధనమున బనులు సమకూరటం, తప్పులెన్నువారి తప్పులు, "మనసు విఱిగెనేని మఱిచేర్చరాద"ని, డబ్బు గుంజుకొనటానికి మాటలాడనేర్చియుండవలెనని, పరగ బ్రియము చెప్పుతూ ఉండవలెనని, వానలు వరదలు వరుసగా సంభవిస్తాయని – ఎంత నిజం ఈ నాటి భారతదేశంలో–బలంలేనప్పుడు పంతానికి పోరాదని, కఠినచిత్తుని మనసు కరగింపగా రాదని, మన నిత్యజీవితంలో గమనించే పోకడలను చక్కగా చిత్రించాడు.

వేమన పద్యాలు ఎన్నో వేదాంతపరంగాను, పరమ జిజ్ఞాసాప్రేరకంగాను ఉన్నాయి. అతని జీవితరథం నడచిన మార్గమే దీనికి ముఖ్యకారణం అయిఉంటుంది. ఆశ చంపుకోలేక "మురికి భాండమందు ముసురునీగల భంగి" మనుజులు "తిరుగుచుందు" రని, "ఆశ దగిలి నరుడు.....చెడిపోవు" నని, "ఆశ విడుచువారె శుద్ధాత్ముల"ని, ఆశ కోసివేయువాడె "నెఱయోగి" యని, గీతా గర్భితమైన నిష్కామ కార్యాచరణను ప్రస్తుతిస్తాడు. ప్రాప్తికి మించి ఫలం ఆశించాదని, చిత్తశుద్ధికి గల

ఔన్నత్యం నొక్కి చెపుతాడు. "చిత్తశుద్ధిలేని శివపూజలేల?" "భక్తిలేని పూజ పత్రిచేటు," నీలోని "కల్ల నిజములెల్ల కరకంఠు డెఱుగును," "సత్యమాడువాని స్వామి యెఱుగు;" భగవంతుని శుద్ధిలేని ఆర్భాటంతో మోసపుచ్చలేము అని నిర్ధారిస్తాడు. కాలంతీరు, తుదిగడియ రాకడ ఎంత ఘనుడికైన తెలియదు; అదే తెలిసినచో కలికాలమే నడవదు, "యముని లెక్క రీతి నరుగుచునుందురు" అంటూ విధివిలాసానికి మూడు-మూడేమూడు పౌరాణిక-ఉదాహరణలు ఇస్తాడు: అర్జునుడు విరటుని కొల్వటం, ధర్మరాజు కంకుభట్టు అవటం, "లంకాపురిని పిల్లకోతి పౌజు కొల్లపెట్టటం." భగవంతుని ఎఱుగుటకు విజ్ఞతకావాలి, రూపములెన్నైనా, భగవంతుడొక్కడే, ఘటములు వేఱుకాని ప్రాణమొకటి, అన్న పరమసత్యం వక్కాణిస్తాడు. తనువు ఎవరిసొమ్ము......ప్రాణమెవరిసొమ్ము పాయకుండుటకు, "ఏమి గొంచువచ్చె నేమితా గొనిపోవు బుట్టువేళ నరుడు గిట్టువేళ" అనే క్రమాలంకారంలో పుట్టుక గిట్టుటను గుఱించి వ్యాఖ్యచేస్తాడు. "ప్రాణమెరవిసొమ్ము పారిపోకను నిల్వ" నంటూ ఈ దేహానికి తప్పని అంత్యం విశదీకరిస్తాడు. జీవితంలో జనన ప్రారంభానికి గాని మరణాంతిమకు కాని స్వతంత్రుడు కాని మానవుడు "నడుమ కర్తననుట నగుబాటు కాదొకో" అంటాడు. అజ్ఞానము వదలి యీ క్రిందివిధంగా తలచటం అలవరచుకోవలెనని హెచ్చరిస్తాడు.

"భయము సుమీ యజ్ఞానము
భయముడిగిన నిశ్చయంబు పరమార్థంబే
లయము సుమీ యీ దేహము
జయము సుమీ జీవుండనుచు జాటరవేమా."

వేమన శతకంలో- సుమతీ శతకములోకన్న - ఎక్కువగా ఉపమాలంకారము ఉపయోగించబడింది. నేను చూచిన ప్రతిలోని నూరు పద్యములలో అరువది అయిదింట ఉపమానాలున్నాయి. ప్రకృతిలోని వైవిధ్యం, వాస్తవికత, నైరంతర్యం, కళ్ళకు కట్టేట్లు ప్రదర్శించటమేకాక, ఉపమేయానికి ఎంతో ఉపయుక్తమయిన రీతిని మాటలు అల్లబడినాయి. "కంచు మ్రోగునట్లు కనకంబు మ్రోగునా," "నిండు నదులు పాఱు నిల్చి గంభీరమై," "మేడిపండు చూడ మేలిమై యుండును, పొట్టవిప్పి జూడ బురుగులుండు" "చీడపురుగు చేరి చెట్టు జెఱచు," "నీళ్ళలోని మీను నెఱిమాంస మాశించి గాలమందు జిక్కు," "పిల్లి తిన్న కోడి పిలిచిన పలుకునా." కళ్ళకు కట్టినట్లుగా ప్రకృతిలోని చరాచరములను ఉపమానములుగా ఉపయోగించటంతో చెప్పదలచిన మౌలికసత్యం, లేదా బోధ, లేదా వేదాంత జిజ్ఞాసాంశం సూటిగా హృదయానికి తవులుతుంది.

వేమన శతకంలోని చిన్నచిన్న మాటలను-సుమతీ శతకంలో వలెనే-ప్రత్యేకంగా ప్రశంసాపూర్వకంగా సూచించటం గుఱించి ఒక వ్యాఖ్యావాక్యం అవసరం అనుకుంటాను. చిన్న మాటలే కోరదగినవని, చిన్నమాటలే కవితారీతికి దోహదమిస్తాయి అని నా ఊహకాదు. అలాగే పెద్దమాటలు అవాంఛనీయములని కాని, అవి కవితకు ఆటంకాలు అనికాని నా ఉద్దేశ్యంకాదు. కాని చిన్న చిన్న మాటలను ఉపయోగించటంలో కొన్ని విధాల ప్రయోజకత ఉన్నది. అవి చాలచోట్ల ప్రజల నోటిలో ఊగుతూ ఉండే పదాలు, అంతేకాక అందులోని కొన్ని సహజ శాబ్దికాలంకార సంపదలు స్ఫుటంగా హృదయాన్ని ఆకర్షిస్తాయి-భాషాపాండిత్యం లేని వారిని కాదు, భాషాకోవిదులపట్ల కూడ ఈసూక్తి వర్తిస్తుంది. "అనగ ననగ రాగము," "తినగ తినగ వేము," "ఎలుక తోలు తెచ్చి యేడాది ఉతికిన," "కాని వాని తోడ," "ఉప్పులేని కూర....పప్పులేని తిండి," "తప్పులెన్ను వారు తమ తప్పులెఱుగరు." ఇలాంటి పదక్రమాలు-అర్థంకావటం మాట అటుంచి-అవగాహన అన్న అదృశ్యస్పందనకు హత్తుకుపోతాయి. పైగా, వేమన పద్యాలు పైన విపులీకరించినట్లు నీతి బోధకమైనవి కాబట్టి, ఆ నీతిని సర్వజనుల అవగాహనకు ఆకర్షణకు ఆనందానికి అనుకూలంగా రచించటం మహత్తరమైన పని. ఇది వేమన చేశాడు, అప్రయత్న సౌల్లభ్యంతో, తరతరాల కృతజ్ఞతకు నోచుకంటూ.

చిట్ట చివరకు, తెలుగునేలపై సమాన ప్రచారంలో ఉన్న ఈ రెండు శతకాలను - సుమతీ, వేమన - నిశితంగా పంకిస్తే, వాటిలోని చిన్న మాటలు, ఉపమానాల రీతి, సూటి వ్రాతయే కాక, చెప్పిన విషయాలు ఎన్నో పోల్చదగినట్లు ఉన్నాయి. అవి ఉదాహరిస్తాను.

| వేమన | సుమతీ |
| --- | --- |
| పరనారీ సోదరుడై | పరనారీ సోదరుడై |
| కోతికొనర దెచ్చి క్రొత్త పట్టము గట్టి | కనకపు సింహాసనమున శునకము కూర్చుండబెట్టి |
| చంపదగినట్టి శత్రువు తనచేత జిక్కెనేని | అపకారికి నుపకారము నెపమెన్నక సేయువాడు............ |
| స్త్రీలు కల్లుచోట చెర్లాటములుకల్లు | కోమలి విశ్వాసంబును...... |
| ....ఇలను భోగభాగ్య మీరీతి గాదొకో | సిరిదా బోయిన బోవును కరిమ్రింగిన వెలగపండు కరణిని |
| తప్పులెన్ను వారు...... | |
| తనకుగల్లు పెక్కు తప్పులునుండగా | ఎప్పుడు తప్పుల నెన్నెడు...... |
| నీళ్ళలోన మీను......... | కమలములు నీట బాసిన |
| ధనము కూడబెట్టి.... | |
| వైశ్యవరుని సొమ్ము వసుధనీచులకబ్బు | చీమలు పెట్టిన పుట్టలు...... |
| అప్పులేని వాడె యధిక సంపన్నుడు | |
| అప్పుదీయ రోత | అప్పుగొని సేయు విభవము |

పైన ఉదహరించినవి పద్య పాదములు. రెండు శతకములలోని పై సాదృశ్యములు పూర్తిగా గ్రహించదలచినవారు ఆ శతకములు తెఱచి చూడవలసి ఉంటుంది.

ఈ వ్యాసం, ఇదివఱకు చదువని వారిలో ఈరెండు శతకములు చదువవలెనన్న ఉత్సాహం, చదివినవారిలో మఱింత విమర్శకదృష్టిలో గ్రహించవలెనన్న కుతూహలం, కలిగిస్తుందని నా ఊహ. ఈ రెండు శతకాలు చదవటానికి సులభమైనవి, కాని సందేశం చదువరి ప్రాజ్ఞతమీద ఆధారపడి ఉంటుంది, కేవలం భాషా పాండిత్యంమీద కాదు.

చిన్న చిన్న మాటలతో పెద్ద పెద్ద విషయాలు తియ్య తియ్యగా పద్యాలలో చెప్పినవీ రెండు శతకాలు-వేమన, సుమతి. కలకాలం తెలుగుతల్లికలంకారంగా నిలిచి ఉంటాయి.......



# SRI RAJA LAKSHMI FOUNDATION

5, Second Cross Street, T T K Road, MADRAS - 600 018
Phone: 453138, 451565 Cable: KRUPA Fax: 91-44-4349777


## PRESS RELEASE

**(TO BE PUBLISHED ON OR AFTER AUGUST 15 1996)**

**RAJA LAKSHMI AWARD 1996**

**TO**

**DR.ABID HUSSAIN**

MADRAS, AUGUST 14, SRI RAJA LAKSHMI AWARD FOR 1996 TO EMINENT ADMINISTRATOR/DIPLOMAT DR.ABID HUSSAIN.

The Award consisting of Rs.50,000/- and a Citation will be presented to Dr. Abid Hussain at a function on November 19th 1996. As recipient of this Award, he will be invited to the United States, by the Telugu Fine Arts Society, New Jersey, USA., to receive Dr.K.V.Rao and Dr.Jyoti Rao Award of US $2000/- and another US $500 from Dr.& Mrs.Chalapathi Rao Somayajula of Colorado Springs. Dr. Kidambi Raghunathan of New Jersey provides the round trip ticket for the purpose.

An eminent administrator/diplomat Dr.Abid Hussain, is Vice Chairman of the Rajiv Gandhi Institute of Contemporary Studies. He has held key positions in State and Central Governments playing a prominent part in the progress of the nation. He spearheaded important initiatives in areas of Industrial development, Transfer of Technology and International Trade. He was a member of the Indian delegation to the United Nations. He was U.N. Adviser in Turkey on Community development for two years and was also Chief of Industries, Technology, Human Settlements and Environment in the UN Regional Commission of ESCAP, Bangkok for seven years. He was on the Planning Commission. He served as India's Ambassador to the United States for the period 1990-92. An outstanding intellectual and a powerful speaker Dr. Abid Hussain is one of India's distinguished public figures.

Dr. Abid Hussain was honoured with "Padma Bhushan" for his meritorious services in the year 1988, by the Government of India.

RAJA-LAKSHMI AWARD is an annual award instituted by SRI RAJA-LAKSHMI FOUNDATION , Madras, in 1979 to encourage intellectual pursuits in literature, arts, sciences, journalism, humanities and other fields, and to honour distinguished personalities in these fields. The Award is made by the Managing Trustee of the Foundation, P.V.Ramaniah Raja, a prominent businessman, in consultation with a panel of Advisors. It is announced on August 15th and presented on November 19th, at a function every year. The Foundation is a registered body, administered by a Trust.

**RAJA LAKSHMI LITERARY AWARD 1996**

**TO**

**Dr. MALATI CHENDUR**

MADRAS, AUGUST 14, Dr. MALATI CHENDUR GETS SRI RAJA LAKSHMI LITERARY AWARD FOR 1996.

The Award consisting of Rs.15,000/-, a Citation, another Rs.10,000/- as MAN - MAP AWARD and Rs.5,000/- by Sri Kalasapudi Srinivasa Rao, New York, U S A will be presented to Dr. Malati Chendur at a function on November 19th 1996.

→

Dr. Malati Chendur, a household name in Andhra Pradesh through her column "Pramadaavanam" in a leading Telugu illustrated weekly (Andhra Prabha) for more than 5 decades, started her literary career with her first short story "Ravvala Duddulu" in the Anandavani Weekly. She is the author of several short stories and novels that include the Central Sahitya Academy Award winning - "Hridaya Netri". She has the distinction of maintaining a weekly column uninteruptedly since August 1952 as a journalist. She is known for her commitment to the cause of the destitute and women through her writings. She rendered several Tamil books into Telugu.

Born in Nuzvid in Andhra Pradesh Dr. Malati Chendur had her early education at Nuzvid and Eluru and settled at Madras. Recipient of several awards and honours, Smt. Malati Chendur was conferred with an honorary doctorate by the Padmavathi Mahila University, Tirupathi in 1992.

RAJA-LAKSHMI LITERARY AWARD was instituted in 1987 on the occasion of the Shastiabdapoorthi of the Managing Trustee Sri. P.V. Ramaniah Raja.

## LAKSHMI RAJA VAIDIKA PURASKARAM FOR 1996

Lakshmi Raja Vaidika Puraskaram for the year 1996 goes to the eminent Vedic scholar Sri Dendukoori Agnihotra Somayaji. Sri Somayaji is a personification of the Vedic knowledge, a scholar who mastered all the four Vedas under the tutelege of great Gurus, an expounder of different kinds of yaagas, and an embodiment of the Vedic philosophy.
Born on October 8, 1938 at Guntur, Sri Somayaji was initiated into the study of Vedas by his elder brother Sri Yagnanarayana Ghanapaathi. He later studied Rig Veda, Sama Veda and the Atharvana Veda from the great Gurus in those fields.
He performed Soma Yaaga in 1965, Poundareekam in 1991, Trisaahasra Mahaagni Chayanam in 1993 and Vaajapeya Yaagam in 1996. He is a recipient of several awards from both Governmental and traditional organisations in the country. Known for his simplicity and great scholarship, Sri Somayaji is a symbol of all that is India's rich tradition.

SRI RAJA LAKSHMI FOUNDATION instituted the LAKSHMI RAJA VAIDIKA PURASKARAM in the year 1994 to coincide with the 60th birthday of Smt. Mahalakshmi Raja. The award carries a Citation, a Memento and a cash prize of Rs. 10,000/-.

RAJA LAKSHMI "RECOGNISE THE TEACHER" AWARD 1996

TO

SHRI PAPPU HANUMANTHA RAO

Head Master, Government High School, Tekkali
Srikakulam District

Sponsors : Dr. Rama K and Savithri Jonnada in memory of his grand father Jonnada Subba Rao.

'Recognise the Teacher' (G U R U V U N U G U R T H I N C H A N D I) Award consisting of Rs.10,000/- and a citation will be presented to Sri Pappu Hanumantha Rao at a function on November 19th, 1996, Under 'Recognize the Teacher award' instituted from this Year 1996.

As a reputed teacher for three decades and as Head Master of a Government High School, he has been rendering appreciable services to the field of education and teaching; in Srikakulam District.

Government of Andhra Pradsh honoured him with State 'Best Teacher Award'.

The Old Students Association of Sri Pappu Hanumantha Rao honoured him with a fund of Rs.40,000/-. In turn Sri Hanumantha Rao instituted a permenant fund and meritorious students are being given Scholarships; every year; with the returns of the funds.

Recognising his meritorcons services Sri Raja Lakshmi Foundation presents 'Recognise the Teacher' award for 1996 to Sri Pappu Hanumantha Rao; Sponsored by Dr. Jonnada family of New Jersey U S A.

## పాలింపుమా దేవదేవి

ఎస్. రాజ్యలక్ష్మి, మద్రాసు

దేవి క్రిందటి జన్మపు పాపమో
నా నోములలో లోపమో ఓ దేవీ ఓ మాతా

నీరూపము నా మదిలో నిలిపి
నీ నామము నే స్మరణను చేయ
చిత్తములోనే చింతన చేయ
సలకడలేని చంచల బుద్ధి
పరిపరి విధముల పరిగిడు చుండుట ||క్రిందటి||

సారములేని సంసారమనే
తీరము లేని నదిలో మునిగి
నేరములెన్నో మీరగ చేయుచు
నీదరి చేరే దారిని కానక
కూపములో పడి కుములు చుండుట ||క్రిందటి||

పార్వతి ఓ ... కైలాస వాసినీ కంజదళాయతాక్షి
కాలకంతుని రాణీ కాత్యాయనీ
పాహిమాం ... పాహిమాం ...

పాలింపుమా పార్వతి
ఓ దేవి ఓ దేవి ఓ దేవదేవీ || పాలింపు||

ఆలింపుమా శాంభవీ
మొరాలింపుమా శాంకరి
ఆలించి పాలించి లాలింపుమా పావనీ ... ||పాలింపు||

మాయతో నిండిన మానవ జన్మిది
చేసితి మేన్నో పాపము లిలలో
రేపటి కేమని ఎరుగకుండగ
మునిగి యుంటిమి ముచ్చటలో పడి
భవబంధములను బాపగ జేసి
చేర్చుము నీదరి చెందగ ముక్తి ||పాలింపు||

గౌరి జయహారతి శుభ హారతి
జననికి మన గౌరికి
పాతకంబులు పారద్రోలెడి
పార్వతికి పరమేశ్వరికి యిదె ||జయ||

దుష్టుడగు ఆ మహిషుని దుర్గవై దునిమితివని
ఓంకారపు ధ్వనులతో ఝూంకారము చేయుచు
జేజేలను ప్రణతులిడు
జగదీశ్వరికి పరమేశ్వరికి యిదే ||జయ||

హిమగిరీంద్రుని ఇంట వెలసి ఇందుధరుని జంట కలసి
ప్రథముడగు ఆ గణపతికి ప్రమథులలో ప్రథమస్థాన మొసగి
ముల్లోకము లేలెడి మూల కారణ శక్తికి
ముక్కంటుని రాణికి సకల మునిజన వందితకు యిదె ||జయ||

సరస్వతి వాణీ సదా పాహిమాం
ఓ నలువ రాణీ సదా పాహిమాం
కామితార్థములిచ్చు కల్ప వృక్షము నీవెగ
కరుణించి మాకార్య సిద్ధి కలిగించవే ||వాణీ||

శృతులకు ఆధార శృతివని నే వింటి
సారస్వతములకెల్ల సరస్వతి నీవెగ
భగవతి భారతి భారమనెంచకె
తలవాకిటను నిలచి విద్యల వెదజల్లవే
తల్లి శారద మాకార్య సిద్ధి కలిగించవే ||వాణీ||

### మనుమరాలు

నను మురిపించేటి నా మనుమరాలు
నను అలరించేటి మా లాస్యరూప

ఇన్ని నాళ్లుగ నేను ఎదురు చూచిన తాను
ఎదురుగా వచ్చినా యెదపైన వ్రాలేను
ఆకాశ మార్గానా నన్ను రప్పించింది
ఆనంద డోలికల నన్నూగ చేసింది ||నను||

అమ్మమ్మ వడిలోన ఆడుకుంటుంది
నానమ్మ కోసమై ఎదురు చూస్తుంది
తాతయ్య లిద్దరూ దీవించ రారండి
నిండు నూరేళ్లు వర్ధిల్ల మనుచు ||నను||

అమ్మనాన్నలకెంతొ గారాల పట్టి
అత్తకు మామకు ముద్దు మేనకోడలు
అక్కా అన్నలకు అందాల చెల్లి మా
అందరి కనుల ఆనంద వెల్లి ||నను||

Mrs. Rajyalakshmi is visiting her daughter, Sasikala Penumarthi, in Atlanta and celebrating the arrival of her grand daughter Lasya Rupa. The simplicity of her lyrics is typical of the devotional literature found particularly in the compositions of the classical music tradition. ---P.V.G.

# టేక్ ఇట్ ఈజీ

–దూపాటి శేషుకుమారాచార్యులు, Sarapaka, A.P.

'ఏమిటీ కథకు హెడ్డింగ్ పెట్టడం మరీను మరీ ఇ.టి.వి. లవి చూసి మరీ' అంది మా ఆవిడ చాలా కోపంగా 'మరీను' అన్నది. ఆవిడ ఊతపదం ప్రతిమాటకు ముందు చేరుస్తుంటుంది.

'ఏం లేదు ఏవిషయమైనా టేకిట్ ఈజీగ తీసుకోమన్నాడు మా గురువు' అన్నాను నవ్వుతూ!

'అసలు విషయం చెప్పి ఏడ్వండి' అంది మా ఆవిడ మరీ కోపంగా మూతి వంకరగా తిప్పుతూ. కోపంలో చాలా అందంగా ఉంటుంది.

'ఆ ఏంలేదు మరీను, మా బాసును ఫ్యామిలీతో సండే డిన్నరుకు పిలిచానుగా' అన్నాను బ్రహ్మానందంగా పోజుపెడ్తూ.

'పిలిచారా! మరీనూ ఎందుకు పిల్వరూ చేసి చచ్చేదాన్ని నేనొకదాన్ని ఉన్నానుగా' అన్నది మరీ కోపంగా. ముక్కు చీదడం తప్ప మిగిలిన కార్యక్రమం చేసింది.

అసలు నా గురించి, మా ఆవిడ గురించి చెప్పనే లేదు కదా! నేను భద్రాచలం కోఆపరేటివ్ బ్యాంకులో సూపరవైజరుగా 18 సం. ల బట్టి చేస్తున్నాను. నా పేరు శేషు. ఇకపోతే మా ఆవిడ గురించి చాలా రహస్యంగా చెప్తాను. విన్నదంటే ఆరోజు నాకు ఫుడ్ నిల్ అంతేకాదు ఆస్థి నష్టం కూడా! అంటే అదేనండి గిన్నెలు, చెంబులకు సొట్టలు వీలుంటే నా తలపైకూడ ఒకటో రెండో బొప్పిలు కూడా ఉంటాయి. అందుకే సీక్రెటు.

మా ఆవిడ పేరు దేవకి. మనస్సు మాత్రం వెన్నకన్న చల్లగా వుంటుంది. కానికోపంలో భద్రకాళి కూడ పని చేయలేదంటే ఇక ఆలోచించండి. చచ్చాను ఇదంతా మా ఆవిడకు మీరు చెప్తారేమో! సారీ చెప్పకండి కీప్ ఇట్ సీక్రెట్.

'సరే తప్పదు కదా!' అని ఒప్పించడానికి మ్యగ్రాండ్ ఫాదర్ దిగి వచ్చినంత పనయింది.

'నాదో రిక్వెస్టు' అన్నాను నేలకేసి చూస్తూ కళ్ళల్లోకి సూటిగా చూడలేక. ఎందుకంటే తర్వాత వచ్చే రిజల్టు తెల్సు కాబట్టు.

'ఏమిటీ?'అంది గద్దించినట్లుగా.

'ఆ ఏం లేదు కొంచెం శాంతం వహించాలి' అన్నాను.

'అంటే నాకు కోపం ఎక్కువని మిమ్మల్ని బాధ పెడ్తున్న రాక్షసినని చాటి చెప్పడమే మీ ధ్యేయమా?' అంది చిందులు త్రొక్కుతూ.

'సారీ అలా అని కాదు నా అభిప్రాయం. కొంచెం బాసు ఉన్నారు కదా అని ఏమన్నా అన్నా కాని టేకిట్ ఈజీ డోంట్ టేకిట్ సీరియస్' అన్నాను.

'ఒకే! కాని మరీను ఓ కండిషన్' అంది. 'ఊరుకున్నాను కదా అని మరీ రెచ్చి పోయి ఇష్టం వచ్చినట్లు అంటే మాత్రం ఊరుకోను. మూడు తప్పుల వరకే కన్సెషన్' అంది గోముగా నా బుగ్గపై చిటిక వేస్తూ శిశుపాలుని వంద తప్పులు కాస్తనన్న ప్రామిస్ చేసిన గోపాలకృష్ణుడు లాగ.

అసలే ఆడవాళ్ళు కోపం వస్తే రౌద్రరూపం దాల్చి చండిక, దుర్గలై పోతారు. అదే ప్రేమ ఒలకపోయడంతో అమ్మో నేను వర్ణించను, ఎందుకంటే ఇప్పటికే ఆడవాళ్ళకు నాపై కోపం వచ్చి వుంటుంది. నన్నొక రోజు మా ఫ్రెండ్ అడిగాడు నీవు ఇలాంటి కథలు వ్రాస్తున్నావు నీవు నటించే డ్రామాలలో కూడ గయ్యాళి భార్యకు సౌమ్య భర్త పాత్రలు వేస్తున్నావు నిజ జీవితంలో కూడ ఈ సమస్య వస్తే ఎలా పరిష్కరిస్తావని. దానికి ఎలాంటి సమస్యనైన ఈజీగా తీసుకొంటాను కాని సీరియస్‌గా తీసుకోను అన్నాను. కాని వాడన్నట్లు అపర దుర్గే దొరికింది.

సన్‌డే కోసం ఎదురు చూస్తున్న మాకు ఆదివారం రానే వచ్చింది. ఉదయం 7గం.కల్లా వచ్చేసాడు మా బాసు, వాళ్ళావిడ దుర్గ, ఇద్దరు పిల్లలు. తలుపు టకటక శబ్దం అయ్యింది. నేనింకా మంచం దిగ లేదు, సన్‌డే కదా! మా ఆవిడ తలుపు తీసింది.

'రండన్నయ్యగారూ కూర్చోండి' అంది మా ఆవిడ.

'లేవలేదా వీడు అంతేనమ్మా ఒట్టి సోమరిపోతు' అన్నాడు బాసు.

అసలు మా బాసు గురించి కూడ నాల్గు ముక్కలు చెప్పాలి మీకు. ఆయన పేరు పరమేశ్వరరావు. ఆయన స్వస్థలం రాజమండ్రి. ఇకపోతే వాళ్ళావిడ దుర్గ, ఆవిడది రాజమండ్రి. ఇక పిల్లలు నిమ్మి, జిమ్మిలు. అవి సినిమాలు చూసి ముద్దుగా పిలుచుకొనే ముద్దు పేర్లు. వాళ్ళు పిల్లలు కాదండి, అల్లరిలో తోక లేని కోతులు. వస్తువులు పాడు చేయడంలో అందె వేసిన చేయి. వాటిని పాడు చేయడంలో తరతమ బేధాలు చూపరు. మా బాసును ఎవరన్నా డిన్నరుకు పిలిస్తే చాలు ఉదయం కాఫీ, టిఫిన్ల దగ్గర నుండి సాయంత్రం కాఫీ, టిఫిన్లు ముగించుకొని వెళ్ళడం అలాంటి అపర పినాసి చక్రవర్తి సార్వ భౌముడు.

నేను లేచి ముందర గదిలోకి వచ్చాను. 'గుడ్‌మార్నింగ్ సార్ ఎంతసేపైంది వచ్చి' అంటూ విష్ చేస్తూ.

'ఇప్పుడే నాయన ఒన్లీ 10 మినిట్స్.' అంటూ కాశీనాధుని పోజు పెడ్తూ.

ఇక మొదలు అయ్యాయండి నా కష్టాలు. మొహం కడుక్కొని వచ్చాను. మా ఆవిడ అందించిన బ్రూక్‌బాండ్ గ్రీన్ లేబుల్ కాఫీ త్రాగాను. కూరలు ఏం తేవాలని అడిగాను.

'నన్నడుగుతారేమిటీ, వాళ్ళేం తింటారో నాకెలా తెలుస్తుంది' అన్నది చిన్నగా.

'అదీ పాయింటే మీరేం కూరలు తింటారని ఎట్లా అడగడం?'

గబగబ ప్యాంటు, షర్టు వేసుకొని బయటకు వెళ్ళాను. ఏ కూరలు ఉంటే అవి తెచ్చి పడేద్దామని. అరగంటలో కూరలు వంకాయలు, బీరకాయలు, దోసకాయలు తెచ్చి పడేసాను. వంటింట్లో మా ఆవిడకి సాయం చేద్దామని బాసిణీ కూడ వెళ్ళింది. సారీ బాసిణీ అంటే బాస్‌గారి భార్య అని అర్థం.

'ఏమేవ్ కాస్త కాఫీ ఇవ్వు' అన్నాను ముందర గదిలోంచి

'ఆ వస్తున్నాను' అంది దేవకి. మనసులో మాత్రంఛీఛీ కాఫీ ఎన్ని సార్లు త్రాగుతారు ఈయన! పెట్టించే వాళ్ళుంటే సరి.

కాఫీ తెచ్చిచ్చింది. మా ఆఫీసరుగారు ఆ కబుర్లు, ఈ కబుర్లతో మధ్యాహ్నం ఒంటిగంట వరకు గడిపారు. ఈ లోపులో నిమ్మి, గమ్మిలు సారి జిమ్మిలు మా ఇంట్లో మా ఆవిడ ముచ్చట పడి కొనుక్కొన్న బొమ్మలను పగల గొట్టారు. కొన్ని జేబుల్లో కుక్కుకున్నారు. వాళ్ళ అవతారం చూడాలి చిన్నసైజు రాక్షసులుగా ఉన్నారు. అక్కడ వున్న కాటుకను మీసాలలాగ పెట్టుకొన్నారు.

'అమ్మ మలేమో అన్నయ్య నా బొమ్మ లాక్కున్నాడే' అన్నాడు జిమ్మి.

'అలాగే ఇచ్చేయమ్మా బాబీ ఏమిటి అల్లరి మీ నాన్నలాగ' అంది దుర్గ.

'పోనీండి పిల్లలు కదా! ఆడుకోనీయండి' అన్నాను నవ్వుతూ పైకి. బొమ్మలు పాడు చేసారనే బాధొక పక్క. మా ఆవిడను ఓరగా చూసాను.

'వాళ్ళను వెళ్ళనీయండి మీ పని చెప్తాను' అన్నట్లు ఉరిమి చూసి చేతిలో ఒకటిని చూపింది. అంతే అయిపోయింది నా బ్రతుకు బస్టాండు అయ్యిందనుకొన్నాను.
నేను మాత్రం మా ఆవిడను చూసి ఆ! అని నాలిక వంకరగా తిప్పాను.
చూస్తాను ఇంకా టైం వుందిగా అంది.
'అన్నయ్యగారూ భోజనాలు చేస్తారా ' అని అడిగింది మా ఆవిడ.
'ఒ దానిదేముంది, అందరం కల్సి కూచుందాం' అన్నాడు.

మా బాసుకు చాలా ఆనందం వేసింది నేను డిన్నరుకు పిల్వటం వలన చచ్చు పడిపోయిన నాలిక రుచులు తెలియకుండా పోయిన ఇంట్లో వంటకాలకు బదులు రుచికరమైన వంట తినొచ్చునని.
'ముందు మీరు తినండి మేం తర్వాత భోంచేస్తాం' అన్నాను.
'ఫర్వాలేదు మీరు కూర్చోండి నేను వదినగారు తర్వాత తింటాం'అంది.
'సర్లే పెట్టి ఏడువు' అన్నాను గొప్పగా.

కంచాలలో వడ్డించింది. కూర వేసింది. అత్తగారిచ్చిన ఆవకాయ వేసింది. చింతకాయ పచ్చడి, కమ్మటి నెయ్యి వేసింది. మా బాసు మాత్రం లొట్టలు వేసుకుంటూ లాగిస్తున్నాడు. నేను మాత్రం నెమ్మదిగా తింటున్నాను.
'అమ్మా సాంబారూ, చారూ' అని నసిగాడు.
'ఏమే సాంబారు తీసుకురా ఎంతసేపు' అన్నాను రెచ్చిపోయి, అది మూడో తప్పని తెలియక.
'తెస్తున్నానండి' అంది కోపంగా. అప్పుడు గుర్తుకు వచ్చింది నేను చేసిన తప్పు. అయిపోయింది నా పని అనుకున్నాను.
సాంబారు గిన్నె తెచ్చి విసురుగా పెట్టి నెట్టింది. ఒక్కసారిగా అది గిన్నె ఒలికి మా బాసు మీద, నా మీద పడింది. దాంతో ఆయన నివ్వెర పోయి చూసాడు.

'సారీ అండి మీ మీద పడిందా?' అన్నది ఒక పక్క చిరునవ్వు, కోపం మేళవించి.
'పర్వా లేదమ్మా నీవు కాబట్టి సగమే పోసావు. అదే మా ఆవిడ అయితే మొహాన పోసేది. ఎంతైనా శేషూ యూ ఆర్ లక్కీ'అన్నాడు బాధపడ్తూ.
'ఛీఛీ నామీద కోపం వుంటే నాపై చూపించాలి కాని మా బాసు మీద చూపిస్తావా చూడు నిన్నేం చేస్తానో ' అని కంచం తీసి తలమీద గుమ్మరించాను.
'నా మీద అన్నం పోస్తారా! తలంబ్రాలు పోసినట్లు చూస్తా మీ అంతం చూస్తా' అంది ఉగ్ర రూపం దాలుస్తూ.
'వద్దు వద్దు నన్నేం చెయ్యకు' అంటూ అరుస్తున్న నన్ను ఏమైందండి ఏమండి! ఏమిటా పిచ్చి అరుపులు అని తట్టి లేపింది మా ఆవిడ. కళ్ళు తెరిచిన నాకు నేనెక్కడ ఏ పరిస్థితులలో ఉన్నది అర్థమైంది. ఇదంతా కలేనా అని ఆశ్చర్యపోయాను. మా ఆవిడను అమ్మా అంత కోపంలో చూసిన నాకు వణుకు పుట్టింది.
'ఏంటండి ఏమైంది మీకు?' అంది మళ్ళీ.

తేరుకొని జరిగిందంతా చెప్పాను. ముసి ముసి నవ్వులు నవ్వుకొంటూ టేకిట్ ఈజీ అన్నది. ఈ కథ చదివే వాళ్ళూ, విన్నవాళ్ళూ చాలా టేకిట్ ఈజీ.

### *ADVERTISEMENT DONATIONS*

**INSIDE:** **Full page: $300 per year**
**Half page: $175 per year**
**Quarter page: $100 per year**

**Please call the editor, for cover ads.**

**We can prorate the amount for less than a year ads. Please call for information.**


తెలుగు వారికి ప్రత్యేకంగా
తెలుగులోనే సంప్రదింపులు

# TASNEEM, M.D.,

PEDIATRICS

Infants, Children and Adolescents

**Office Hours By Appointment**

**136-30 Sanford Avenue, Suite B**
**Flushing, NY 11355**

**(718) 358-3100**

# VIJAYA CORALS

CORALS/PINK CORALS,JADES,PEARLS

*AMERICAN DIAMONDS,RUBIES,SAFFIRES,EMERALDS*
*TURQUOISE,TIGER EYE,HEMATITE,GARNETS*
CORAL ROSES,JADE LEAVES
GRADUATED CULTURED PEARL NECKLACES
*OTHER COSTUME JEWELRY*

AT DISCOUNT PRICES

CALL VIJAYA
BY APPOINTMENT ONLY
MAIL ORDERS ACCEPTED
(718) 523-4022

# Arya International Communications Corporation

ARYA COM ™

# Call India 59¢ Per Minute

**24 Hours / 7 Days a Week**

**$ 100 Prepaid Calling Card**

**ANY TIME / ANY DAY**

- *No Switching* • *No Monthly Fee*
- *No Minimum Usage Required*
- *Call From Any Phone To Any Number In INDIA*

Make check for $ 100 payable to **ARYA COMMUNICATIONS** and mail to the address below:

## *ARYA INTERNATIONAL COMMUNICATIONS CORP.*

261 Central Avenue, Jersey City, NJ 07307

Tel: (201) 792-9600 • Fax: (201) 792-9659

# 1-800-746-3920

*Wanted: Agents/Distributors*

**MAJOR MERGE OF THE TWO LEADING COMPANIES**

*Mr. SRINIVAS POLAVARAPU*
**PACIFIC CONTRACTS, INC.**
*PARSIPPANY, NEW JERSEY*

&

*Mr. VISHNU DEVNANI*
**INT'L TEL. & COMMUNICATIONS**
*JERSEY CITY, NEW JERSEY*

# అమెరికా జీవితం

మెరికలాంటి వాలకం
మెలగడానికి కీలకం
అమెరికా జీవితం
ఒ! కూనలమ్మ!

కారులన్ని కాళ్ళు
ఫోనులన్ని నోళ్ళు
టీ.వి.లన్ని కళ్ళు
ఒ! కూనలమ్మ!

చలివేస్తే హీటరు
తడిసొస్తే డ్రయ్యరు
ఎండితే హ్యూమిడిఫయ్యరు
ఒ! కూనలమ్మ!

యంత్రాలే జీవితం
జీవనమే యాంత్రికం
తత్వాలే తాంత్రికం
ఒ! కూనలమ్మ!

అధిక ఆంగ్లపు తెలుగు
అతి దివ్యంగా వెలుగు
లేక అర్థం తొలగు
ఒ! కూనలమ్మ!

సమ్మరంటే తోటపని
వింటరంటే మంచుగని
ఫాలంతా ఆకుధ్వని
ఒ! కూనలమ్మ!

అన్నాచురాలిటీ
దానిదే మెజారిటీ
ఇదేలే రియాలిటీ
ఒ! కూనలమ్మ!

వాచకమే ప్రధానం
డాంబికమే విధానం
పనికిరానిదే నిదానం
ఒ! కూనలమ్మ!

జాబ్‌లోన పోజు
కొట్టకుంటే రోజు
జీవితమే క్లోజు
ఒ! కూనలమ్మ!

పైన నవ్వు కోటు
మాటలెంతో స్వీటు
అనుభూతి మాత్రం లోటు
ఒ! కూనలమ్మ!

పార్కింగ్ లేని కారు
యాక్టింగ్ రాని నోరు
పనికి రావు బోరు
ఒ! కూనలమ్మ!

దాహమేస్తే కోక్
ఆకలేస్తే కేక్
విసుగుపుడ్తే వాక్
ఒ! కూనలమ్మ!

తుడుచుకునే టిష్యూ
చేయకుంటే ఇష్యూ
ఎనీబడి మే క్రష్‌యూ
ఒ! కూనలమ్మ!

కొనాలంటే 'సేలు'
కలిగిస్తుంది వీలు
తెలుసుకుంటే మేలు
ఒ! కూనలమ్మ!

లేక ఇన్సూరెన్సు
లేదు దేనికీ సెన్సు
ఇదే లైఫ్ సైన్సు
ఒ! కూనలమ్మ!

స్పీడు తెచ్చే టిక్కట్లు
ఇన్సూరెన్సుకు యిక్కట్లు
దానికి లేదు ఎగ్జిట్లు
ఒ! కూనలమ్మ!

ఇన్‌కమ్ కి క్లైమాక్సు
తలుచుకుంటే టాక్సు
కాలేరు రిలాక్సు
ఒ! కూనలమ్మ!

మస్ట్ బేబీ సిట్టర్
ఉంటే ఇన్‌కమ్ కట్టర్
లేక బ్రతుకు బిట్టర్
ఒ! కూనలమ్మ!

అప్పులేక యున్న
జీవితమే సున్న
ఉన్నవాడె మిన్న
ఒ! కూనలమ్మ!

అబల కాదు కొమ్మ
ఆడించ గల గుమ్మ
తెలియకుంటె కర్మ
ఒ! కూనలమ్మ!

**చివరగా-----**
అనిపించుకో స్మార్ట్
అన్నిటికదే స్టార్ట్
అంతిమ ఘట్టం కోర్ట్
ఒ! కూనలమ్మ!

–విస్సావఝల ప్రభాకర్
**Woodside, NY**

*With Best Compliments from* **THOGA VISWAM**

# Viswam Financial Services

Financial Strategies for the 90's

- **Business** ✦ **Executive**
- **Professional** ✦ **Personal**

**Compensation**
**Benefit**
**Investment**
**College Funding**
**Pre-Retirement**
**Estate**
**Planning**

## VISWAM FINANCIAL SERVICES

25 Mechanic St.
Red Bank, NJ 07701
☎ (908) 530-9312

826 Inman Ave.
Edison, NJ 08820,
☎ (908) 396-4860

Our *Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer) quality PROFESSIONAL, FINANCIAL, INVESTMENT AND INSURANCE SERVICES.

We are associated with the NORTHWESTERN MUTUAL LIFE and a large number of other *Quality* Insurance carriers and Investment Firms.

### INSURANCE PRODUCTS

- Life Insurance
- Insured Savings Plan
- Disability Income Plan
- Children's Education Plan
- Health Insurance Plan
- Visitors' Medical Insurance

### RETIREMENT PLANS

- IRA and Keogh Plans
- Pension Plan
- Profit Sharing Plan
- 401(k) Plan
- Funding Options - Securities and CDs

### INVESTMENT PRODUCTS

- Stocks, Bonds, Mutual Funds
- C.Ds, Money Market Funds, Zero Coupon Bonds

### ANNUITIES

- Fixed & Variable

You can call us with complete confidence that you are getting the best.
Our mission is to enhance the overall financial well-being of our clients.

# అపూర్వానుభవం

–జి.వి.ఆర్.కె.శర్మ, Boston, Ma

నేను మనదేశంలోనూ, యిక్కడాఅష్టావధానాలు చూసేను, కాని శతావధానం చూసేఅవకాశం కలగలేదు. ఈ మధ్య (సెప్టెంబరు 7)న నానుయెట్ (న్యూయార్క్)లో జరిగిన శ్రీమాడుగుల నాగఫణిశర్మగారి ఆంధ్ర సంస్కృత శతావధానం ఆ లోటు తీర్చింది.

శతావధానం రమారమి 14 గంటలు (ఉదయం 10 మొదలుకొని రాత్రి 12 గంటల వరకూ) నిర్విరామంగా గడిచింది. ఒక గంట మధ్యాహ్నం భోజనాలకీ, మరో గంట రాత్రి భోజనాలకీ మినహాయిస్తే. కాలాభావం చేత దత్తపది, సమస్యాపూరణం, వ్యస్తాక్షరి, వర్ణన, ఆశువు, ప్రశ్నకు పాట, అప్రస్తుత ప్రసంగం వీటితోనే అవధానం జరిగింది. నిర్వాహకులు, పృచ్ఛకులు, ప్రేక్షకులు ఎంతో శ్రద్ధాసక్తులు చూపించి, కార్యక్రమం సక్రమంగా జరిపించారు.

ఇక అవధాని శ్రీశర్మగారిని గురించి వివరంగా వ్రాయనక్కర్లేదు. అనేక అష్ట, శత, ద్విశత, సహస్రావధానాలు చేసిన ఆయన జగద్విఖ్యాతులు. ఈ శతావధానం ఆయనకు 'నల్లేరు పై బండినడక'. అవధానమంతా హృదయంగమంగా నడిచి, అన్నిగంటలు కూర్చున్నా విసుగు పుట్టలేదు. అవధానానికి రాలేకపోయినవారు ఒక మహదవకాశాన్నీ, ఒక అపూర్వానుభవాన్నీ కోల్పోయారని చెప్పక తప్పదు.

ఈ శతావధాన మృష్టాన్న భోజనంలో స్థాలీపులాక న్యాయంగా కొన్ని 'రుచ్యమైన పదార్థాలు':

దత్తపదిలో అమెరికా, జపాను, లండన్, ఇటలీ పదాలతో వరూధినీ ప్రవరాఖ్యుల సంభాషణ.

అలరున్ జారు జిగిన్ బిగిన్ హొయల డాలండన్ పిసాళించు నీ  
లలితన్ పొందిన పుణ్యమే అమరికల్యాణంబులే కల్గునో  
లలనా! నేను జపానురక్తుడ; కథాలావణ్యమై గేహమం  
దలఘు శ్రీత్రితయాగ్ని మండు; నిటల లీలాలాపముల్ ధర్మమే  
(ఇక్కడ ప్రవరునిచేత 'నో' అని కూడా అనిపించారు!)

సమస్యాభరణాలలో మణిహారమనదగిన సంస్కృత సమస్య 'మా సతీమానచోరః'. స్థూలంగా చూస్తే ఈ సమస్యకు అర్థం 'లక్ష్మీదేవి మానమును హరించినవాడు (విష్ణుమూర్తి)' అని. కాని పరిశీలించి చూస్తే ఇది ఒక సమస్యలో మరొక సమస్య ఇమిడి ఉన్న 7 సమస్యల విచిత్ర సమాహారం. దీనిలోని ఒక్కొక్క అక్షరాన్ని చివరి అక్షరం (రః) తో కలిపితే ఏర్పడే పదాల్ని ఒక్కొక్క సమస్యగా పరిగణించి, పూరించాలి. చివరి అక్షరం రః 'మాసతీ మాన చోరః' లోని మొదటి అక్షరంతో కలిపితే 'మారః', రెండవ అక్షరంతో కలిపితే 'సరః', మూడవ అక్షరంతో కలిపితే 'తీరః', నాల్గవ అక్షరంతో కలిపితే మళ్ళీ 'మారః', ఐదవ అక్షరంతో కలిపితే 'నరః', ఆరవ అక్షరంతో కలిపితే 'చోరః', అంటే 'మా సతీ మానచోరః', ఏడు సమస్యల సమాఖ్య అన్నమాట. దీన్ని శ్రీశర్మగారు మందాక్రాంతలో అద్భుతంగా పూరించారు.

కోసౌ దగ్ధః గిరిజవిభునా[1]మానసస్యాపరోర్థః[2]  
తీరస్త్యైవం కిమధ వచనం పుంసి[3] కోసౌ శివారిః[4]  
కః కర్ణారిః[5] కథమపి హరిః గోకుల శ్రీనివాసే[6]  
లక్ష్మీనాథః భవతి భగవాన్ మాసతీ మానచోరః[7]

(1–మారః, 2–సరః, 3–తీరః, 4–మారః, 5–నరః, 6–చోరః, 7–లక్ష్మీనాథః... మాసతీమానచోరః అని చూడవచ్చు.)

తెలుగు సమస్యలలో చక్కనిది.. 'కాళ్ళకు కళ్ళు వచ్చెననగా మరి రాతికి కాళ్ళు వచ్చెడిన్.' చూడగానే ఇది అహల్యా శాప విమోచనానికి సంబంధించినదని తెలుస్తూనే ఉన్నది. కాని క్లిష్టమైన ప్రాస 'ళ్ళ' తో ఉన్న ఈ సమస్యని మనోరంజకంగా పూరించి, అవధానంలో కూడా అందమైన, అర్థవంతమైన కవిత సాధ్యమని మరోసారి చూపించారు శ్రీశర్మగారు.

త్రుళ్ళిన కోర్కెతో వయసు తొందర దొంతరతో గతించె నా  
త్రెళ్ళిన జీవితంబు, భవదీయ పదంబిది సోకగా ప్రభూ!  
భళ్ళున తెల్లవారినది, పాపము శాపము వోయె రామ! నీ  
కాళ్ళకు కళ్ళు వచ్చెననగా మరి రాతికి కాళ్ళు వచ్చెడిన్.

ధారణ సమయంలో ఈ పద్యమంతా చెప్తూ శ్రీశర్మగారు ఇది చక్కగా కుదిరినదనీ, కాకినాడ అవధానంలోని ఇటువంటి పద్యాన్ని జ్ఞప్తికి తెస్తున్నదనీ అన్నారు. ఆ పద్యం (సమస్య: 'తాటక! పూజ్యురాలవని తాపసులెల్లరు కొల్చి రయ్యెడన్')

నేటికి రామదర్శనము నీవలనన్ లభియించె మాకు నా  
హాటక గర్భులేఖనములందములై ఫలియించె మాయెడన్  
చేటును బొంది నీవు రఘునాయకు సేవ ఘటింప జేసితో  
తాటక! పూజ్యురాలవని తాపసులెల్లరు కొల్చిరయ్యెడన్

(కాని నా ఉద్దేశ్యంలో కాకినాడ పద్యం కన్న బాగున్నది నానుయెట్ పద్యం.)

వర్ణనలలో మనుచరిత్రలోని 'ఈయాదేశంబననేల' పద్యపు తీరులో అమెరికా పర్యటన:

'..హ్యూష్టన్ అష్టావధానమే మొదలుగా నుంకించి కాల్ఫోర్నియన్... 'అని ఎత్తుకొని శ్రీశర్మగారు ' ... చూశారా, హ్యూష్టన్ ఉత్సాహంలో క్లిష్టమైన ప్రాస పడింది ...' అంటూనే తడుముకోకుండా వెంటనే –

'ఆష్టిన్, డాన్విలు నా షికాగొ నగరీ వ్యాప్తిన్ కొలంబస్ సిటిన్
దృష్టిన్నిల్పితి నోక్లహోమ యనగా దీప్తాంక లాసంజెలిస్
స్పష్టంబియ్యది యేల నీ అమెరికా సర్వం సహన్ చూచితిన్...'

అని పూర్తి చేశారు.

ఆశువుగా తనగురించి(వేరే) చెప్పుకొన్న 'తెలివే తెలుగైనవాడ తెలగాణ్యుండన్' అన్న పాదం తిరుపతి శాస్త్రిగారి 'వెలనాటినవాడ కవితకు వెలనాటివాడ 'అన్న కందాన్ని గుర్తు చేస్తుంది. అందుకే న్యూయార్క్‌లో చెప్పిన

'నూరేండ్ల పిమ్మటైనన్
తారకముగ వేయి యేండ్ల తరువాతైనన్
సారస్రేయ వధానిగ
బేరైగుర్తుంచుకొనగ దృష్టినిలిపెదన్'

అన్నది తప్పక నెరవేరుతుంది.

వ్యస్తాక్షరిలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్న బాలబాలికల సమస్యలను శర్మగారు సునాయాసంగా పూర్తి చేశారు.

మీప్రశ్నకు నా పాట లలో వృద్ధదంపతుల అనుభవాల్ని తేలిక పదాల్లో హృద్యంగా వర్ణించారు.

' ... వాడిన వీడిన నిన్నటి పూవుల
నేటికి గుచ్చిన మాల
అది అనుభవముల తొలిమేలా
నాటి పరిమళ తళతళకన్నా
నేటి సువాసన తలపులు మిన్న
తనువుల తపనలు ఆనాడు
తలపుల తపసులు ఈనాడు... '

అప్రస్తుత ప్రాసంగికులు శ్రీవంగూరి చిట్టెంరాజు, శ్రీఅప్పాజోస్యుల సత్యనారాయణగార్ల చెణుకులకు శ్రీశర్మగారు సందర్భోచితంగా సమాధానాలు చెప్పి, అప్పుడప్పుడు చమత్కార బాణాలను వారి మీదికే వేశారు. ఉదాహరణకు

అప్ర।। ప్రసం।।' మన శతకాల్లో మకుటాలు (' దాశరథీ కరుణా పయోనిధీ',' సుమతీ ' యిత్యాదులు) పద్యానికి చివరనెందు కుంటాయండి – మకుటం కిరీటం మొదటనుండాలి గదా!

అవ।।' సరస్వతీదేవి పాదాంతమందున కాకపోతే కవి మకుటం ఇంకెక్కడుంటుంది?'

అప్ర।। ప్రసం।।' ఒక స్కూళ్ళ యిన్స్పెక్టరు (DEO) వచ్చి క్లాసును పరీక్షిస్తూ, ' What is India's national bird? అని అడిగితే, క్లాసుమేష్టారు తన పక్కనే నిద్రపోతూన్న కుర్రాణ్ణి లేపడానికి వాడి జుట్టు ష్టటుకొని లాగితే వాడు అరిచాడుట. వెంటనే DEO 'correct' అన్నాడట. కుర్రాడు ఏమని అని ఉంటాడవధానిగారూ?

అవ।। 'ఏముందీ,' 'పీకకు పీకకు ' (peacock) అని అరిచి ఉంటాడు.'

పైన రుచి చూపించినవి శతావధాన యిక్షుసముద్రం లోని కొన్ని మధురానుభువులు మాత్రమే. వర్ణనల్లో ఆనాటి సభను వర్ణిస్తూ వారు చెప్పినట్లు:

సర్వాత్మనా ప్రథమ మద్భుత మప్రమేయం
శ్రీమత్కవి ప్రవర పండిత సన్నివిష్టా
న్యూయార్కు దివ్యనగరీ చిరపుణ్యరాశిః
జీయాచ్చ దివ్య అవధాన కలాసహస్రైః।।

ప్రప్రథమ అమెరికా ఆంధ్ర సంస్కృత శతావధాన సభ శ్రీనాగఫణిశర్మగారి విద్వద్యుతి చ్ఛటా వైభవంతో దిగ్విజయంగా పూర్తయింది. ఈ గురుతర బాధ్యతను చేపట్టి, అహోరాత్రాలు కృషిచేసి, ఒక రోజులో శతావధాన పరిసమాప్తి సాధ్యమని నిరూపించిన శ్రీచిట్టి రాధాకృష్ణమూర్తి, శ్రీకాశీనాధుని మహేశ్వర ప్రసాద్, వారి కుటుంబాలు, వారికి అన్ని విధాలా సహకరించిన టి.ఎల్.సి.యే. (న్యూయార్క్), టి.ఎఫ్.ఏ.ఎస్ (న్యూజెర్సీ) కార్య నిర్వాహకులు, వారి కుటుంబ సభ్యులు, ధారాళంగా విరాళాలిచ్చి ప్రోత్సహించిన సాహితీ ప్రియులు ఎంతైనా అభినందనీయులు. అమెరికా ఆంధ్రుల సాంస్కృతిక చరిత్రలో యిది మరువరాని ఘట్టం.

# పాపం నరసింహం

– బేతనపల్లి బోస్, **Fairlawn, NJ**

New York, Aug. 10, '95

చిన్ననాటి చెలికాడు, మిత్రుడు అయిన విశ్వంకు,

ప్రేమతో నరసింహం వ్రాయునది. ఉభయ కుశలోపరి. నీవు వ్రాసిన వుత్తరం జేరింది. ఈ దేశంలో నాకు ఎంతమంది స్నేహితులు వున్నా, నీ దగ్గర వున్న ఆత్మీయత గాని, మనసు విప్పి కష్టసుఖాలు చర్చించుకొనే చొరవ గాని లేవు. కారణం చెప్పనవసరం లేదనుకొంటాను. ఈ స్పీడ్ దేశంలో, జీవితం పరుగుపందెం లాంటిది. ఎవరి సమస్యలతో వారు, ఎవరి పనులతో వారు కాలంతో పరుగులు తీస్తూవుంటారు. పరుగులోనే' హాయ్' పరుగుతోనే 'బై'. అలాంటి మనుష్యులతో నిదానంగా మాట్లాడే అవకాశం లేదు. సమస్యకు జవాబు రాదు. ఎవరి జీవితం వారిది.

బహుశా, అందుకే ఈ నాటికీ మనం ప్రాణ స్నేహితుల్లా వుండగలుగుతున్నాము. డబ్బుకంటే, ప్రేమ, అభిమానం విలువైనవి అన్నట్లు మీ పిన్నమ్మ కూతురు శాంతను పెళ్ళి చేసుకొని మన మిత్రుత్వాన్ని బంధంగా మార్చుకొన్నాము.

నా ఫార్మసీ బిసినెస్ బాగా సాగుతుందా? అని ప్రశ్నించావు. నీ వుత్తరంలో. ఏం చెప్పమంటావు? HMOs అనే తుఫాను పడమర పసిఫిక్ మహాసముద్ర తీరం నుండి, తూర్పున అట్లాంటిక్ మహాసముద్ర తీరం నుండి, రెండువైపులా అడకత్తెరలో పోక చెక్కను నొక్కిమట్లుగా తడి బట్టను రెండు చేతులతో పిండి అవతల పారేసినట్లుగా, మెడికల్ ఫీల్డుని కంట్రోలు చేసుకు వస్తున్నారు. దాని ఫలితంగా దేశం మొత్తంమీద వారానికి ఒక హాస్పిటల్ మూత పడిపోతుంది. డాక్టర్సుకి రాబడి తగ్గిపోతుంది. ఉద్యోగస్తులకు ఇంక్రిమెంట్సు లేవు. ఉన్న వుద్యోగాలకు దిక్కు లేదు. నిరుద్యోగం పెరుగుతుంది. అందరి ఆదాయం తగ్గుతుంది. HMO తుఫాను ముగిసే నాటికి నా బిసినెస్ మూల పడిపోవచ్చు. చచ్చినవాళ్ళు చావగా మిగతా వాళ్ళకు మోకాళ్ళోతు కూడు అన్నాట్ట బ్రహ్మంగారు!

గొర్రె తోక బెత్తెడు అన్నది నిజం. మనిషి ఏదేశంలో వున్నా అలాంటి జీవితాలు సాగించే వాళ్ళు కో కొల్లలుగా వున్నారు. అందులో నేనూ వకడిని. ఎప్పుడూ వకటే భయం. బ్రతుకు భయం. ఇంత బ్రతుకూ బ్రతికి ఇంటి వెనకాల చచ్చినట్లు, పూలమ్మిన చోటనే కట్టెలమ్మి నట్లు, ఉన్న యిల్లు అమ్మి అపార్టమెంటులోకి మారడం మళ్ళీ ఉద్యోగం వెతుక్కోవడం తలుచుకుంటేనే భయంగా వుందిరా, విశ్వం.

కాలం మారుతుంది. భూగోళం మీద 24 టైమింగు జోన్సు వున్నాయి. ఒక జోన్ నుండి మరో జోన్ లోకి వెళ్ళినప్పుడల్లా టైమ్ మారుతూనే వుంది. అదే సూర్యుడు. అదే చంద్రుడు. పాత రాతియుగంలో మనిషి కొండ గుహల్లో వుంటే, నేటి మనిషి ఆ కొండరాళ్ళను మార్చుకోగా మలచుకొని మనుగడ చేస్తున్నాడు. అప్పుడు కాల్చుకొని తింటే, ఇప్పుడు మరీ, మసాలా తగిలించి తింటున్నాడు. వెనక్కి తిరిగి చూస్తే మనిషి తెలివిలో ఎంత అభివృద్ధి సాధించాడో స్వార్థంలో అంతకు మించి ఎదిగిపోయాడు. రంగు రంగులానే వుంది దిక్కు మారి పోయిందన్నట్లు, మనిషి మనిషిలాగే వున్నాడు, బుద్ధి మారి పోతూనే వుంది. అవసరాలను బట్టి, పరిస్థితులను బట్టి, నేనూ మారక తప్పడం లేదురా. నాకు చావాలని లేదురా విశ్వం.

మనిషి వీక్‌నెస్ తెలుసుకొని కెసినోస్ డబ్బులు చేసుకొంటున్నాయి. లిక్కరు షాపులు డబ్బులు చేసుకొంటున్నాయి. డ్రగ్సు అమ్మి డబ్బులు చేసుకొంటున్నారు. కంపెనీలు పెట్టి డబ్బులు చేసుకొంటున్నారు. అమెరికా అల్లుడు అన్న గొప్పకోసం, "సూడో ప్రస్టేజి' కోసం ప్రాకులాడే వాళ్ళతో నేను డబ్బు చేసుకోవాలన్నదే నా ఆశ. కట్నాలూ, కానుకలూ, లాంఛనాలూ విపరీతంగా పెరిగి పోతున్నాయి ఈ రోజుల్లో. ఏ తల మాసినవాడైనా లక్షల్లో కట్నం ఇచ్చి భర్తల్ని కొంటున్నారు. ఏ తల మాసిన వాడికే అంత డబ్బు ఇస్తే, కాస్త తల నెరిసిన అమెరికా అల్లుడికి ఇంకా ఎక్కువే ఇస్తారు. అమెరికా అల్లుడు అన్న క్రేజ్ వున్న మనిషి నన్ను కొనకా మానడు, నా భావి జీవితానికి రెడ్ కార్పెట్ వెయ్యకా మానడు. అది నా ఊహ, ఆశ.

ఒరేయ్ విశ్వం, నా ఆలోచన నీకు తెలిసింది కదా. అవును, నేను మళ్ళీ పెళ్ళి చేసుకొంటే, నా మనస్సుకు దారి దొరుకుతుందని నమ్ముతున్నాను. సూటిగా చెప్పాను. అబద్ధం లేదు. దాపరికం లేదు. ఎవరికీ అన్యాయం లేదు. అర్థం చేసుకొని, ఈ క్రింది విధంగా పెళ్ళి ప్రకటన చేయించ గలవు.

జవాబు కోసం ఎదురు చూస్తూ...

మిత్రుడు, నరసింహం

పేరు: నరసింహం. పేరులోనే సింహం. పూర్తిగా నరుణ్ణే. నమ్మండి.

ఎత్తు: 5' 10 అమెరికన్స్ తో పోల్చదగ్గ ఎత్తు.

బరువు: 150 పౌ. అమెరికాలో ఏపుగా పెరిగి కాలేజీకి వెళ్తున్న ఏ కుర్రాడు అయినా వుండే బరువు.

వయస్సు: 50 సం. ఇండియాలో 40 సం. వయస్సు గలవాడివి చూస్తే మీకు కన్పించేది డొక్కు పోయిన ముఖం, ఒడలి పోయిన శరీరం, భారంతో వంగి పోయిన నడుం, జీవం లేని నవ్వు, సారం తీసేసిన చెరుకు గడలా, రాదర్ పిప్పిలా కన్పిస్తాడు. నేను పేరుకే ఫిఫ్టీ. నన్ను చూచి లొట్ట లెయ్యక పోతే ఒట్టు! అందుకే 'you got to see to believe it' అన్నారు.

జుత్తు: ఎంతో ఒత్తు. Salt and pepper combination. Symbol for maturity అనుకోండి. Oil రాసే అలవాటు లేక అలా అయ్యింది. అంతే.

దృష్టి: పగలు 20/20. రాత్రిళ్ళు key hole ఎప్పుడూ మిస్ కాలేదు.

ముక్కు: సూది. ముక్కుకు సూటిగా పోవడమే అన్నమాట. తిండి రుచితో పాటు, డబ్బు వాసన కూడా పసి కట్టేస్తుంది.

నోరు: పళ్ళన్నీ నా సొంతం. నత్తి లేదు. తిన్నగా మాట్లాడడమే తప్ప డొంక తిరుగుడు, అబద్ధాలు రావు. I mean ఆడదు.

చెవులు: చక్కగా బుర్రకు దగ్గరగా శంఖాన్ని ఫ్లాట్‌గా చేసి అతికించినట్లుగా వుంటాయి. దేవుడి పూజ చేసి పువ్వులు పెట్టుకోవడవమే తప్ప ఎవ్వరికీ చెవుల్లో పువ్వులు పెట్టవు.

వినికిడి: అమోఘం. I hate your guts అని ఎంత నిశ్శబ్దంగా అన్నా తప్పకుండా వినిపిస్తుంది. నా would be అంటే విన్పిస్తుంది. అన్యులకు ఆ chance లేదు.

రంగు: నిగ నిగలాడే నిమ్మపండు రంగు. lemon expression నాకు applicable కాదు. నిజం.

కులం, గోత్రం, నక్షత్రం: ఇంటికి location, location, location అన్నట్లు ముమ్మాటికీ అర్థం, అర్థం, అర్థం.

పెళ్ళి: అయ్యింది. భాధ్యత వుంది.

పిల్లలు: Boy 15 yrs. భాధ్యత వుంది.

కారు: వుంది

ఇల్లు: వుంది.

మార్టగేజ్: ఇంకా, ఇంకా వుంది.

మాట్లాడుకోవల్సింది: ఇంకా, ఇంకా ఎంతో వుంది.

కలసి చెయ్యాల్సింది: ఇంకా, ఇంకా ఎంతో వుంది.

ఆంక్షలు లావు, కాంక్షలు తప్పు. Hay, what are you waiting for! Bid me out. Good luck... Bid me out. Bid me. Bid...'

'ఏవండి, ఏవండి' అన్న పిలుపుతో, కుదుపుతో మెలుకువ వచ్చింది నరసింహానికి. వెర్రిగా భార్య వైపు చూశాడు. కాసేపు చూస్తూ వున్నాడు. అప్పటికీ కల నుండి పూర్తిగా తేరుకోలేదు.

'ఏమిటీ Bid, Bid, Bid అంటూ కలవరిస్తున్నారు?'

జవాబు చెప్పకుండా చేతుల వంక చూచుకొన్నాడు. తను వ్రాసిన వుత్తరం చేతుల్లో లేదు. మంచం ప్రక్క టేబిల్ మీద చూశాడు. అక్కడ కూడా లేదు. గబాల్న లేచి ప్రక్క మీద, మంచం క్రింద కూడా చూశాడు. అక్కడ కూడా లేదు. శాంత వంక చూస్తూ నా చేతిలో ఏమైనా వుత్తరం చూశావా? తీశావా? అని అడిగాడు.

పిచ్చాడా అన్నట్లు ఏ వుత్తరం అన్నట్లుగా చూసింది. నరసింహానికి జవాబు తెలిసిపోయింది. ఇంత వరకూ జరిగింది కలన్నమాట. మారు మాట్లాడకుండా, కల కంటిన్యూ అయితే బావుణ్ణు అనుకొంటూ నిద్ర లోకి జారిపోయాడు.

ఈ కల ఎందుకు వచ్చిందో తెలియదు. దానిని చాలా కాలం మర్చిపోలేక పోయాడు. తను ఆర్థికంగా కష్టాలు పడుతున్నది నిజం. మళ్ళీ పెళ్ళి–కట్నం అన్న ఆలోచన, తన మెదడు అడుగు పొరల్లో వుండే ఆలోచనే, ఈ కల అనుకొన్నాడు. దీనివల్ల శాంతకు అన్యాయం. చట్టరీత్యా తప్పు. ఈ ఆలోచన తప్పు. సంఘం ఒప్పనిది. తన కష్టాలు తీరనివి. లోగుట్టు పెరుమాళ్ళ కెరుక అన్నట్లు, నిజ జీవితంలో భార్యాభర్తలు. కానీ పేపరు మీదdivorced అని చేయించుకొని కుటుంబాలు. కుటుంబాలు welfare మీద బ్రతుకు తెరువు సాగిస్తున్నారు తెలివిగా. ఇది లీగల్‌గా ఒ.కె. అందరూ చెయ్యక పోయినా, అందుబాటులో వుంది. కావల్సిన వాళ్ళకు.

పెద్ద పెద్ద కంపెనీలు, బాంకులు ప్రజల డబ్బుతో వ్యాపారం చేసి, డబ్బు స్వాహా చేసి, చివరకు bankruptcy ఫైల్ చేసి తెలివిగా డబ్బు చేసుకొంటున్నారు. లీగల్‌గా ఇది ఒ.కె. కాదన లేనిది. ఒక కథానాయకుడు, ఇద్దరు కథానాయకులను పెట్టి సినిమాలు తీసి నిర్మాతలు డబ్బు చేసుకొంటున్నారు. ఇది కేవలం సినిమా కనుక ఇది కూడా ఒ.కె. అందరికీ ఒ.కె.

ఎందరో ఎన్నో రకాలుగా పెద్ద మనిషి ముసుగుల్లో వ్యవస్థలోని లోపాలతో, మనిషుల వీక్‌నెస్‌ని అడ్డు పెట్టుకొని డబ్బు చేసుకొంటుంటే అన్నీ తెలిసిన నరసింహం సంవత్సరం తిరక్కుండానే, నీతి అనే లక్ష్మణ రేఖను దాట లేక, చట్టం అనే చట్రంలో మెల్ల మెల్లగా మగ్గి పోయాడు. బిగిసి పోయాడు. సహజంగా పండవల్సిన పండును కృత్రిమంగా పండిచినట్లు. What can't be cured must be endured అన్నట్లు, దిక్కు లేని వాళ్ళకు దేవుడే దిక్కు అన్నట్లు, American dream వాస్తవంలో పూర్తిగా చూడకుండానే, జీవితంలో అలసిపోయి, ఆ దేవుళ్ళో కల్సిపోయాడు.

నరసింహం నీతివంతుడు, శ్రీరామ చంద్రుడు అన్న బిరుదులతో గొప్ప సంతాప సభ జరిగింది. మంచివాళ్ళను దేవుడు ఎందుకు అంత తొందరగా తీసుకొని వెళ్ళాడో మనకు తెలిసినా గప్ చిప్‌గా వుండటం మన సభ్యత.

నరసింహం పోయాడు. లైఫ్ పాలసీ అయినా ఎందుకు తీసుకో లేదో తెలియదు. అప్పులతో ఆస్తి పోయింది. అమెరికా 'బడా' బ్రతుకులో బడా పోయి, శాంతకు బ్రతుకు మిగిలింది. వంట ఇంట్లో పూరీలు, పడక గదిలో భర్త పాదాలు మాత్రమే ఒత్తడం తెల్సిన శాంత ఇప్పుడు అప్పడాలు ఒత్తి గ్రోసరీ షాపులకు సరఫరా చేస్తుంది.

తెలుగు రాని నరసింహం కొడుకు 'my dad must be a great guy for his character and principles అనుకొంటూ వుంటాడు. వాడు ఇప్పుడు gas station లో వచ్చే పోయే కార్లకు gas pump చేస్తూ తల్లిని పోషించేదానికి చూస్తున్నాడు.

# కాలమ్ దాటని కథ (పేరు)

–'శశి', Fairlawn, NJ

"అయ్యా!"

"ఏరా?" పేపర్‌లోంచి తలెత్తకుండానే గంభీరంగా ప్రశ్నించారు. ఆయనకు అయ్యా అన్న పిలుపులోని అర్థింపు అర్థం అయింది.

"అమ్మాయి పెళ్ళి చేస్తాన్నాం అయ్యగారూ. ఈ మూఢం ఎల్లగానే ముహుర్తాలు బాబూ."

"ఆ, రాజ్యం పెళ్ళన్నమాట. మంచిదే. కుర్రాడేంచేస్తున్నాడు?"

"మా సెల్లి కొడుకే బాబూ. సిన్నప్పటినుండి అనుకున్న సంవందమే. ఎదో మీలాంటి పెద్దల దయవల్ల కాలేజీ పాసు అయ్యాడు. ఐదేలు కడితే తాలుకాపీసులో గుమస్తా వుద్దోగం ఏయిస్తామన్నారండి. పెళ్ళి కర్సులకి నా పెళ్ళాంకాడ కొంతబంగారం, కూడేసిన డబ్బులు కొంచెం వున్నాయి బాబయ్యా...."

"మరింకేవోయ్. లక్షణంగా పెళ్ళిచేసెయ్యి. అదృష్టవంతుడివి బాధ్యత తీరిపోతుంది"

"మరేనండి. కాని సిన్న క్కొర్రొచ్చింది బాబు. వుద్దోగానికి కట్టాల్సిన డబ్బు మమ్మల్ని కట్టేమంటున్నారండి. కట్నాలు గట్రా అక్కర్లేదని ఉన్నడబ్బు సరిపోతుందని ముహుర్తాలు ఎట్టేసుకున్నాము..... అమ్మగార్ని అడిగితే మీకాడికి ఎల్లమన్నారు. మీరొక్క ఐదేలు సర్దితే పిల్ల మీపేఉ సెప్పుకొని కలకాలం సుకంగా వుంటాది. నాజీతంలోంచి బాకీ కోసుకుందురు బాబయ్యా"

"ఒరే నాదగ్గర ఉంటే సర్దనా. నీకు తెలీందేముంది? ఈ ఏడు పంటలు వరదల్లో కొట్టుకు పోయాయికదా...."

మాట పూర్తికాకముందే గేటు చప్పుడయింది. నలుగురయిదుగురు పెద్దలు లోపలికి వస్తే కనిపించారు.

"సరేకాని దమోదరంగారు వాళ్ళు వస్తున్నారు. నాలుగు కాఫీలు పంపమని అమ్మగారికి చెప్పు."' 'రండి రండి నమస్కారం. ఏంటి ఇలా దయచేశారు?"

"ఏముందండి ఉపోద్ఘాతం లేకుండా అసలు విషయానికి వచ్చేస్తాను. రాములవారి గుడిగోపురం ఎత్తించాలి మీకు తెలుసుకదా. మీ సహాయం కోసం వచ్చాము. ఏదో మీరు ఒక ఐదో, పదో సర్దితే గుడి నిలుస్తుంది. దానితోపాటు మీపేరు గుడిమీద శాశ్వతంగా నిలుస్తుంది. ఇదీ సంగతి" అన్నారు పంతులుగారు.

"అదికాదండి ఈ సంవత్సరం......." నసుగుతూ అన్నారు చౌదరిగారు.

"బాబ్బాబు మీరు అలా అనకండి. ప్రారంభోత్సవం మీచేత చేయించాలనుకుంటున్నాం. మా మేనల్లుడికి తెలిసిన ఒకరిద్దరు ప్రెస్ రిపోర్టర్లను కూడా పిలిపించాలనుకుంటున్నాం."దామోదరం గారన్నారు.

"ఏంటోన్నయ్యా తెగ మొహమాట పెట్టేస్తున్నారు. సరే అయితే ఒ పాతిక వేసుకోండి" అన్నారు చౌదరిగారు. కుర్చీలోనుండి క్రిందపడబోయి సర్దుకుని "ఏమిటీ వేలే' అన్నారు పంతులుగారు. మీసం దువ్వి చిరునవ్వు నవ్వారు చౌదరిగారు. కాఫీలు పూర్తిచేసి అప్పుడే అక్కడికి తిరిగివస్తున్న వరలక్ష్మిగారికి చౌదరిగారికి చెప్పివెళ్ళిపోయారు.

"అదేమిటండి, యిప్పుడే చంద్రం అడిగితే లేదన్నారు. వీళ్లు ఐదో పదో అడిగితే పాతిక వేలన్నారు. పాపం వాడికీ ఏదో సర్దాల్సింది"అంది వరలక్ష్మి.

"వీడికిస్తే ఏమొస్తుందే, వాళ్ళకిస్తే పేరొస్తుంది."

"వాడుకూడా పదికాలాలపాటు మీ పేరుచెప్పుకుని బ్రతుకుతాం అన్నాడుకదండి. పాపం."

"పిచ్చిదానా, వాళ్ళకిస్తే నా పేరు గుడిగోడలమీద శాశ్వతంగా నిలిచిపోతుంది. పైగా ప్రెస్ వాళ్ళువస్తారు. నా పేరు పేపరులో వేస్తారు. వచ్చే ఎలక్షన్లకి మంచి పబ్లిసిటీ. వీడికిస్తే ఒ నలుగురికి నాలుగురోజులు చెప్పుకుంటాడు. అక్కడితో సరి. దానివల్ల వచ్చే పబ్లిసిటీవల్ల వీడిలాంటి మరో నలుగురు పాలేర్లు మాకూ సాయంచేయండి బాబూ అంటారు. యింక మనంకూడా వాడిలాగే అడుక్కుతినాలి. ఆ పేరుకీ ఈ పేరుకీ తేడా లేదూ."

లోపల ఫర్నిచరు తుడుస్తూ వింటున్న చంద్రంకి మటుకు ఈ పేరుల్లోని మతలబు ఏమిటో అర్థం కాలేదు. ☆

## సుప్రసన్నమాట – నీతిపద్యములు

ఆ॥వె॥ *గుణము నెంచి చూడ కోటి కొక్కడనుండు*
*కులము వీధి వీధి వెలయుచుండు*
*గుణము మిన్నగాని కులము కానేరదు*
*వెన్నరీతి! సుప్రసన్నమాట!*

ఆ॥వె॥ *మంచి పద్యమందు మాధుర్యమును యెంచి*
*మనసు నిలుపుకొనగ మహిమ దెలియు*
*నీతి యహరహమ్ము జాతికి జీవమ్ము*
*వెన్నరీతి! సుప్రసన్నమాట!*

ఆ॥వె॥ *తల్లి, తండ్రి, గురువు దైవమై యలరారు*
*తల్లి పిదప తండ్రి దనరుచుండు*
*గురువులేని విద్య గుర్తింపునొందదు*
*వెన్నరీతి! సుప్రసన్నమాట!*

ఆ॥వె॥ *తల్లి ప్రేమయందు దాగిన యమృతమ్ము*
*కాంచగలమె? భువిని కనులతోడ*
*జనని మించు శక్తి జగతి గానగరాదు*
*వెన్నరీతి! సుప్రసన్నమాట!*

ఆ॥వె॥ *కాలమెల్ల వేళ కరిగి పోవుచునుండ*
*కాలమందు మనిషి కరుగవలదు*
*కష్టపడెడు వారి కాలమే బ్రోచును*
*వెన్నరీతి! సుప్రసన్నమాట!*

–శేషం సుప్రసన్నాచార్యులు
**Husnabad, AP**



# Investment Management & Estate Planning On a fee Basis

## Individual Asset Planning Corporation offers:

### Investment Management Services:

* Existing portfolio review
* Investment goal setting
* Investment policy statement preparation
* Investment selection & on going management
* Assets in custody with a NYSE member firm
* Quarterly performance reports in compliance with AIMR standards
* Year-end tax data reports
* On going financial planning services

### Estate Planning Services (wills & trusts):

* Designing of wills & trusts
* Zero estate tax strategies
* Assistance with implementation of planning strategies
* State of the art advice & 15 years of experience

**For a no-obligation initial consultation, please contact:**

**Ram Kolluri CFP**

**Principal, Individual Asset Planning Corporation**
**Registered Investment Advisors**
**103 Carnegie Center, Ste. 100**
**Princeton, NJ 08540**
**800-637-9955 / 609-452-2929**

**F96068205**:Telugu Brahmin parents invite correspondence for their daughter, Canadian Citizen, 26, 5'3", computer programmer from well-settled Non-Vathulas Gotra Brahmin, 27-30, Non-smoker. Please write to the address below with photo.

**F96078304**: Telugu Brahmin parents invite correspondence for their daughter 34/5'4", fair complexion, never married, health professional, working in East Coast, raised in U.S. and US citizern from Telugu Brahmin gentlemen, non-smokers with good family background. Pl. respond with biodata and a recent photo to the following address.

**F96098402: Parents invite alliance from South Indian families, a suitable, highly educated professional male for their beautiful US-MD daughter, 25, 5'4", doing residency in US. Please send returnable photo, biodata and horoscope to the following address.**

**F96098502:** Telugu Brahmin Physician family invites correspondence for their daughter, brilliant, accomplished, US-raised 25/5'8", beautiful, professional from tall, handsome medical/professionals. Please respond with photo and biodata to the address given below.

**M96096402:** Parents seeking suitable alliance from highly educated girl, 24-27, from USA for their US-MD tall, handsome son doing third year residency. Please send returnable photo, biodata and horsocope to the address given below mentioning the box number.

**M96096502:** Telugu Brahimin Physician family invites correspondence for their son, smart, handsome, athletic, US-raised, 27/5'11" professional (MBA) from tall, beautiful professional girls. Please reply with biodata and photo to the address given below mentioning the box number.

**M96096602:** Telugu Brahmin Vaideeki Bharadwaja parents invite alliance for their son, 24 yrs, traditional, 5'4", in Medical School graduating in June 1998. Please respond with family data, horoscope and phto to the address given below.

**Address for correspondence when the advertisers request to send to an address:** 1 Woodlake Drive, Piscataway, NJ 08854. When responding to this address please send us the particulars of the respondent. TFAS, TJ or any of its members are not responsible for any consequences arising out of this column.

For members of TFAS of good standing (for their immediate family like brothers, sisters, daughters and sons) the matrimonial ad appears SIX consecutive times free of charge. If they would like to continue the ad for another six times in a batch, a written request has to be made. This is only to avoid repetition for a longer period. For non-members, the ad donation is $5 per insert per month. We request the members not to insert on behalf of not-immediate family.

**Coding: 1st ltr: Male or Female; Next two digits: Year, Next two digits: Month in which the ad appeared first. Next two digits: Serial number; Next digit: Number of times it appeared.**

# వధువు కావలెను

*అందంగా ఉండనక్కరలేదు*
*హొయలూ ఒయ్యారమూ ఏమీవద్దు*
*ఎవరైనా ఒక వధువు కావాలి*
*అబ్బాయి చాలా అందగాడు*
*టిప్‌టాప్ గంభీరుడు*
*వంట వార్పూ బానే వచ్చు*
*పిల్లల పెంపకం నేర్చుకోవచ్చు*
*పి జి డిగ్రీతో మంచి ఉద్యోగం ఉంది*
*వధువు అడిగినవన్నీ కొనివ్వగలడు*
*అమ్మా నాన్నల్ని వదిలేసి అత్తగారింటికైనా రాగలడు*
*తమ్ముళ్ళూ, అన్నలూ ఛా! నాన్సెన్స్*
*పెళ్ళామే దేవత–అదే సెన్స్*
*ఆవిడకు చదువు సంధ్యలేవి లేకపోయినా సరే*
*అబ్బాయికి వధువు మాత్రం కావాలి.*
*ఆవిడకు అప్పుడప్పుడు అలకొచ్చి*
*'ఫోర్ నైంటీ ఎయిట్ బై ఎ' వెయ్యొచ్చు*
*విమెన్ ప్రొటెక్షన్ సెల్‌కి రిఫర్ చెయ్యొచ్చు*
*క్షమాపణ చెప్పుకోవడానికి ఎప్పుడూ సిద్ధం*
*ప్రాయశ్చిత్తానికి లేదు నిషిద్ధం*
*పాపం వినయంవందనం ఉన్న కుర్రవాడు*
*కానక్కర లేదు చక్కటి సరిజోడు*
*తనకంటు కావాలి గదా ఓతోడు*
*అమ్మాయిల్ని కనటమే గగనం ఇప్పుడు*
*పాతికేళ్ళనించీ చెలరేగింది గదా 'ఫిమేల్ ఇన్‌ఫెంటి సైజ్'*
*కాలిన చేతులతో ఆకులు పట్టుకుంటున్నాము*
*అడుసుతొక్కిన కాళ్ళకి నీళ్ళు సరిపోక ఏడుస్తున్నాం*
*అందుకే అడిగినంత శుల్కం ఇస్తాం*
*మా అబ్బాయికే వధువు కావాలి*
*భయమేస్తోంది*
*ఈ పురుష ప్రపంచంలో అంజనం వేసి చూసినా*
*కనిపిస్తుందా ఒక్క ఆడపిల్లైనా*
*వద్దు వద్దనుకున్న అమ్మాయి కరుణిస్తుందా ఎప్పటికైనా*
*కళకళలాడుతూ ఆడపిల్ల కనబడుతుందా కళ్ళకి!*

*–ఓగేటి ఇందిరాదేవి*
***Hyderabad, AP***

# రోజులుమారాయి

- రాధిక నోరి, Tallahassee, FL.

గణపతి ఇండియా ట్రిప్ నుండి వెనక్కి వచ్చాడని తెలియగానే స్నేహితులంతా అతని చుట్టూ గుమిగూడారు. ఎందుకంటే ఈసారి గణపతి ఇండియా వెళ్ళటానికి ప్రత్యేకమైన కారణం వుంది.

'అదేమిటిరా? జంటగా వస్తావని అనుకున్నాం, అలా ఒంటరిగా ముఖం వేలాడేసుకుని వచ్చావేం? నువ్వు కావాలనుకున్న రంభ ఎవరూ దొరక లేదా?' సరదాగా స్నేహితులంతా అడిగారు.

'రంభ నాకు దొరక్కపోవటం కాదు. నేనే ఎవరికీ నచ్చలేదు' నిరుత్సాహంగా అన్నాడు గణపతి.

'అదేమిటి? ఆ అనకాపల్లి అమ్మాయి వాళ్ళ సంబంధం ఆల్‌మోస్ట్ అయిపోయినట్లే అన్నావుగా?' ఆశ్చర్యంగా ఒక స్నేహితుడు ప్రశ్నించాడు.

'అలాగనే అనుకున్నాము. అందుకే ముందు ఆ అమ్మాయిని చూడటానికెళ్ళాను. కానీ నేను కాలిఫోర్నియాకి మూవ్ అయితే తప్ప ఆ అమ్మాయి నన్ను చేసుకోవటానికి ఒప్పుకోదుట' నెమ్మదిగా అన్నాడు గణపతి.

'కాలిఫోర్నియానా? ఎందుకు?' అయోమయంగా అడిగారు స్నేహితులు.

'నేను పని చేస్తున్న IBM పరిస్థితి ఇప్పుడు బాగా లేదు కాబట్టి కాలిఫోర్నియా కనక మూవ్ అయ్యేటట్లయితే అక్కడ కంప్యూటర్ కంపెనీలు చాలా వున్నాయిట. జాబ్ ఎస్యూరెన్స్ తోపాటు స్టాక్ ఆప్షన్ బెనిఫిట్స్ కాంపెటీటివ్‌గా ఇస్తారట. అందుకని అక్కడికి మకాం మార్చేయాలిట' గణపతి వివరిస్తుంటే స్నేహితులంతా ఆశ్చర్యంగా విన్నారు.

'ఎక్కడో అనకాపల్లిలో వున్న అమ్మాయికి ఇక్కడి కాలిఫోర్నియాలోని స్టాక్ ఆప్షన్ సంగతి ఎలా తెలిసిందిరా?' ఇంకా అయోమయంలోంచి తేరుకోలేక అడిగారు.

'ఏమో! నాకేం తెలుసు? అంతే కాదు. O.J. Simpson కేసు విషయంలో మీ అభిప్రాయం ఏమిటి? అతనా నేరం చేసాడనే మీరు నమ్ముతున్నారా?' అని కూడా అడిగింది అన్నాడు గణపతి.

'నిజంగా! మరి నువ్వేం చెప్పావు?' గణపతి చెప్తున్న విషయాలు వింటూ వుంటే ఆశ్చర్యంతో మతి పోతోంది స్నేహితులకి.

ఈ అమ్మాయితో ఇంక పెళ్ళి ఎటూ కాదు కదా అని 'O.J. Simson ఎవరో నాకు తెలీదని' చెప్పాను గణపతి కోపంగా అన్నాడు.

స్నేహితులంతా పకపకా నవ్వారు. పాపం గణపతి అనుకున్నారు.

'నాకు ఒళ్ళు మండుతూ వుంటే మీకు నవ్వులాటగా వుందా!' అంటూ గణపతి బాగా వుడుక్కున్నాడు. మళ్ళీ తనే చెప్పటం ప్రారంభించాడు.

ఆ తర్వాత ఢిల్లీ వెళ్ళాను ఇంకో అమ్మాయిని చూడటానికి. నాకు గ్రీన్‌కార్డ్ వుండటం వలన స్పౌజ్‌ని స్పాన్సర్ చేస్తే వాళ్ళు ఇక్కడకు రావటానికి 3,4 ఏళ్ళు పడుతుంది కదా! అందుకుని ఈ లోపు నా స్పౌజ్‌గా కాకుండా వేరే ఇంకేదైనా స్టేటస్‌లో ఇక్కడకు రావటానికి ఆ అమ్మాయికి నేను వీసా ఇప్పించాలిట. ఇదేమన్నా జరిగే పనేనా? అమెరికన్ కోన్సలేట్ లోని వాళ్ళందరూ నా మేనమామ కొడుకులు అనుకుంది కాబోలు గణపతి కొంతులో మళ్ళీ కక్ష కోపం పలికాయి. స్నేహితులంతా నోళ్ళు వెళ్ళబెట్టి వింటున్నారు.

గుంటూరులో ఇంకా అమ్మాయిని చూసాను. 'మీరు మెడిసిన్ చదవకుండా ఇంజనీరింగ్ ఎందుకు చదివారు? అమెరికాలో డాక్టర్ల సంపాదన చాలా బావుంటుంది కదా' అని అడిగింది. గణపతి కాస్త ఆగి మళ్ళీ చెప్పటం మొదలెట్టాడు.

'పెద్దయిన తర్వాత అమెరికా వెళ్తానని నాకు తెలీదు. తెలిస్తే చిన్నప్పుడు ఇంటరు రోజుల్లో లెక్కలు కాకుండా సైన్స్ గ్రూపు తీసుకునే వాడిని. తీరా అమెరికా వెళ్ళిన తర్వాత లైను మారదామంటే టూలేట్ అయిపోయింది. అయినా ఎంత అమెరికా అయితే మాత్రం అందరూ డాక్టర్లే అయితే ఇంక వేరే వృత్తిని చేపట్టేవారు ఎవరు వుంటారు?' అని చెప్పేసాను. ఈ ఆడపిల్లలకి మొగుడి సంపాదన మీద ఎన్ని ఎక్స్‌పెక్టేషన్స్ వుంటాయో! నేను డాక్టరు కాదని డిసప్పాయింట్ అయినట్లుంది. పెళ్ళి చూపులకు ముందే తెలుసుగా నేను డాక్టరుని కాదు, ఇంజనీరుని అని' వుక్రోషంగా అన్నాడు గణపతి. స్నేహితులంతా మౌనంగా వింటున్నారు.

మా వూళ్ళోనే ఇంకో అమ్మాయిని చూసాను.

'అమెరికాలో పనివాళ్ళెవరూ వుండరు కదా! మరి ఇంటి పనులలో మీరు నాకు సాయం చేస్తారా? మీకు ఏప స్వీట్స్ చేయటం వచ్చును?' అంటూ ప్రశ్నించింది. పెళ్ళికి ముందే ఇన్ని షరతులు పెడ్తున్న అమ్మాయి రేపు పెళ్ళయిన తర్వాత అన్ని పనులలోనూ వంతులు పోతూ పిల్లల్ని కూడా నన్నే కనమంటుదని భయం వేసి నేనే వద్దన్నాను' అన్నాడు గణపతి. స్నేహితులంతా మళ్ళీ నవ్వారు. అమ్మో ఆడపిల్లలు! ఎంత డిమాండింగ్‌గా మారారు అనుకున్నారు.

అసలు ఇండియాలో ఇప్పుడు చాలామంది గ్రీన్‌కార్డ్ వున్నవాళ్ళకి పిల్లల్ని ఇవ్వటానికి ముందుకు రావటం లేదుట. వచ్చిన ఈ సంబంధాలలోనే ఏదో ఒకటి ఖాయం చేసుకోక పోతే ఇంక వేరే సంబంధాలు రావు, ఇంక నీకు పెళ్ళి కాదు అంటూ అమ్మ, నాన్న ఒకటే బలవంతం పెట్టారు. పెళ్ళి కాకపోయినా ఫరవా లేదు కానీ ఇష్టం లేకుండానో, ఇలాంటి షరతులకి ఒప్పుకునో లేక ఇంకేదో అసంతృప్తిని మనసులో పెట్టుకునో పెళ్ళాడటం నా వల్ల కాదు, అందుకనే వచ్చేసాను అన్నాడు గణపతి.

'అది సరేరా, మీ నాన్నకి స్నేహితుడొకాయన తన కూతురిని చేసుకోమని చాలా అడుగుతున్నాడని అన్నావుగా! మరి ఆ అమ్మాయిని చూడలేదా?' అని ఒక స్నేహితుడు అడిగాడు.

'ఆ అమ్మాయి USMLE పరీక్షలు రాయటానికి సింగపూరు వెళ్ళిందిట. అక్కడి నుండి అక్కడే వున్న వాళ్ళ అన్నయ్య వాళ్ళతో పాటు యూరోప్ అంతా చూసి కానీ ఇండియా తిరిగి రాదుట' సమాధానం చెప్పాడు గణపతి. ఈలోపల నా వెకేషన్ టైం అయిపోయింది' అంటూ గొణిగాడు.

'నమ్మలేకుండా వున్నాము. మన దేశం మొత్తంలో నీకు సరిపోయిన ఆడపిల్లే దొరకలేదా? దేశం గొడ్డుపోయిందన్నమాట' అన్నారు స్నేహితులు.

'దేశమేమీ గొడ్డుపోలేదు. రోజులు మారాయి. ఆడపిల్లల, వాళ్ళ కన్నతల్లితండ్రుల ఎక్స్‌పెక్టేషన్స్ చాలా పెరిగిపోయాయి. అమెరికా అంటే భూతల స్వర్గం, అక్కడి జీవితం అంటే రాజభోగమే అన్న మిస్‌కన్‌సెప్షన్ ఇన్నాళ్ళూ అక్కడి వాళ్ళలో వుందేమో కానీ ఇప్పుడు మాత్రం కాదు. Not any more!. ఈ గ్రీన్‌కార్డ్

వుండటం ముఖ్యంగా ఒక డిస్క్వాలిఫికేషన్ అయిపోయింది. ప్రతివాళ్ళూ సిటిజెన్ ఎప్పుడు అవుదామని ప్లాన్ చేస్తున్నారో అని అడిగేవారే! 4,5 ఏళ్ళు మా అమ్మాయి వుసూరుమంటూ మా కళ్ళెదుట వుంటే చూస్తూ వుండలేము. H1 వీసా కానీ, సిటిజెన్‌షిప్ కానీ లేకుంటే మా పిల్లకు మా సంబంధం వద్దు అని ఆడపిల్లల తల్లి తండ్రులు మన ముఖాన్నే ఖచ్చితంగా చెప్తున్నారు, లేకుంటే అమ్మాయికి కూడా ఇమిగ్రేషన్ వచ్చేదాకా ఆరు నెలలకోసారి వచ్చి కనీసం 20 రోజులన్నా ఇండియా లో గడపాలని షరతులు పెడుతున్నారు. నేను ఇంకో రెండు రోజుల్లో తిరిగి వచ్చేస్తాననగా ఇంకో సంబంధం వచ్చింది. ఆ అమ్మాయి తెలుగు లిటరేచరులో ఎమ్.ఫిల్. అట చేస్తోంది. అమ్మాయి చూడటానికి బాగానే వుంది, మిగిలిన విషయాలు కూడా బాగానే వున్నాయి కదా అనుకుంటే టైం ఒక ప్రాబ్లెమ్ అయిపోయింది. నాకు పెళ్ళి చేసుకోవటానికి ఇంక వ్యవధి లేదు. మళ్ళీ సంవత్సరం తర్వాత వచ్చినప్పుడు చేసుకుంటాను, ఇప్పుడు తాంబూలాలు పుచ్చుకుందాము అని మేము అంటే వాళ్ళు ఒప్పుకోలేదు. సంవత్సరం పాటు మేము ఆగము. మీ అబ్బాయి మళ్ళీ వచ్చినప్పుడు కబురు చేయండి. అంతదాకా మా అమ్మాయికి పెళ్ళి కాకుండా వుంటే అప్పుడు మళ్ళీ మాట్లాడుదాము అంటూ ఆ అమ్మాయి తండ్రి నిర్మొహమాటంగా చెప్పేసాడు' అన్నాడు గణపతి. అతని గొంతులో ఆశాభంగం స్పష్టంగా తెలుస్తోంది.

'విఘ్నేశ్వరుడి వివాహానికి అన్నీ విఘ్నాలే అన్నట్లుగా నీ పెళ్ళికి ఆదిలోనే ఎన్ని అడ్డంకులువస్తున్నాయిరా! మరిప్పుడేం చేస్తావూ?' హాస్యానికి కుతూహలాన్ని జోడించి అడిగారు స్నేహితులు.

'ఎంచేయాలో, ఎలా చేయాలో అన్నీ ఆలోచించి పకడ్బందీగా ప్లాన్ వేసేసాను. మేమే పిల్లని సెలెక్ట్ చేయాలి అన్న పంతం మా అమ్మ, నాన్న ముందు మానెయ్యాలి. ఇండియా నుండి ఈ దేశానికి నాలాగే స్టూడెంట్‌గా వచ్చిన ఆడపిల్లలు అనేకమంది వున్నారు. ఏదన్నా పత్రికలో ఒక యాడ్ ఇస్తే బోలెడంతమంది రెస్పాంస్ ఇస్తారు. అలా ఇక్కడే వున్న అమ్మాయి అయితే ఇంక ఇమిగ్రేషన్ బాధ, 4,5 ఏళ్ళ ఎడబాటు అన్న బెడద వుండవు. అంతగా అయితే ఆ అమ్మాయికి మల్టిపుల్ ఎంట్రీ వీసా వుంటే ఇండియాలో పెళ్ళవుతుంది. లేదా మా అమ్మ, నాన్నని ఇక్కడికే పిలిపిస్తాను, ఇక్కడే పెళ్ళి జరుగుతుంది. లేకపోతే సిటిజెన్‌షిప్ వచ్చేదాకా ఆగాలంటే జీవితంలో ఇంక శృంగార దశ దాటి కేవలం కంపానియన్‌షిప్ కోసం పెళ్ళి చేసుకునే దశ వచ్చేస్తుంది. ఈ సమస్య నాలాగా గ్రీన్‌కార్డ్ వున్న వాళ్ళందరికీ వున్నదే! అందరికీ ఇదే నేనిచ్చే సలహా' గురోపదేశం చేస్తున్న జ్ఞానిలా పోజు పెట్టి అన్నాడు గణపతి.

'ఏడిసినట్లే వుంది నీ చెత్త సలహా. అసలు చేతులు కాలేదాకా ఆగడం ఎందుకు, ఆ తర్వాత ఆకుల కోసం అలమటించడం ఎందుకు? మేం అందరం గ్రీన్‌కార్డ్ వచ్చేలోగానే పెళ్ళిళ్ళు చేసేసుకుంటాం. ఇప్పుడు నువ్వు చెప్పిన ప్రశ్నలన్నిటికీ సమాధానాలు ముందుగానే ఆలోచించి పెట్టుకుని పెళ్ళి చూపులలో అమ్మాయిల ఎటాక్స్‌కి సిద్ధపడి వుంటాములే' స్నేహితులంతా ఏక కంఠంతో అన్నారు.

గణపతి వాళ్ళ మాటలు వినటం లేదు. పత్రికలో తను ఇవ్వబోయే యాడ్‌ని సిద్ధం చేసుకుంటున్నాడు.


**NU DESIGNS**

**Where Creativity Blooms!**

**Parsippany, NJ**

**Professional Decorating Service for Weddings, Parties & Special Occasions**

***Wedding Mantapams**
***Distinctive Arches & Props**
***New Innovative Fresh Floral Design**
***Unique Hall & Stage Decorations**

***Custom Silk Floral Designs**
***Balloon Arches and Centerpieces**
***Customized Gifts**

****Specialized Decorations & Favors for: Sweet 16, Anniversaries, Bridal & Baby Showers****

***Unbeatable Wedding & Reception Packages Available***

Experienced decorator and designer to guide you in making your special event really SPECIAL!

Call Malini Chandrasekhar **(201) 884-0885**



# ఆవాహన

(సీరియల్)

- ఆచార్య ముదిగొండ శివప్రసాద్

## 19

పూర్ణిమ వచ్చింది.

రామచంద్రరావు, ఆనందరావు · ఇద్దరూ సాయంపట్టి మాధవరావును వేయిస్తంభాల గుడికి చేర్చారు.

మాధవరావు ఆనాడు మంచినీళ్ళు కూడా ముట్టుకోకూడదని శాస్త్రిగారు చెప్పారు.

అందుకని కాఫీ కూడా ఇవ్వలేదు మాధవ్‌కు.

శాస్త్రిగారు త్రయోదశి నుండి నిరాహారులై ఉపాసనలో వున్నారు.

పూర్ణిమనాడు వేయిస్తంభాల గుడికి ఉదయమే సుస్నాతులై వెళ్ళారు. సంధ్యా వందనాలు అక్కడే నిర్వహించారు. మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం చేసి పూజలో కూర్చున్నారు. శిథిల మంటపంలో ఒకరాతి మీద పసుపూ, కుంకుమ, బియ్యపు పిండి వంటి రంగులతో ముగ్గులు పెట్టారు. ఆ పద్మాకారం చుట్టూ మూకుళ్ళు పెట్టారు. ఆ మూకుళ్ళలో అంతకు ముందే శాస్త్రిగారు నవధాన్యాలు వేశారు. అవి మొలకలు మొలచి వున్నాయి

అంకురార్పణ జరిగిన ఆ మూకుళ్ళను మంత్రపూతంగా ముగ్గు చుట్టూ పెట్టారు.

దర్భలతో రావి ఆకులతో, చిన్న చిన్న రావి, జువ్వి, మర్రి, మేడి కొమ్మల ముక్కలతో ఆ ముగ్గును అలంకరించారు.

పంచామృతాలూ, పంచపల్లవాలూ, గోఘృతమూ, గోమూత్రమూ, గోక్షీరమూ, గోమయమూ నాలుగు గిన్నెలలో పెట్టి ఒక పెద్ద మూతలో ఆవు పెరుగు తెచ్చి పెట్టారు.

ఇరవై ఒక్క టెంకాయలూ, మూప్పై రెండు దీపపు ప్రమిదలూ తెప్పించారు. ప్రమిదలన్నింటినీ నేతితో నింపి పెట్టారు.

మాధవరావుకు పాంటూ షర్టు తీసివేసి, పంచె కట్టి ఒక తలపాగా చుట్టారు.

కిషన్‌పురాలో రోళ్ళు చెక్కేవారి వద్ద నుండి ఓ అయిదు రూపాయలు కిరాయి యిచ్చి సుత్తీ, ఉలీ తీసుకొని వచ్చాడు రాం, శాస్త్రిగారు చెప్పినట్లుగానే.

నిర్ణీత సమయానికి మాధవరావును శిథిల మంటపానికి చేర్చారు ఆనందరావు, రాం కలిసి. "ఏమిత్రా? నన్నేం చేస్తున్నారు??" అని అడిగాడు మాధవరావు హీనస్వరంతో.

"ఏమీ లేదు. ఇవ్వాళ పూర్ణిమ కదా! అందుకని..."

"ఈ వేషమేమిటి?" అని అడిగాడు మాధవ్.

"నిన్నామె సోమేశ్వరునిలా చూడాలనుకుంటున్నది. అందుకని..." అని చెప్పాడు రాం.

మిగిలిన వివరాలేమీ చెప్పలేదు.

మాధవరావు శిథిల మంటపంలోకి వచ్చాడు.

అక్కడ జ్వాలాపతి లింగశాస్త్రిగారు కూర్చొని మంత్రాలు చదువుతున్నారు. చిన్న యజ్ఞవేదిక కూడా వుంది.

"ఓం హ్రీం శ్రీం శ్రీ కంఠాయ శివాయనమః

ఓం హ్రీం శ్రీం శ్రీ శైలపతయే శివాయనమః

ఓం హ్రీం శ్రీం శ్రీ వల్లభాయ శివాయనమః"

బీజాక్షర సహితమైన వేదసార శివ సహస్రార్చన జరుపుతున్నారు శాస్త్రిగారు.

శాస్త్రిగారు తల పైకెత్తి మాధవరావును చూచారు.

చిరునవ్వు నవ్వి, "ఓం హ్రీం ఓంకారరూపాయ శివాయనమః"

అని నోటితో మంత్రాలు చదువుతూనే చేతితో మాధవరావును ముగ్గులో కూర్చోబెట్టమని సంజ్ఞచేశారు.

రాం, ఆనందరావులు యశోధర చిత్రాని కెదురుగా వేయబడి వున్న పద్మాకారపు ముగ్గులో మాధవ్‌ని కూర్చోబెట్టారు. "ఓం హ్రీం శ్రీం అనర్ఘాయ శివాయనమః" అని చదువుతూ రాంనూ, ఆనందరావునూ దూరంగా పొమ్మని శాస్త్రిగారు సంజ్ఞచేశారు.

రాం - ఆనందరావులు నందీశ్వరుని దగ్గరికి పోయి కూర్చున్నారు.

అంటే సుమారు అయిదారు గజాల దూరం.

"శాస్త్రిగారు ఏం చేస్తున్నారు?" ఆనందరావు ప్రశ్నించారు.

"కామసానిని ఆవాహనచేస్తున్నారు"

"ఇంతకు ముందు పన్నెండో శతాబ్దంలో చేసినట్లేనా?"

"అలాంటిదే అనుకుంటాను. కాని దానికీ దీనికీ భేదముంది. ఆనాడు శివాచార్యులవారు కామసాని జీవాన్ని ఆవాహన చేసి శిలా ప్రతిష్ఠ చేశారు. దానితో కథ మొదలైంది. ఈనాడు శిలనుండి కామసాని జీవాన్ని మళ్ళీ ఆవాహనచేసి..."

"ఆఁ - చేసి..."

"చేసి, ఏం చేస్తారో తెలియదు" అన్నాడు రాం.

"అంటే అది ఆవాహన, ఇది విసర్జన" అన్నాడు ఆనందరావు.

"సరిగ్గా అంతే!" అన్నాడు రాం.

మంటపంలో పంచామృతాలతో యజ్ఞం జరుగుతున్నది. "ఓం హ్రీం శ్రీం ఉగ్రాయశివాయనమః..."

రాం అన్నాడు, "నెల్లూరులో రత్న కుమారి అని ఒక అమ్మాయి ఉండేది. తర్వాత మద్రాసులో స్థిరపడింది. ఐతే పునర్జన్మలో ఆమెకు మైపాడు బీచ్‌లో పిచ్చుక గూళ్ళు కట్టుకోవాలనీ, దక్షిణ రాష్ట్రాలలో జన్మించాలనీ కోరిక లేదు - ఆమె 'శంబాలా' ధ్యాన తంత్రం అభ్యసించింది. ఉత్తర భారతంలో పుట్టాలని కోరుకుంటున్నది - ఇది సాధ్యమా?"

"అత్యంత సాధ్యం - ధ్యాన తంత్రంలో ఆమె స్థూల సూక్ష్మ దేహాలను దాటి కారణ దేహంపై సంస్కార రూపంలో సంకల్పాలను ముద్రించాలి. అప్పుడు ఏ స్థలంలో ఏ రూపంలో కావాలంటే అక్కడ అలా జన్మించవచ్చు - ఇష్టం వచ్చినప్పుడు" అన్నాడు ఆనందరావు.

"పునర్జన్మ నిజంగా వున్నదంటారా?"

"అనే మన విశ్వాసం. దానికి అనుగుణంగా కొన్ని సంఘటనలు కూడా యిటీవల జరిగాయి కదా!"

"ఏవి?"

"యు.పి. లో జరిగిన మాయాదేవి కథ".

"నేను వినలేదు".

"అదేమిటీ? అన్ని దినపత్రికలలోనూ వచ్చిందే. మధురలో మాయాదేవి అనే పిల్ల వుంది. ఆమెకు ఐదేళ్ళు రాగానే 'నేను మా అత్తగారింటికి పోతా'నని అన్నది. తల్లిదండ్రులు 'చూశావా! చిన్నప్పటి నుంచి ఎంత ఊహో పిల్లకు' అని అదేదో ఆటగా భావించి మురిసిపోయారు. కాని క్రమంగా ఆ పిల్ల తిండీ నిద్రా మానేసి తనను అత్తగారింటికి పంపమని మారాం చేసింది..." అని శిథిల మంటపంవైపు చూశాడు ఆనందరావు.



శాస్త్రిగారు అంగన్యాసకరవిన్యాసాదులు చేసి అష్టదిగ్బంధంచేశారు సోమేశ్వరుడికి అంటే మాధవరావుకు -

"ఏవం హృదయాది న్యాసః

అస్త్రాయఫట్

ఓం భూర్భువస్సువరో మితి దిగ్బంధం"

నందీశ్వరునివద్దకు మంత్రాలు వినబడుతున్నాయి.

వాచ్‌మన్ వచ్చి "ఆ పంతులుగారు ఏం చేస్తున్నారు సార్?" అని ప్రశ్నించాడు.

"ఇవ్వాళ పూర్ణిమ కదా! ఏదో పూజ చేసుకుంటున్నాడు" అని చెప్పాడు రాం.

వాచ్‌మెన్ అంతటితో సంతృప్తి చెందలేదు.

రాం చిరునవ్వు నవ్వి బక్షీ యిచ్చాడు.

దానితో వాచ్‌మన్ వెళ్ళాడు.

"ఓం సద్యోజాతం ప్రపద్యామి

సద్యోజాతాయవై నమోనమః" మంత్రాలు వినబడుతున్నాయి.

"ఆఁ... తర్వాత ఏమయింది?" రా ప్రశ్నించాడు.

"ఏముందీ? ఆ పిల్లకేదో గాలిచేష్ట తగిలిందని వైద్యం చేయించారు. లాభం లేకపోయింది".

"అయితే, పోవే మీ అత్తగారింటికీ" అన్నారు తల్లిదండ్రులు.

"నేనొక్కతెనే ఎలా పోతానూ? దిగబెట్టండి" అంది మాయాదేవి. ఆ పిల్ల పేరు మాయాదేవి.

"మీ అత్తగారిల్లు ఎక్కడ వున్నది?" అని అడిగారు. వేరే వూర్లో ఏవేవో గుర్తులు చెప్పి "ఆ యిల్లు" అన్నది.

తల్లిదండ్రులు ముందు మనుషులను పంపించి విచారించారు. మాయాదేవి చెప్పిన గుర్తులు గల ఇల్లు సరిగ్గా అక్కడ వుంది" ఆగాడు ఆనందరావు.

"నిజమా?" అని రాం నివ్వెరపోయాడు.

"ఇతి కవచ పూర్వక శరీరే శివన్యాసః" మంత్రాలు విన్పడుతున్నాయి.

"ఆఁ - తర్వాత?"

"తర్వాత కొందరు డాక్టర్లతో ఒక బృందం వచ్చి మాయాదేవిని పరీక్షించారు. వారికేమీ అంతుపట్టలేదు. సరేనని మాయాదేవిని బండిమీద ఎక్కించి వీరంతా వెంట బెట్టుకొని అత్తగారిల్లు వున్న వీధికి తీసుకెళ్ళారు...

"నమోహిరణ్య బాహవే హిరణ్య వర్ణాయ..."

శాస్త్రిగారి మంత్రాలు -

"బండిని, అటు - ఆ పచ్చ మిద్దె దగ్గరకు తీసుకుపొమ్మని చెప్పింది మాయాదేవి స్వయంగా. ఆ ఇంట్లో ఒక ముసలాయనా ముసలావిడా, వారి కొడుకూ వున్నారు. ఆ కొడుకుకు నలభై ఏళ్ళకు పైగా వుంటాయి. ప్రయోగాత్మకంగా పక్కింటి వాళ్ళనూ, ఈ పచ్చ మిద్దెలోని వాళ్లను కలిపి గుంపుగా నిలబెట్టారు డాక్టర్లు.

మాయాదేవి లోపలికి వచ్చింది.

సరిగ్గా పచ్చ మిద్దెలోని దంపతులనే ఆ గుంపులోనుండి గుర్తుపట్టివారికే పాదాభివందనం చేసింది. 'మీరే మా అత్త మామలు' అన్నది"

"ఏమాశ్చర్యం!" అన్నాడు రాం.

"హరి కేశాయ విభమే

పంచవక్త్రాయ వజ్రిణే" - శాస్త్రిగారి మంత్రాలు...

"తర్వాత...?" రాం ఉత్సుకతో ప్రశ్నించాడు.

"తర్వాత ఆ ముసలివారి కొడుకున్నాడే నలభై ఏళ్ళ ఆయన - ఆయనకు వెళ్ళి మాయాదేవి పాదాభివందనం చేసింది. 'ఈయనే నా భర్త' అన్నది.

అంతా నివ్వెరపోయారు.

అతడు నలభై ఏళ్ళవాడు.

ఈ పిల్ల ఐదేళ్ళది.

ఐతే విచిత్రమేమంటే రామచంద్రరావుగారూ! సుమారు ఐదేళ్ళకు ముందు అతడి భార్య చనిపోయింది".

రాం దిగ్భ్రాంతిచెంది వింటున్నాడు.

"అయోన యేసుదేహాయహ్యాత్తమాయ నమోనమః" - శిథిల మంటపంలో మంత్రాలు.

"అంటే ఇక్కడ చనిపోయిన పిల్ల మధురలో మాయాదేవిగా పుట్టిందన్నమాట వెంటనే".

"అయితే ఆ పిల్లను ఆ ముసలి మొగుడిదగ్గర వదిలేసి వెళ్ళారా తల్లిదండ్రులు?" ప్రశ్నించాడు రాం.

"ఏ తల్లిదండ్రులైనా ఎలా చేయగలుగుతారండీ అంత పని... అయితే సైకియాట్రిస్టులకు ఈ వింత ఏమిటో అంతుబట్టలేదు. కాకుంటే తేలిన సారంశమేమంటే మాయాదేవికి మనందరిలాగా పునర్జన్మ స్మృతి నశించలేదని - ఏదో కారణంగా అది ఇంకా కంటిన్యూ అవుతూనే వుందని".

"మనం ఎంత అదృష్టవంతులం. గతజన్మ స్మృతులు కూడా వుంటే ఎందరు తండ్రులో, ఎందరు భార్యలో, ఎందరు అక్కా చెల్లెళ్ళో - ఎన్ని సంసారాలో - అమ్మ నాయనో!" రాం నవ్వాడు.

"నమః ఖట్వాంగహస్తాయ

నాగహస్తాయతే నమః" - శాస్త్రిగారు.

"రామచంద్రరావుగారూ" అని కేకవేశారు శాస్త్రిగారు.

"ఆఁ!"

"రండి మీరిద్దరూ!"

రాం, ఆనందరావులు ఆదరాబాదరాగా లేచారు.

"తర్వాత ఏమయింది?" రాం ప్రశ్నించాడు.

"అలా ఆ పిల్లకు పదమూడేళ్ళు వచ్చేవరకూ పూర్వజన్మ స్మృతులున్నాయట... తర్వాత క్రమంగా ఫేడ్ అయిపోయాయి. ఆ తర్వాత మాయాదేవికి వేరే పెండ్లి జరిగింది. ఆ సంసారంలో ఆమె మామూలుగానే ఇమిడిపోయింది".

శిథిల మంటపం దగ్గరికి వచ్చారు ఇద్దరూ అప్పటికి.

ఆకాశంలో చంద్రోదయమైంది.

"నాయనా! భళ్ళాల సోమేశ్వరా! నేను మంత్రాలు చదువుతూ వుంటాను. నీవు ఉలితో ఈ శిల్పాన్ని చెక్కుతున్నట్లు నటించు".

మాధవరావు ఉలిని, సుత్తినీ పట్టుకొని శిల్పాన్ని చెక్కుతున్నట్లు కూర్చున్నాడు మోకాళ్ళమీద. శాస్త్రిగారు ఆవాహన మంత్రాలు చదువుతున్నారు.

ఏదో సామవేదం పాడినట్లుగా వుంది రాంకు.

'అధర్వణ వేదం నుండి ఈ మంత్రాలు తీసుకున్నారా?' అనిపించింది వేదాలతో కొంచెం పరిచయం వున్న ఆనందరావుకు.

చంద్రుడు శిథిల మంటపంలో అమృతం కురిపిస్తున్నాడు.

ఉన్నట్లుండి శిథిల మంటపం వెలిగినట్లనిపించింది.

"కామసానీ - కామసానీ! దేవీ" మాధవరావు అరిచాడు.

రామచంద్రరావుకూ, ఆనందరావుకూ ఏమీ కన్పడలేదు కాని కామసాని మాధవ్ ముందు ప్రత్యక్షమైందని మాత్రం గ్రహించారు.

"సోమేశ్వరా! నీవు కారణజన్ముడివి. ఈ సహస్ర మంటప నిర్మాణం చేయమని గణపతిదేవులవారి ఆజ్ఞ! ఈ శిల్పాన్ని సరిగా మూర్తిమంతం చేయాలి. నీ ఉలిని ఈ శిల్పం నుదుట స్పృశించు".

సోమేశ్వరుడు ఉలిని శిల్పం నుదుట పెట్టాడు.

శాస్త్రిగారు పెద్దగా మంత్రాలు చదువుతూ, మిగిలివున్న నెయ్యి మొత్తం హోమంలో పోశారు.

హోమం ఒక్కసారి భగ్గున మండింది.

శంఖం ఊది, గణ గణ గంట వాయించి -

"సోమేశ్వరా! అక్కడ సుతారంగా ఒక దెబ్బ కొట్టు" అన్నారు.

సోమేశ్వరుడు శిల్పసుందరి ఫాల భాగంలో చిన్న దెబ్బ కొట్టాడు.

"ఋచేత్వా రుచేత్వాసమిత్స్రవన్తి సరితోనధేనాః - అంతర్హృదామనసాపూయ మానః - మృత స్వధారా అభిచాకశీమి, హిరణ్యయో వేత సోమధ్య ఆసాం, తస్మింత్సుపర్లో మధుకృత్కులయీ, భజన్నాస్తి మధు దేవతాభ్యః -

"సోమూ!" అని పెద్దగా కామసాని అరిచింది.

ఈ అరుపు ఆనందరావుకూ, మాధవరావుకూ కూడా వినిపించింది.

మరుక్షణమే శిథిల మంటపంలోని కాంతి ఒక్కసారిగా ఆరిపోయినట్లనిపించింది.

అక్కడ కూర్చున్న నలుగురి కళ్ళూ చీకట్లు కమ్మినట్లయింది.

"శాస్త్రిగారూ!" రాం భయంతో అరిచాడు.

"భయపడకండి! కామసాని కష్టం తీరిపోయింది. ఆమె జీవాత్మ ఈ శిల నుండి విముక్తమై తిరిగి పాంచభౌతిక ప్రపంచ ప్రవేశం పొందింది. ఈ శిల్పం రేపటి నుంచి ఇప్పుడున్నంత అందంగా ఇక వుండదు...

ఓం ఓం ఓం... పృథివీశాన్తాసాగ్ని నాశాన్తా సోమేశాన్తా శచగం శమయతు -

అంతరిక్షగ్ం శాన్తంతద్వాయు నాశాన్తంతనే సామేశాన్తా శాన్తగ్ం శుచ్గంశమయతు - ద్వేశ్మాన్తా సాధిత్యే శాన్తాం శచ్గ్ం శమయతు...."

భళ్ళాల సోమేశ్వరుడు 'దేవీ!' అని వెర్రికేక పెట్టి ముగ్గులో పడిపోయాడు.

## 20

సూర్యోదయమైంది.

మాధవరావు మంచం మీది నుండి లేచి కూర్చున్నాడు.

కాత్యాయనీ, లక్ష్మీ, రాం, ఆనందరావు, శాస్త్రిగారు అంతా కనిపెట్టుకొని కూర్చున్నారు ఈ ముహూర్తం కోసం.

మాధవరావు లేస్తూనే తన చుట్టూ వున్న వారందరినీ చూచి బలహీనంగా నవ్వి, "ఏమిటిలా వచ్చారు అందరూ ఒకేసారి" అని మర్యాద చేయబోయాడు.

జ్వాలాపతి లింగశాస్త్రిగారు తృప్తిగా నవ్వి, "బాబూ! ఇక వెళ్ళివస్తాను, రిక్షాను పిలిపించండి" అన్నారు రాంతో.

మాధవరావు మంచంమీది నుండే అన్నాడు "ఆకలి - విపరీతమైన ఆకలిగా వుంది లక్ష్మీ! ఏం చేస్తున్నావు నువ్వు?"

"వస్తున్నానండీ - కాఫీ తెచ్చి ఇస్తాను - మొఖం కడుక్కోండి" ఆమె కళ్ళవెంట ఆనందాశ్రువులు రాలుతున్నాయి. భర్తకు ఆకలి కలగడమూ, తనను గుర్తుపట్టి పేరుతో పిలవడమూ ఇదే మొదలు మళ్ళీ!!

రిక్షా వచ్చింది. శాస్త్రిగారు ఎక్కారు.

రాం, ఆనందరావులు వాకిటిదాకా వచ్చి రిక్షావాడికి ముందే రూపాయిపావలా ఇచ్చారు.

"శాస్త్రిగారూ ! మేము మళ్ళీ కలుస్తాం " అన్నాడు రాం సాభిప్రాయంగా.

వారు నవ్వి, "మళ్ళీ కలియనక్కరలేదు. మీ మాధవరావు ఇప్పుడు ఆరునెలల ఆకలిమీద వున్నాడు. కాఫీ లాభం లేదు - హోటలు నుండి ఓ ఇరవయ్యో, ముప్ఫయ్యో ఇడ్లీలు తెప్పించి పెట్టండి" అని చెప్పి వెళ్ళిపోయారు.

కొంతసేపయిన తర్వాత ఆనందరావూ, రాం, వేయిస్తంభాల గుడికి బయలు దేరారు.

"ఎక్కడికి వెళుతున్నారు?" మాధవ్ ప్రశ్నించాడు.

"వేయి స్తంభాల గుడికి - వస్తావా?" రాం అడిగాడు.

"ఇంత ప్రొద్దున్నే ఆ గుడిలో ఏముందీ చూడడానికి? చూచిన గుడేకదా! నేను రాలేను" అన్నాడు మాధవ్.

బ్యాంకులో డబ్బుపోలేదనీ, కేవలం లెక్కలలోనే తేడా వచ్చిందనీ విచారణలో తెలిసింది. అజాగ్రత్తకు ఒక ఇంక్రిమెంటు ఆపి మాధవరావుకు తిరిగి ఉద్యోగం ఇచ్చారు అధికారులు. ఇస్తూ విజయవాడకు ట్రాన్స్‌ఫర్ చేశారు. ఓ ఏడాది తర్వాత విజయవాడ నుండి రామచంద్రరావుకు ఉత్తరం వచ్చింది.

"ప్రియమైన రాం! ఇక్కడ అంతా క్షేమం, నా ఆరోగ్యం బాగుంది. నీ నుండి ఇటీవల జాబులు లేవు. విజయవాడ వచ్చి ఏడాది అయినా మిమ్మల్నీ, మీ అనురాగాన్నీ మరచిపోలేకపోతున్నాను. వరంగల్‌లో ఉన్నప్పుడు మా మీద మీరంతా చూపిన ఆదరణ ఏ బంధువులవల్ల కూడా లోకంలో ఎవరికీ లభించదు. అన్నట్లు నీకో వార్త చెప్పనా? చి॥ సౌ॥ లక్ష్మి ప్రసవించి ఆడపిల్లను కన్నది. వరంగల్ జ్ఞాపకాలకు చిహ్నంగా ఆమెకు శ్రీదేవి అని పేరు పెట్లాము. ఉంటాను,

నీ మాధవ్".

శుభమ్

## దేశభక్తిగీతం (బృందగీతం)

పల్లవి: ధరణీ మా ప్రాణం ఈ ధరణీ మా ధ్యానం
మాతృ భూమిపై తరగని విశ్వాసం
మనుష్యులే మహామహా యోధులూ- హోయ్
మనుష్యులే మహా మహా యోధులూ ॥ధరణీ॥

చరణం: ఎంత పూజించినా ఈ భరతభూమినే
ఎంత అర్చించినా ఈ భరతమాతనే
ఎంత మంచి సల్పినా ధరణి గౌరవానికే
ఎంత సిరి లభించినా ఈ ధరిత్రి ప్రజలకే
మా జీవితం........
మా జీవితం మహాధరణి కంకితం
ఈ అఖండ భారతం మాకు వరం ॥మనుష్యులే॥ ॥ధరణీ॥

చరణం: మొదటి కవితలల్లిన వాల్మీకి మా దైవం
రాగాలు నేర్పిన త్యాగరాజు మాధనం
తెలుగు భాష తెల్పిన నన్నయ్య మా గురువు
తెలుగు తీపి పంచిన పోతన్న మా నెలవు
మా వేదమూ.........
మా వేదమూ సర్వ సమ్మేళనం
భారతికీ హృదయ సహిత స్వాగతం ॥మనుష్యులే॥ ॥ధరణీ॥

చరణం: న్యాయం మా జ్ఞానం – అన్యాయం అజ్ఞానం
మంచివారి మనసులే పావనం
పాపాలే ప్రళయమ్మై – శాపాలే గరళమ్మై
మంచి చెడుల భేదాలూ తెలుపులే
మా దేశమూ........
మా దేశమూ మహా సందేశమూ
సకల కళల నిలయమూ భారతం ॥మనుష్యులే॥ ॥ధరణీ॥

– శేషం సుప్రసన్నాచార్యులు
Husnabad, A.P.

# సోషల్ సెక్యూరిటీ – సేక్రెడ్ కౌ

**రాధికా శాస్త్రి,** Princeton Junction, NJ

"పోస్ట్" టకటకా వీధిగేటు గిలక ఆడించాడు పోస్ట్‌మాన్ రామారావు.

"ఏం రామారావ్, ఈ రోజు ఆగి పిలుస్తున్నావ్? రోజూ వరండాలో పడేసి వెళ్ళే వాడివిగా'' అంటూ జానకమ్మగారు హాలుగదిలోనుండి వీధి గుమ్మంలోకి వచ్చారు.

"చాలా రోజులయింది గదమ్మా మిమ్మల్ని చూసి. పలకరించి పోదామని. అబ్బాయిగారు ఉత్తరం వ్రాసినట్లున్నారమ్మా'' అంటూ కవరు ఇచ్చి వెళ్ళిపోయాడు. అదే ఇంట్లో ఏభైఏళ్ళపైగా ఉండడంవలన చుట్టుప్రక్కల కుటుంబాలన్నీ జానకమ్మగారికి సుపరిచితమే. పోస్ట్‌మన్ రామారావుకు ఐదూ పదీ ఇస్తూంటారు పండగకూ పబ్బానికి. కొడుకుల ఉత్తరాలు జాగ్రత్తగా తెచ్చి ఇస్తూంటాడని. జానకమ్మ గారి పెద్దబ్బాయి అమెరికా వెళ్ళి ముప్పై సంవత్సరాలు దాటింది. తద్వారా మరో ఇద్దరు కొడుకులు కూడ వెళ్ళి అక్కడే స్థిరపడ్డారు. జానకమ్మగారు పెద్దకోడలు పురిటికని పాతిక సంవత్సరాలక్రిందట అమెరికావచ్చి నాల్గునెలలుండి వెళ్ళారు. మంచి మాటకారి, బ్రతకనేర్చిన మనిషి. 'నొప్పింపక తానొవ్వక ... ' అనే మనస్తత్వం కలది.

"జానకమ్మా! కొడుకు నుంచా ఉత్తరం" అంటూ గుమ్మంలోకి అడుగు పెట్టింది రెండిళ్ళవతలగా ఉండే సుసీలమ్మగారు.

"ఔను సుసీలా. ఉత్తరం కొడుకు నుంచేగాని వ్రాసింది కోడలు. బాబు ఉత్తరాలు వ్రాయడు. ఎప్పుడైనా ఆరు నెలలకోసారి ఫోనులో మాట్లాడడమేగాని."

"పోనీలే జానకమ్మా. ఎవరు వ్రాస్తే ఏం. కోడలు వ్రాసిందని సంతోషించు. ఇంతకీ ఏమిటి విశేషాలు ఉత్తరంలో'' అంది సుసీలమ్మ.

"ఆ ... ఏముంటాయ్. డబ్బులు జాగ్రత్తగా చూసి ఖర్చు చేయమని. ఎవరిద్వారానో పంపిస్తున్నారుట వచ్చే వారంలో. వాళ్ళకీ పిల్లెదిగి వస్తున్నారనీ, కాలేజీ చదువుల ఖర్చులు ఎక్కువగా ఉన్నాయనీ చాలా పురాణం వ్రాసింది కోడలు.''

"నీ ప్రయాణ సన్నాహ మెంతవరకూ వచ్చింది? పాస్ పోర్టులు వచ్చాయన్నావుగదా. టిక్కట్లు పంపిందా వనజ మరి?'' అడిగింది జానకమ్మ.

"అన్నీ సిద్ధంగానే ఉన్నాయి. రెండువారాల్లో ప్రయాణం. అదే చెప్పిపోదామని వచ్చా.''

"కూతురి పురిటికోసం గదా వెడుతున్నావ్. రెండు చేతులా పని ఉంటుందిలే. ఉత్తరం వ్రాస్తూండు తీరిక చూసుకొని. నువ్వు లేకపోతే నాతో ఆప్యాయంగా మాట్లాడే వాళ్ళె కరువయి పోయినట్లుంటుంది.'' అంటూ గుమ్మందాకా వచ్చి కంట తడ పెట్టుకుంటూ సాగనంపింది సుసీలను జానకమ్మ. ఆవిడ స్మృతిపథంలో గతం సినిమారీలులా తిరుగుతోంది. పాతికేళ్ళనాటి జ్ఞాపకాలు నిన్న మొన్న జరిగినట్లు తెరలు తెరలుగా జ్ఞప్తికి వస్తున్నాయి. పిల్లలందరిలో పెద్దకొడుకంటే ఆవిడకు పల్లమాలిన ప్రేమ. భర్త తనకు నలభై వయసులోనే గతించాడు. పెద్ద అబ్బాయి ప్రయోజకుడై తన సంసారానికి అండగా ఉంటున్నాడు అప్పటినుండీ.

కోడలు పురిటికి తనను తీసుకు వెళ్ళాడు అమెరికా. మొదట్లో కొంచం కొత్త అనిపించినా అక్కడ జీవన విధానానికి తను త్వరలోనే అలవాటు పడింది. పీట్జా, బీరు పంటివి ఇష్టంగానే అలవాటయ్యాయి. మట్టిరోడ్డులో నడిచి వెళ్ళి కూరల బజారులో అమ్మేల దగ్గర బేరాలాడి కొనుక్కోవడం వంటివిలేకుండా హాయిగా ఏ సి కారులో కూర్చుని షాపింగు చెయ్యడం అంటే సరదాగా ఉండేది. వచ్చిన చిక్కల్లా కోడలికి సహాయం చెయ్యడంలోనే. మనుమరాలికి డయిపర్లు మార్చడం వగైరా పనులు చేయవలసి వచ్చి నప్పుడు, 'నా కాలంలో నాపిల్లలకు చేశాను తప్పక. ఇప్పుడమేమీ చెయ్యలేను బాబూ'' అంటూ రిక్లైనరో కూర్చుని కబుర్లు చెబుతూండేవారు ఇంటికి వచ్చిన స్నేహితులతో. ఆ తర్వాత మరొకసారి అమెరికా వెళ్ళి గ్రీన్‌కార్డ్ వచ్చిన తర్వాత అప్పుడప్పుడు విజిట్‌కి వెడుతూండడం పరిపాటయిపోయింది. దాని వల్ల ముగ్గురు కొడుకులకూ ఇండియా రావడం ఖర్చు తప్పుతుందని ఆవిడ ఊహ.

* * *

ఆరోజ వనజ హడావిడిగా ఉంది. తల్లి సుసీలమ్మ, తండ్రి పరంధామయ్య గారు వస్తున్నారు ఆ సాయంత్రం ఇండియానుండి. వీకెండ్ ప్రయాణపుతేదీ పెట్టుకుంటే కొంచెం టిక్కట్లు ఖరీదు ఎక్కువని వారం మధ్యలో బుక్ చేసింది. అందు వల్ల వర్క్‌నుండి కొంచెం త్వరగా ఇంటికి వచ్చి బయలుదేరింది భర్త శేఖర్‌తో కెన్నెడీ ఎయిర్‌పోర్ట్‌కు. ఎయిర్‌ఇండియా విమానం అదృష్టవశాత్తు నిర్ణీత సమయానికే వచ్చింది. కష్టమ్స్ తతంగం అంతా పూర్తి చేసుకుని బయటపడ్డ సుసీల, పరంధామయ్యగార్లకు కూతురు, అల్లుడిని చూడడంతో ప్రయాణపు అలసట అంతా రపీమని మాయమయింది. వారుండేది న్యూజెర్సీ. గంటన్నర ప్రయాణంచేసి ఇంటికి చేరారు. తల్లి తండ్రులకు ఇంటిలో వసతులన్నీ చూపించి ఏది ఎలా వాడాలో చెప్పింది వనజ. పరంధామయ్యగారు గవర్నమెంటు ఉద్యోగంనుండి ఈ మధ్యే రిటైరయ్యారు. ఇద్దరు కూతుళ్ళూ, ఇద్దరు కొడుకులూ ఉంటున్నారు అమెరికాలో. అమ్మాయి వనజ తనకు సాయం కావాలని వ్రాస్తే సరేనని వచ్చారు. ఇక్కడ కూతురి సంసారరో పద్ధతులన్నీ క్రొత్తగా అనిపిస్తున్నాయి ఆయనకు. ఉదయమే లేచి వనజ, శేఖర్ లిద్దరూ హడావిడిగా తయారయి ఓ చేతితో కాఫీ కప్పుతో కారెక్కుతారు ఆఫీసులకి వెళ్ళడానికి. సాయంత్రం ఇంటికి వస్తూనే ఆరోజ చేయవలసిన పనుల జాబితాలో ఏం మిగిలి ఉన్నాయో చెక్ చేసుకొని రాత్రి భోజనం అయాక కాసేపు టి.వి. చూసి పడుకోవడంతో రోజు ముగుస్తుంది. మార్నాడు అదే చర్విత చర్వణం.

వనజ డెలివరీ డేట్‌కి పదిరోజులు ముందుగా శలవు తీసుకుని ఇంట్లో ఉంది. తల్లి తండ్రులకు కొంత కాలక్షేపంగానే ఉంది కూతురు ఇంట్లో ఉండడంతో. కాని అదెంతకాలమో సాగలేదు. మనుమరాలు పుట్టిన నెలరోజులకే ఉద్యోగంలో చేరిపోయింది. ఇక సుసీలమ్మ, పరంధామయ్యలకు ఇంటి బాధ్యత, మనుమరాలి పెంపకంతో, కాలం ఎలా గడుస్తోందో తెలియనంతగా నాల్గు నెలలూ గడిచి తిరిగి వెళ్ళే రోజు దగ్గర పడుతోంది.

"మా ప్రయాణం దగ్గర పడుతోంది గదమ్మా వనజా. రిజర్వేషను చేయించావా?'' అన్నారు పరంధామయ్యగారు.

"లేదు నాన్నా. మీవీసా మరొక ఆరునెలలు పొడిగించాం. మీరు నాదగ్గరే ఉంటే బేబీ విషయం నాకు బెంగ ఉండదు. బయట నర్సరీలో వదలాలంటే భయం నాకు.'' అంది వనజ చాలా కేజువల్‌గా. పరంధామయ్యగారికి ఏమనడానికీ తోచలేదు. కూతురు తన సాయం కావాలంటోంది. బాగుండదని ఊరుకున్నారు. కాలం గడుస్తోంది. మనుమరాలి మొదటి పుట్టినరోజ వైభవంగా జరిగింది. మర్నాడు పరంధామయ్యగారు కూతురుని అడిగారు,

"ఇంటికి వెళ్ళాలమ్మా '' అంటూ.

"రాజమండ్రిలో మునిగిపోయిన పనులు ఏమున్నాయి నాన్న మీకు. మీ ఇద్దరికీ గ్రీన్ కార్డ్‌కు అప్లయి చేశాం. ఇక్కడే ఉండురుగాని మాతో. మాకు మాత్రమెవరున్నారు ఇక్కడ'' అంది వనజ. పరంధామయ్యగారు సున్నితమనస్తత్వం గల మనిషి. పోనీలే. ఇండియాలో మాత్రం ఎవరున్నారు. పిల్లందరూ ఇక్కడే ఉన్నారు గదా. కొంతకాలం వాళ్ళకు సహాయంగా ఉందామనుకుంటూ ఆరేళ్ళకాలం గడిపేసారు. గ్రీన్‌కార్డ్ వచ్చింది. తర్వాత సోషల్ సెక్యూరిటీ చెక్స్ కూడా ప్రతినెల ఇద్దరకూ వస్తున్నాయి. వనజ మరొక బిడ్డను కూడ కన్నది. పిల్లలిద్దరికీ స్కూలుకు వెళ్ళే వయస్సు వచ్చింది. సుసీలమ్మగారికి ఒంటరితనం బాధిస్తోంది.

సంక్రాంతి పండగ ఆరోజ. "ఏంపిండి వంటలు చెయ్యమంటావ్?'' అల్లుడిని అడిగింది. శేఖర్ నోటినుండి ఇంకా ఏమాటా రాకుండానే వనజ అందుకుంది. ''బొబ్బట్లు మీ అల్లుడికి ఇష్టం అమ్మా. ఆ చేత్తోనే పెరుగుగారెలు, పులిహార, కూరలు, పులుసు చేసెయ్యి. ఈ మధ్య ఎవరినీ డిన్నరుకి పిలవలేదు. ఓ పది ఫామిలీస్ ఉంటాయి. ఫోన్ చేస్తాను అందరికీ. నేను ఒక్కదాన్ని ఇంత వంట చెయ్యలేను."

ఇంతకీ ఆ రోజు శుక్రవారం. వనజ వర్కుకి వెళ్ళిపోయింది స్నేహితులని రాత్రి భోజనానికి పిలిచి. జానకమ్మగారికి మతిపోయినంత పనయింది వనజ మాటలు విని. డెబ్బయి ఏళ్ళు దగ్గర పడుతున్న మనిషి. సాయంత్రంలోపుగా ఎలా చెయ్యగలనా ఇంత వంటా అని కంగారు తో కదిలారు వంటింటిలోకి. పరంధామయ్యగారు స్వతహాగా పాకశాస్త్రంలో కుతూహలం గల మనిషి. భార్య కంగారు చూసి, ధైర్యం చెప్పి, బొబ్బట్లు వండడం, పిండి రుబ్బి గారెలు వేయడం వంటి పనులు తను చూసుకుని, భార్యా భర్తలిద్దరూ మొత్తానికి పదార్థాలన్నీ తయారుచేసి టేబిలుపై అమర్చి ఉంచారు వనజ వచ్చేసమయానికి. పార్టీ ముగిసి రాత్రి పడుకోబోతుండగా వాషింగ్టను నుండి కొడుకు ప్రభాకరం ఫోనుచేశాడు.

"నాన్నగారూ! నేను, రమ హవాయి కాన్ఫరెన్స్‌కు వెడుతున్నాం. పదిరోజులపాటు మీరు అమ్మ వచ్చి ఇంట్లో బాబు రవితో ఉండాలి." సరేనని సుసీలమ్మ, పరంధామయ్య గార్లు కొడుకు దగ్గకు వెళ్లారు. ప్రభాకరం , రమ ఇద్దరూ డాక్టర్లు. వారిల్లు ఇంద్రభవనంలా ఉంది.

వీళ్ళిద్దరకూ క్రిందభాగంలో గెస్టు రూము అన్ని వసతులతో ఉంది. కూతురు వనజ దగ్గర ఉన్నప్పుడు రెండుపూటలా భోజనమే చేసేవారు. కోడలు దగ్గరకు వచ్చాక ఆ అలవాట్లో మార్పులు వచ్చాయి.

"రోజూ రెండుపూటలా అన్నం, ఆవకాయలూ వగైరా తింటే శరీరానికి మంచిది గాదు. మీకు బి.పి. సుగర్ ఉన్నాయి గదా. ఉప్పు, తీపి తినకూడదు. పైగా మీకు హెల్త్ ఇన్స్యూరన్స్ కూడ లేదు. ఏదైనా వస్తే ఖర్చు భరించలేం" అంటూ అన్నీ కంట్రోల్లో ఉంచింది కోడలు రమ. జిహ్వా చచ్చిపోయినట్లయింది సుసీలమ్మగారికి పథ్యపు భోజనంతో.

ఓ సాయంత్రం తోచక కొడుకు ఇంట్లోనే ఉన్నాడు గదా అని అడిగారు,

"ప్రభాకరం గుడికి వెడతావురా " అని.

"ఆ గుళ్ళు గోపురాలకు తీసుకు వెళ్ళే ఓపికలేదు నాకు. ఆ పూజలేవో మనస్సులోనే చేసుకో. ఇంట్లో ధూపం, దీపం రోజూ వెలిగిస్తే ఇల్లంతా పట్టేస్తుంది వాసన" అన్నాడు ప్రభాకరం.

ఏమనడానికి నోరు రాలేదు ఆవిడకు. మరొక కూతురు కమల బోస్టనులో ఉంది. ఆవిడ దగ్గరకు వెళ్ళారు చూద్దామని జానకీ పరంధామయ్యలు. కమలకు సంతానంలేదు. అల్లుడు ఉద్యోగరీత్యా తరచూ దేశం తిరుగుతూ ఉంటాడు. కమలకూడ ఉద్యోగం చేస్తుంది. కొంచెం ఓవర్‌వెయిట్ వలన చాలా స్ట్రిక్ట్ గా ఉంటుంది ఆహార విషయంలో. తల్లి తండ్రులకు తమ ఇద్దరికోసం చేసుకు తినడానికి ఇబ్బందిగా ఉండేది. కొద్దికాలం గడిచింది. ఓరోజు అన్నారు పరంధామయ్యగారు కమలతో.

"కమలా! మనస్సు ఇంటిమీదకు మళ్ళిందమ్మా. ఆరేళ్ళపైగా అయింది గదా వచ్చి. బుద్ధి అటువైపు తిరుగుతోంది జ్ఞాపకాలతో ."

"సరే నాన్నా. అలాగే చూద్దా" మంటూ తల్లి తండ్రుల ప్రయాణానికి అన్ని ఏర్పాట్లూ చేసి ఎక్కించింది విమానం. బొంబాయినుండి స్వగ్రామం చేరుకున్నాక ఆయన ప్రాణం స్థిమిత పడింది. 'జననీ జన్మ భూమి' అన్నారు మరి మనవాళ్ళు. వారంరోజులు విశ్రాంతి తీసుకున్నాక తన చిన్ననాటి నేస్తం జానకమ్మను చూడటానికి బయలుదేరింది సుసీలమ్మగారు. గుమ్మంలోకి అడుగు పెట్టిన సుసీలను చూసి మొహంమింతైంది జానకమ్మకు.

"రా సుసీలా! ఎప్పుడు తిరిగి వచ్చా" రంటూ యోగక్షేమా లయాక "అమెరికా విశేషాలేమిటి. అన్ని ఏళ్ళుండిపోయారేమిటి అమెరికాలో. నువ్వులేక నాకు రోజులు యుగాలుగా గడిచాయనుకో". జానకమ్మ మొహంలో ఎంతో కుతూహలం, మరెన్నో ప్రశ్నలు పోటీపడుతున్నాయి.

"ఏం చెప్పమంటావ్ జానకమ్మా. ఎళ్ళే వరకే మనవంతుగాని రావడానికి మనకు స్వతంత్రం లేదుగదమ్మా" అంది సుసీలమ్మగారు. ఆశ్చర్యంగా చూసింది జానకమ్మ.

"అమ్మాయి వనజకు సాయం అవసరమైనంత వరకూ బాగానే ఉంది. కావాలని మమ్మల్ని ఉంచేసుకున్నారు. పిల్లెదిగి స్కూలుకు వెళ్ళడం మొదలుపెట్టాక బరువయిపోయాం అందరికీ. ఎప్పుడు బయట పడదామా అనిపించింది ఆ రొంపిలోనుండి." అంది సుసీలమ్మ.

"అదేమిటి సుసీలా అలా మాట్లాడుతున్నావు. నువ్వు కట్టిన చీర, వంటిపై నగలు చూస్తూంటే మీ పిల్లలు మిమ్మల్నెంత అపురూపంగా చూసుకున్నారో తెలుస్తూనే ఉంది." అంది కొంచెం కనిపించని అసూయతో.

"ఔనులే. దూరపు కొండలు నునుపంటారు మరి. దగ్గరకెడితే కనిపిస్తాయి మిట్టపల్లాలు. అయినా ఈ చీరలూ, నగలూ మాసంతానం నువ్వనుకున్నట్లు మాపై ప్రేమతో ఇచ్చినవి కావులే.

"మరి?" ఆశ్చర్యంగా నోరు తెరిచింది జానకమ్మ.

"అమెరికాలో అరవైఅయిదు సంవత్సరాలు దాటిన పెద్దవాళ్ళకు గవర్నమెంటువాళ్ళు సోషల్ సెక్యూరిటి అని డబ్బులిస్తారుట. మా ఇద్దరికీ చెరొక మూడువందలు డాలర్లు వస్తున్నాయి గత మూడేండ్లనుండి. అదే ఈ చీరల వెనుకనున్న కథ" అంది సుసీలమ్మ కట్టుకున్న చీరను చేసుకుని మురిసిపోతూ.

"అమెరికా వాళ్ళు ప్రపంచంలో అన్నిటా ముందంజ వేసి నాయకులమంటారు అన్నింటిలో. ఇంత దమ్మలనుకోలేదు" అనుకుంటోంది జానకమ్మ స్వగతం – తనకు కూడ అటువంటి ఆదాయం తనకొడుకు ఎందుకు ఏర్పాటు చెయ్యలేదో అని బాధను మనసులోనే దిగమింగుతూ. ఇంతకూ జానకమ్మ గారికి తెలియని ఒక పరమరహస్యం – తనకొడుకు ఎవరకీ తీసిపోడనీ, ఆవిడకు కూడ ఆ సేక్రెడ్ కౌ నుండి ఆదాయం వస్తోందనీ, అందులోనుండే నెలకు మూడువేలరూపాయలు ఇంటి ఖర్చుకోసం పంపుతున్నారనే విషయం.

ఓ నాల్గు నెలలు గడిచిన తర్వాత సుసీలమ్మగారు భర్తతో "ఏమండీ, మళ్ళీ మనం తిరిగి అమెరికా ఎప్పుడు వెడదాం? వెళ్ళకపోతే ఇప్పుడు వచ్చే ఆరువందల డాలర్లు ఇవ్వడం మానేస్తారేమో" అంది డాలర్ల రుచి మరిగిన సుసీలమ్మ.

ఆరు బయట దొడ్లో మంచంమీద పడుకుని వెన్నెల అందాన్ని ఆస్వాదిస్తున్న పరంధామయ్యగారికి ఆవిడ మాటలు కించిత్ ఆశ్చర్యాన్ని నవ్వును తెప్పించాయి.

"జానీ, మన ఇంట్లల్ మనం స్వతంత్రంగా బ్రతుకుతూ, ఉన్నదాంట్లో తృప్తిగా గడిపే ఆనందం ఆ డాలర్లలోనూ, ఆ ఇంద్రభవనాలోనూ వస్తుందనుకోవడం నీ భ్రమ. ఒకరి అదుపాజ్ఞలో లేకుండా ఇలా స్వేచ్ఛగా మనకు తోచినది చేసుకుంటూ కాలాన్ని గడపగల్గడం ఎంత అదృష్టం! జీవితంలో మనం ఆ అదృష్టానికి దూరమయాం అక్కడ ఉండి. అనవసరమైన ఆలోచనలేమీ పెట్టుకోక హాయిగా గడుపుదాం శేషజీవితాన్ని" అంటూ ఇంట్లోకి దారి తీశారు నిద్రాదేవి పిలుస్తుండగా.

* * * * *

**(రచయిత్రి అనుమతి పూర్వకంగా పునఃప్రచురింప బడ్డది.**
**మొదట 'అమెరికా కథానికలు 'లో ప్రచురించ బడినది.)**




# CALL INDIA FOR 59¢ / MIN

**ANYTIME 24 HRS. / DAY - 7 DAYS / WK.**

| Country | ¢/minute | Country | ¢/minute |
|---|---|---|---|
| Australia | 49 | Japan | 59 |
| Canada | 29 | Singapore | 59 |
| Hong Kong | 59 | UK | 39 |
| Bahamas | 59 | Norway | 59 |
| France | 59 | Switzerland | 59 |

(Minimum Purchase $100 & $5
Processing fee = 170 Minutes to India)

**No** Activation Fees
**No** Added Surcharge
**No** Switching Present Carrier
**No** Monthly Fees
**No** Fine Print
**No** Minimum Usage Required

**SEND YOUR CHECK OR MONEY ORDER TO:**

U.S. Universal INC.
N5152 Summit Drive
Fond du Lac, WI 54935

1-800-929-9996
Tel: 414-929-8696
Fax: 414-922-7024

Laxman Kailas, President

**DOMESTIC LONG DISTANCE LOW RATE CARDS ALSO AVAILABLE**

# స్వరనిధికి స్వర్ణకిరీటం

-దూసి ధర్మారావు, A.P.

గానసుధాకర, గాయక శిఖామణి, వాగ్గేయకార వాచస్పతి, సంగీత-మహోపాధ్యాయ, సంగీత సార్వభౌమ, సంగీత భూపతి, నాద సురార్ణవ, నాదయోగి, కళా సరస్వతి, సంగీత పుంభావ సరస్వతి, పద్మ విభూషణ డా. మంగళంపల్లి బాలమురళీ కృష్ణ గారికి, జూన్ 29 సాయంత్రం విశాఖ కళాభారతిలో అపూర్వమైన సంగీత సామ్రాజ్య పట్టాభిషేకం, స్వర్ణ కిరీట ధారణ జరిగాయి.

పరమ భాగవత మౌనివర సనకసనందన సుర కింపురుష నారద తుంబురుల వంటి మహాపురుషులూ, అన్నమయ్య, త్యాగయ్య, క్షేత్రయ్య, రామదాసు వంటి వాగ్గేయకారులు స్వర్గంలో బారులు తీరి డా. బాలమురళిని ఆశీర్వదించారు. బాలమురళీ గాన రసమాధుర్యం హృదయారవిందాలలో నింపుకుని బ్రహ్మానందం అనుభవించేవారూ, సామగాన లోల మనసిజ లావణ్య ధన్య మూర్ధన్యులూ, ఎందరో మహానుభావులు ఆనాటి సభని అలంకరించారు.

అందుకే ఆరోజు 'కళాభారతి' విశాఖకు తరలి వచ్చిన గంధర్వ లోకంలా అనిపించింది. కర్ణాటక సంగీత చరిత్రలో ఆ రోజు సువర్ణాక్షరాలతో లిఖించ దగినది. కర్ణాటక సంగీత రంగంలో బాలమురళి చేరనోచని తీరాలు లేవనీ, సంగీత కేతనాలు నింగి అంచులలో ప్రతిష్ఠించి జైత్రయాత్రలు పూర్తి చేసారనీ, గండ పెండేరాలూ, గజారోహణాలూ, సింహతలాటాలూ, బిరుదులూ, పదవులూ, గగనాలూ, సాగరాలూ, సంగీత విజయాలూ పూర్తి చేసిన ఒక స్వరసామ్రాట్టుకు కళాభారతి చేసిన సంగీత సామ్రాజ్య పట్టాభిషేకం ఇది.

సంగీత ప్రపంచానికి ఎల్లలు లేవనీ, తూర్పు పడమర లొకటి చేస్తూ బాలమురళి చేసిన UK, USA, కెనడా, ఇటలీ, ఫ్రాన్స్, శ్రీలంక, మలేషియా, సింగపూర్, స్విట్జర్లాండు వంటి ప్రపంచదేశాల పర్యటనలు విశ్వశాంతీ సామరస్యం పాటతోనే సాధ్యమని ఋజువు చేసాయి. ఈ విధంగా మనకూ మన దేశానికీ నవరత్నా భరణమైన ఒక తెలుగు కిరణానికి ఒక వెలుగు కిరణానికి, నవరత్న భూషితమైన స్వర్ణకిరీటం ఆభరణంగా బహూకరించి తెలుగు జాతి తనను తానే గౌరవించుకుంది.

ఆ సాయంత్రం పూర్ణకుంభంతో మేళతాళాలతో విశాఖ సంగీతాభిమానులు స్వరనిధికి స్వాగతం పలికారు. శ్రీ సి.యస్.యన్. రాజు తన అధ్యక్షోపన్యాసంలో ఈ మహా సంకల్పమూ పూర్వాపరాలు, ఉత్తరాంధ్రలో తమ కళాభారతి వహిస్తున్న సాంస్కృతిక నేతృత్వమూ, సమీప భవిష్యత్తులో తాము చేయాలనుకుంటున్న ఘనకార్యాలూ వివరంగా తెలియజేసారు.

వేలాది అన్నమయ్య పదాలకు స్వరకర్త, సంగీత కళానిధి నేదునూరి కృష్ణమూర్తి మాటాడుతూ, బాలమురళి సంగీత పరిశోధన లోని నిగూఢ విషయాలనూ 72 మేళకర్త రాగాలలో ఆయన చేసిన కృషినీ ప్రశంసిస్తూ, సంగీతంలో 'జీనియస్' అనేమాట ఆధునికులలో ఒక్క బాలమురళికే చెందుతుందని వివరిస్తూ, సభికుల హర్షధ్వానాల మధ్య బాలమురళిని సంగీత యుగ కర్తగా అభివర్ణించారు.

సంగీత సరస్వతికి వర్ణాలూ, కృతులూ, జావళీలూ, తిల్లానాలూ నిరంతరం పట్టు వస్త్రాలుగా సమర్పిస్తున్న బాలమురళిని నగర మేయర్ శ్రీ సబ్బంహరి శాలువతో సత్కరించారు. ఆయన మాటాడుతూ భవిష్యత్తులో బాలమురళి ఏ రాజకీయ నాకుని మీదా ఏవగింపుతోనూ 'ఆంధ్రదేశం లో పాడను' అనేలాంటి కఠోర నిర్ణయాలు తీసుకోకుండా ఉండాలని విజ్ఞప్తి చేసారు. విశాఖ జిల్లా కలెక్టర్ శ్రీ గోపాల్, రాబోయే విశాఖ ఉత్సవాలలో బాలమురళి సంగీత సేవలు వినియోగించుకోగలమని వివరించారు.

తమ రామాయణ ప్రవచనాలతో విశాఖ వాసులను పునీతం చేస్తున్న అపర వాల్మీకి శ్రీ శ్రీభాష్యం అప్పలాచార్యులవారు తమ కర స్పర్శతో డా. బాలమురళికి స్వర్ణకిరీట ధారణ చేసారు. ఆయన అనుగ్రహ భాషణం చేస్తూ, బాలమురళి పేరులో గల సంగీత ఔన్నత్యాన్ని వివరించి, చక్కని సంగీత సాహిత్యాలతో వాగ్దేవిని ఆరాధిస్తున్న బాలమురళి ప్రతిభ అనుభవైక వేద్యమనీ అనితర సాధ్యమనీ ప్రశంసించారు.

కళాప్రపూర్ణ గణపతిరాజు అచ్యుతరామరాజు పరికల్పన చేసిన సన్మాన పత్రాన్ని శ్రీ ఎన్.ఎ.ఆర్. శాస్త్రి చదివి వినిపించారు. వాసవీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత శ్రీ గ్రంధి ఈశ్వరరావు సమర్పించారు.

గానమే కాదు, వయొలిన్, మయోలా, కంజీరా, వీణ, మృదంగం వంటి ఎన్నో వాద్యవిన్యాసాల పూలమాలలతో సంగీత సరస్వతీ కంఠసీమను అలంకరిస్తున్న బాలమురళి గారిని వేదికపైనున్న పెద్దలూ, విశాఖ నగర సంగీతాభిమానులూ పూలదండలతో ముంచెత్తారు.

తనకు జరిగిన స్వర్ణకిరీట ధారణ మహోత్సవంలో మాటాడుతూ విశాఖ కళాభారతి పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ సెంటర్ వారికి బాలమురళి కృతజ్ఞతలు తెలిపారు. ఇది సంగీత సరస్వతికి జరిగిన సన్మానమని వివరించారు. స్వర్ణకిరీటంతోనే పోడియం నుండి తన ప్రసంగం ప్రారంభిస్తూ 'నన్ను నేనింకా చూసుకో లేదు. చాలా బాగున్నానట. ఇన్నాళ్ళూ సంగీత రంగంలో మకుటం లేని మహారాజుగా అందరూ ప్రశంసించే నన్ను విశాఖ సంగీతాభిమానులు మకుటం గల మహారాజును చేసారు' అని చమత్కరించారు.

పరమాచార్యుల కోవకి చెందిన శ్రీ శ్రీభాష్యం వారి చేతులు మీదుగా జరిగిన ఈ సన్మానం చూసి తమ తలిదండ్రులూ, గురువులూ సంతోషిస్తారన్నారు. తన కృషిని వివరిస్తూ, మున్ముందు ఆయన చేపట్టబోయే 'సంగీత వైద్యం'Music therapy project ఎన్నో విదేశాలవారు కోరుతున్నప్పటికీ ఆంధ్రదేశం లోనే ప్రారంభిస్తానని ప్రకటించారు. తనపై ఇంత గౌరవం ప్రకటించిన విశాఖలో ఒక శాఖ తప్పక ఏర్పాటు చేస్తానని వివరించారు. ఈ సన్మానం తన బాధ్యతను పెంచిందనీ, దేశ విదేశాలలోని సంగీతాభిమానుల కోసం ఇంకా ఏదో చెయ్యాలనే తపన తనలో నిరంతరం ఉంటుందనీ, త్వరలో తన ఆలోచనలకు కార్యరూపం ఇస్తాననీ అన్నారు. కళాభారతి కార్యదర్శి శ్రీ సుసర్ల గోపాల శాస్త్రి వందన సమర్పణ చేసారు.

### అరుదైన కచేరీ

ఆ మర్నాడు జూన్ 30న, సుమారు 6,7 సం.రాల ఎదురు చూపు తర్వాత డా. బాలమురళి గారి పూర్తి స్థాయి కచేరీ కళాభారతిలో విశాఖ వాసులకు విందు చేసింది.

'అమృతవర్షిణి' రాగం లోని స్వీయ రచన 'సిద్ధి వినాయకం సఫలీకృతేన' కీర్తన కచేరీకి అద్భుతంగా నాంది పలికింది.

అరుదుగా వినబడే 'సుముఖాన నిలువ గలుగు' త్యాగరాజ కీర్తన, అంతే అపురూపమైన 'కోకిలవరాళి' రాగంలో పాడి శ్రోతలకు విందు చేసారు.

తర్వాత 'సావేరి' రాగం లోని అతి సున్నిత స్వర స్థానాలను స్పృశిస్తూ మందరం నుంచి పైపంచమం వరకు గల అన్ని స్వర సౌందర్యాలను తన ఆలాపనలోఅలవోకగా గానం చేస్తూ, ఆరాగంలో గాంధార స్వరం ఆధారంగా కరుణ రసావిష్కరణం చేసిన తీరు శ్రోతల్ని మైమరపింప చేసింది.

వెంటనే లలితమైన మోహనరాగం కొద్దిగా ఆలపించి 'తులసీ! జగజ్జననీ' పాడి కళాభారతి వాతావరణాన్ని లాలిత్యంలో ముంచెత్తారు. తన స్వీయ రచన 'పావనీ! పరాందేవీ' పాడి, మరొక అపూర్వమాన 'హరియే గతి' రాగమాలికలో విశిష్టమైన స్వర రచనా నైపుణ్యంతో శ్రోతల్ని మంత్ర ముగ్ధుల్ని చేసారు.

'మారువ ధన్యాసి' లో 'మృదు భాషణ నతవిభీషణ' త్యాగరాజ కీర్తన తర్వాత, శ్రోతల విజ్ఞప్తి మేరకు స్వీయ రచన 'సద్గురుని స్మరింపుము' హంసవినోదిని కీర్తన ప్రధాన కీర్తనగా పాడి పరవశింప చేసారు. ఒక జయదేవుని అష్టపది, ఒక రామదాసు కీర్తన, రవీంద్ర సంగీతం, అహిరిభైరవి లో స్వీయ రచన తిల్లానాతో లలిత లలితంగా కచేరి ముగించారు.

వయొలిన్‌పై సిక్కిల్ భాస్కరన్, మృదంగం పై యువ కళాకారుడు ఎస్. సురేష్, ఘటం మీద నేమాన సోమయాజులు చక్కగా సహకరించారు.

ప్రోగ్రామ్ కన్వీనర్ శ్రీ ఎమ్.ఎస్. శ్రీనివాస్, కార్యదర్శి కందాళం శ్రీనివాసరావు, మానేజర్ శ్రీ భాస్కరరావుల నిర్వహణ సామర్థ్యం ప్రశంసనీయమైనది.

కర్ణాటక సంగీత చరిత్రలో అపురూపమైన ఈ స్వర్ణ కిరీట ధారణ మహోత్సవం వ్యాఖ్యాతగా నాకు కలిగిన అవకాశం పూర్వజన్మ సుకృతం.

'కళలాయుష్మంతములై అలరారెడి నెలవు స్వర్గమగు చెలికాడా!' అంటారు మహాకవి గుర్రం జాషువా.

ఇంత మంచి కార్యక్రమాలు రూపకల్పన చేస్తూ, నిర్వహిస్తూ, త్యాగయ్య గుడి కట్టి ఆరోధనోత్సవంబేటేటా చేస్తున్న శ్రీ సి.ఎస్.ఎన్. రాజుగారు ధన్యులు. విశాఖ సంగీతాభిమానులు ఆయన కృషిని వేనోళ్ళతో ప్రశంసిస్తున్నారు.

## సత్యవాణి ( నీతి పద్యాలు )

ఆ//వె//
చదువు సంధ్యలిచ్చి చల్లగా బ్రోచెడు
జ్ఞానలక్ష్మివమ్మ జలజవమ్మ
బాసరందు నున్న బ్రాహ్మిణి వోయమ్మ
శ్యాము పలుకు వాక్కు సత్యవాక్కు

ఆ//వె//
షిరిడి బాబయన్న చిందులు వేసెడు
భక్త కోటి కోర్కె బాబ దీర్చు
కలియుగమున గాంచ కామధేనువితడు
శ్యాము పలుకు వాక్కు సత్యవాక్కు

ఆ//వె//
విద్యనరయు వాడు వినయుడై చరియింప
ఆకతాయితనము అణగి పోవు
హద్దు నెరుగు వాడె బద్ధుడై జీవించు
శ్యాము పలుకు వాక్కు సత్యవాక్కు

ఆ//వె//
నీతిలేని వాడు నేర్పగా బూనెను
ధర్మ పథము గూర్చి దయను గూర్చి
మేకవన్నె పులులు మితిమీరు లోకమ్ము
శ్యాము పలుకు వాక్కు సత్యవాక్కు

ఆ//వె//
స్వేచ్ఛలేని జాతి సేవయే వృత్తిగా
బ్రతుకు బండిలాగు బాధతోడ
పంజరంబు చిలుక పలుకునా శాంతిగా
శ్యాము పలుకు వాక్కు సత్యవాక్కు

ఆ//వె//
అప్పులేని వాడె అధికుడు ధరలోన
అప్పు చేయ వలదు ముప్పువచ్చు
ఉన్నదానియందె ఉండురా సంతృప్తి
శ్యాము పలుకు వాక్కు సత్యవాక్కు

ఆ//వె//
అన్నదమ్ముల వలె ఆత్మీయులై యుండ
పుడమి తల్లి మేను పులకరించు
భారతీయుడైన భాగ్యంబు నొందురా
శ్యాము పలుకు వాక్కు సత్యవాక్కు

ఆ//వె//
రాజకీయమందు రాణించ వలెనన్న
ప్రజల సేవ కొరకు పాటుపడుము
త్యాగ బుద్ధిలోనె ధర్మంబు నిల్చును
శ్యాము పలుకు వాక్కు సత్యవాక్కు

ఆ//వె//
అడవులున్నగాని అన్నము లభియించు
మనిషి మూర్ఖుడగుచు మసలరాదు
వృక్ష జాతి లేక వృద్ధిని గనలేము
శ్యాము పలుకు వాక్కు సత్యవాక్కు

ఆ//వె//
విశ్వ వీధియంత విస్పోటమయముగా
పరిణమించె నేడు పాడు జగతి
బుద్ధ బోధ నేడు బుద్బుద మాయెరా
శ్యాము పలుకు వాక్కు సత్యవాక్కు

ఆ//వె//
భాగవతము నొసగె బమ్మెర పోతన్న
తెలుగు జాతికెల్ల తెరువు జూప
భక్తుడైన వాడె బంధంబు బాయురా
శ్యాము పలుకు వాక్కు సత్యవాక్కు

–శంకరమంచి శ్యాంప్రసాద్
**Palakurthi, AP**

## కార్మిక ప్రతిజ్ఞ

కష్టపడే కార్మికులం
సేఫిటీకి నడుం బిగిస్తాం
డ్యూటిలో త్రాగం ఎప్పుడు
యంత్రాలతో సరసాలాడం
కులమతాలకు తావివ్వం
ప్రగతికి బాటలేస్తాం
ఫ్యాక్టరీ కూత మాకెప్పుడు
వినపడు సుప్రభాతం
గోదావరి నది ఒడ్డున
నిర్మించిన కర్మాగారం
భద్రాచల పేపరు బోర్డు
మా ధ్యేయం వర్కు హోర్డు.

–దూపాటి
శేషుకుమారాచార్యులు
**Sarapaka, AP**



Tel:(212) 888-3900

Fax: (212) 888-4783

**SVR SECURITIES, INC.**
**155 E. 55TH STREET..SUITE 4K**
**NEW YORK, NY 10022**
Member NASD/SIPC

**Vaikunta Murty Gulivindala**
*President*

**(800) 469-5592**

***SVR*** is successful brokerage house offering a wide range of investment choices. Our investment philosophy consists of capital preservation, growth, personalized service and client satisfaction.

SVR

*Investment Choices*

***STOCKS & BONDS**
*Treasuries & Options
*IRA and Pension Plans
*Mutual Funds
*Zero Coupon Bonds & CD's

***Accounts Insured up to $50 million***

*Clearing Agent*
***Pershing/DLJ Secutities***

***Traders and Broker Inquiries welcome!***



# KALA-BHAVAN

( School of Indian Dances )

is glad to announce that

***KUCHIPUDI*** dance
classes are being conducted by

**Indira Sree Ram**
(Disciple of Vempati Chinna Satyam)

***at New Jersey, Queens,***
***Long Island and Connecticut***



**We are also holding a "KUCHIPUDI" DANCE SUMMER CAMP.**
**Please call for further information and for the nearest location to you.**

**516-775-1389** **203-847-3785** **908-985-5156**

# DAMA VENKAIAH ASSOCIATES



## TAXES, INSURANCE & PENSION SERVICES (T.I.P.S)

## EXPERTISE ON ESTATE TAXES

**140-14 Laburnum Avenue**
**Flushing, NY 11355**

(718) 762-7173, (718) 961-3654, (908) 463-1220
Fax: (718) 359-7384

Seminars on Estate Taxes, Insurance & Pension
Call for convenient locations

# A half century of low cost

**20-year dividend histories**
**Whole life, Male age 35, Issues 1921-1970**

| Year: | Ranked first: | NML rank: |
|---|---|---|
| 1941 | Metropolitan | 2 |
| **1942** | **Northwestern Mutual** | 1 |
| **1943** | **Northwestern Mutual** | 1 |
| **1944** | **Northwestern Mutual** | 1 |
| **1945** | **Northwestern Mutual** | 1 |
| 1946 | Mutual Life Assurance, Canada | 2 |
| **1947** | **Northwestern Mutual** | 1 |
| 1948 | Teachers Insurance & Annuity | 2 |
| 1949 | Mutual Life Assurance, Canada | 2 |
| 1950 | Mutual Life Assurance, Canada | 2 |
| 1951 | Mutual Life Assurance, Canada | 2 |
| 1952 | Mutual Life Assurance, Canada | 2 |
| 1953 | Mutual Life Assurance, Canada | 3 |
| 1954 | Great West, Canada (non-par) | 3 |
| 1955 | Manufacturers (non-par) | 4 |
| 1956 | Metropolitan | 2 |
| 1957 | Metropolitan | 2 |
| **1958** | **Northwestern Mutual** | 1 |
| 1959 | Metropolitan | 3 |
| 1960 | Metropolitan | 2 |
| 1961 | Metropolitan | 2 |
| **1962** | **Northwestern Mutual** | 1 |
| **1963** | **Northwestern Mutual** | 1 |
| 1964 | New York Life | 2 |
| 1965 | Mutual of New York | 7 |
| 1966 | Mutual of New York | 7 |
| 1967 | John Hancock | 3 |
| 1968 | John Hancock | 2 |
| 1969 | John Hancock | 2 |
| **1970** | **Northwestern Mutual** | 1 |
| **1971** | **Northwestern Mutual** | 1 |
| **1972** | **Northwestern Mutual** | 1 |
| **1973** | **Northwestern Mutual** | 1 |
| **1974** | **Northwestern Mutual** | 1 |
| **1975** | **Northwestern Mutual** | 1 |
| **1976** | **Northwestern Mutual** | 1 |
| **1977** | **Northwestern Mutual** | 1 |
| **1978** | **Northwestern Mutual** | 1 |
| **1979** | **Northwestern Mutual** | 1 |
| **1980** | **Northwestern Mutual** | 1 |
| **1981** | **Northwestern Mutual** | 1 |
| **1982** | **Northwestern Mutual** | 1 |
| **1983** | **Northwestern Mutual** | 1 |
| **1984** | **Northwestern Mutual** | 1 |
| **1985** | **Northwestern Mutual** | 1 |
| **1986** | **Northwestern Mutual** | 1 |
| **1987** | **Northwestern Mutual** | 1 |
| **1988** | **Northwestern Mutual** | 1 |
| 1989 | State Farm | 2 |
| **1990** | **Northwestern Mutual** | 1 |

**Source: Best's Review, Best's Flitcraft Compend**

With Best's first study using historical 20-year interest-adjusted cost indexes in 1973, Northwestern began an unprecedented 16 consecutive first-place rankings.

But what happened before Best's 20-year actual histories using interest-adjusted cost indexes?

Northwestern Mutual's Actuarial Department, compiled an independent study of policies issued as far back as 1921 — 50 years of 20-year dividend histories. Included were companies ranked among the current top 25 in assets, among them several companies issuing nonparticipating policies. Their research shows 28 first-place rankings by Northwestern in the last 50 years.

Companies ranking first with the lowest 20-year interest-adjusted surrender cost index since 1941 are:

| Company | 1st-place rankings |
|---|---|
| Northwestern Mutual | 28 |
| Metropolitan | 6 |
| Mutual Life Assurance, Canada | 6 |
| John Hancock | 3 |
| Mutual of New York | 2 |
| Great West Life, Canada | 1 |
| New York Life | 1 |
| Teacher's Insurance & Annuity | 1 |
| Manufacturers | 1 |
| State Farm | 1 |

**Northwestern Mutual Life®**

The Quiet Company.® Where actions speak louder than words.

## 2nd Convention of World Telugu Federation, December 27- 29, 1996, Hyderabad, India

Work is progressing briskly on the convetion. An office is set up at Kakatiya Hotel, Hyderbad.Representatives from several countries are participating. The convention is focussed on cultural , youth and technology exchange and investment opportunities. In addition, literary and cultural programs, industrial seminars aimed at selected and specific industries, industrial exhibition and special tours for benefit of resident and non-resident Telugus are planned. Several committees are formed. Hotel rooms are booked at concessional rates. Your participation to make the convention a success will greatly be appreciated. **It is requested** of the affiliated organizations to publicize the news about the convention, to solicit and encourage participation. **In order to plan** and effectively organize hospitality for the participants your early response will be greatly appreciated.

For further information please contact:
Mr. U. Visveswar Row
Secretary-General, World Telugu Federation
143 Habibullah Road, T'Nagar
Madras - 600 017, T.N., India
Phone: inter.+ 91- 44- 826 4232
Fax: inter + 91- 44 -825 6971 (Attn.: x 263)

## ప్రపంచ తెలుగు సమాఖ్య ద్వితీయ సమ్మేళనము

*డిసెంబరు 27-29, 1996, హైదరాబాదు, ఆం.ప్ర*

ఈ సమ్మేళనపు పనులు చురుకుగా జరుగుతున్నవి. కాకతీయహోటలులో ఆఫీసు ఏర్పాటుచేయబడింది. ఎన్నో దేశములనుండి ప్రతినిధులు వస్తున్నారు. ఈ సమ్మేళనములో పరస్పర సాంస్కృతిక, యువజన, సాంకేతిక, పెట్టుబడుల విషయాలకు ప్రాధాన్యతనివ్వబడుతూండడం మీకు విదితమే. ఇవేగాక, పెక్కు సాంస్కృతిక, సారస్వత కార్యక్రమాలు, వాణిజ్య, పరిశ్రమ చర్చాసభలు, వాణిజ్య ప్రదర్శన, ఆంధ్రులకు, ప్రవాసాంధ్రులకు ప్రత్యేక పర్యటనలు మున్నగువాటికి ఏర్పాట్లు జరుగుతున్నవి. ఎన్నో హొటలుగదులు ప్రత్యేకంగా కేటాయించబడ్డాయి. మీరందరూ ఈ సమ్మేళములో పాల్గొని దిగ్విజయం గావించగలరని ఆశిస్తున్నాము. ప్రపంచ తెలుగు సమాఖ్య అనుబంధ వ్యవస్థలు ఈ సమ్మేళనవమును గురించి విరివిగా ప్రచారణ జరిపి, ఎక్కువ సంఖ్యలో ప్రతినిధులు పాల్గొనుటకు ప్రోత్సాహించమని కోరుతున్నాము. వస్తున్నవారికి తగిన వసతులను రూపొందించడానికి మీ అంగీకారవివరాలను త్వరలో పంపించగలరని వినతిస్తున్నాము.

**Mr. M. Chittaranjan**, Secretary, WTF
& Coordinator, 2nd Convention of WTF
Plot No. 1182 A, Road No. 45, Jubilee Hills
Hyderabad - 500 033, A.P., India
Phone: inter. + 91 40 248 574
Fax:inter.+ 91 40 842 997, Attn: M. Chittaranjan




• 22 kt. GOLD SETS
EXCLUSIVELY DESIGNED
With.
• Precious & Semi Precious Stones
• Ear Rings, Rings, Bangles,
• Bracelets, Pendants, etc.
• Both South & North Indian Designs.

24 kt. GOLD BANGLES,
• CHAINS, COINS etc.
• PEARLS • CORAL
• JADE • GARNET
• CRYSTALS etc.

• FASHION JEWELRY SETS
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

CORAL & JADE NOVELTY INC.
80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154

Corals, Pearls, Jade, Crystals
Turquoise and Costume Jewelry
AT DISCOUNT PRICES

## NEETHA CORALS

IMPORTER

Call: Neeta Acharya
34-36, 70th Street
Jackson Hts. NY 11372

* 4 Blocks from Sam & Raj
* 2 Miles from Hindu Temple via Northern Boulevard
* Open 7 days by appointment
* Mail Orders Welcomed

**(718) 779-2947**



## LAKSHMI VADAPALLI, M.D.

Board Certified in Internal Medicine

* SPECIALIZING IN DIABETES *

New Patients Welcomed

Accept Co-Med, Medicare, Pru-Care, Aetna Metlife

**(908) 821-0873**

**3084 Highway 27**
**Kendall Park, NJ 08824**

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available


Telugu Fine Arts Society

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**
(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)

తెలుగు కళా సమితి

## MEMBERSHIP APPLICATION FORM

19____(New/Renewal)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) ______________________ Last First

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) ______________________ Last First

______________________ Maiden Name

CHILDREN/: DATE OF BIRTH ______________________

______________________

ADDRESS: ______________________ No. Street

______________________ City State/Zip Code

PHONE: ______________________ Home Office

OCCUPATION: ______________________ Member's Spouse's

**I do not have any objection to publish my name/spouse's name/ children's names/chilrdren's ages/dates of birth/address/phone number/my occupation/spouse's occupation/ in TFAS annual directory. (PLEASE STRIKE OUT UNWANTED ITEMS)**

SIGNATURE:____________________ DATE:__________

**MEMBERSHIP: ( ) LIFE $150 ( ) FAMILY $25/YR**
**US RATES ONLY ( ) SINGLE $20/YR ( ) STUDENT $15/YR**
**CANADA: ADDITIONAL $50 FOR LIFE AND $10 FOR OTHER MEMBERSHIPS**

**Please make checks to TELUGU FINE ARTS SOCIETY and mail along with duly completed application form to:**
D 450 Westend Ave. # 60, North Plainfield, NJ 07060

**Children of the members automatically becomes members of the TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.**

Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society by THIRD CLASS BULK MAIL. The US Postal Authorities told us that it normally takes one to three weeks to deliver. We cannot afford to send it by First Class Mail as it costs $0.98 per issue. **The Post Office will not redirect the Third Class Mail unless specific instructions are given to the mail person.** When the magazine is returned to TFAS, it is charged $0.30 - $0.45 for each such returned issue. **Therefore it is imperative on the part of the members to send in their CHANGES IN ADDRESSES.** Telugu Jyothi is the only Telugu Magazine published in the United States and distributed nationally to all members since 1984 without fail. Please help us to help you.

*********************************************

Change in Address:
Name:______________________
Address:______________________

City/State/Zip Code______________________

______________________



Sekhar Vemparala MBA, CFP

# American Express Finanical Advisors Inc.

# When You Empty Your Desk, Should You Empty Your 401(k)?

Regardless of why you left your job, don't leave your 401(k) behind; it could limit your options and restrict your financial flexibility at a time when you may need it most.

Discuss your changes and your options with someone who's part of your future, not your past. Call today for a free, no-obligation consultation.

*Personal advice for personal change.*

**Sekhar Vemparala MBA, CFP**

**61, South Paramus Road, Mack Center IV, Paramus NJ 07652**

**(800) 437-8526**

AMERICAN EXPRESS ®

FINANCIAL ADVISORS

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07506

**Phone: (201) 423-4444**
**Fax: (201) 423-4459**

AUTHORIZED AGENT FOR AIR INDIA
DELTA, LUFTHANSA & SINGAPORE AIRLINES

FRIENDLY & COURTEOUS SERVICE

FULLY COMPUTERIZED

WE SPEAK TELUGU, HINDI, KANNADA & URDU

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL

TICKETS SENT BY FEDERAL EXPRESS FOR NEXT DAY DELIVERY

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call
**Satyam Srikonda CTC**
**Shanthi Srikonda CTC**

**HOURS**
Mon. – Fri. : 10 am - 6 pm
Saturday : 10 am - 2 pm

PLEASE CALL (201) 423-4444 ANY TIME FOR EMERGENCIES

AMERICAN EXPRESS **Travel Agency** Representative

Member ASTA American Society of Travel Agents